వి రెండవజాతి వనియు లాక్షారస కోకిలనేత్రములను శాల్మలీపంచవ
ర్ణకుసుమంబులను దప్తలోహాశోకపల్లవంబులను బోలు చాయ ల్గల
విమూడవజాతి వనియుఁగుసుంభకుసుమంబును బక్వబింబఫలంబును గు
రవకపుష్పంబును ధాతువును బోలు చాయ ల్గలవినాల్గవజాతివనియుఁ
జెప్పం బడును॥ (సీ) లఘుత వజ్రమున న, లక్షుత మాణిక్యమునం
దుంట లెస్సని,యందురు జను । లూర్ధ్వరశ్మిక గల, దుత్తమమాప
ద్మరాగం బగును బార్శ్వ, రశ్మి గలది । మధ్యమ మనఁ బడు , మ
ఱియు,నధోరశ్మి గలది యధమ మని, పలుకఁ బడును । గోభూమి
విద్యలఁ, గోవాజివైదానంబు సేసిన వారలు, చెల్లఁగి యశ్వ॥ (గీ) మే
ధకర్తయుఁ బొందున, మేయపుణ్య । మందెడిని జాతరంగాఖ్య, మ
ణిధరించు । వాఁడు కురువిందమును దాల్చ, వాఁడు మండ । లే
శ్వరుం డగు మంత్రిజ, నేంద్రులార॥ ౩౮ ॥ (గీ) ఎవఁడు సౌగంధి
కము ధరి, యించునో యతఁ । డతులుఁ డగు సంపదల యందు,య
శమునందు । క్షీరసస్యసమృద్ధిమ, చ్ఛ్రి వహించి । యలరుచుండు
ను దానుగ, వాంగధరుఁడు॥ ౩౯ ॥ (ఉ) తాలిచి నీలగంధి విగ ,
తజ్వరుఁ డౌను విదోషత న్గడు । న్గాలిసులక్షణంబులను , రాజిలు
కెంపుధరించు వారు ర । త్నాలధికంబు గాఁగలిగి, తథ్యముగావసి
యింతు రెప్డు నిం।డోలగమందు లక్ష్మి రస, నోపరిభారతియుం జెలం
గఁగన॥ ౪౦ ॥ (గీ) ఇఁకను మరకతలక్షణ, మే వచింతు । వలద
నుజనాథుపి త్తంబు, వట్టి పిట్ట । లుఱకఁబడె నది డిల్లినా, నొప్పుదే
శ । మున నచటఁ గ్గైఁ బచ్చల, గనులు గలయ॥ ౪౧ ॥ (గీ) పగి
లిన యనూరు నండంబు, ప్రణయమునను । వినతగరుడుని మొలత్రా
ట,వేడ్కఁ గట్టె । శ్యామలప్రభ గల యది, సడలి పడిన । తలము
లెల్లను బచ్చల, తావులయ్యె ॥ ౪౨ ॥ (వ) మఱియును ॥ (మ)

వనితారూపుని విష్ణుని న్గని మది, న్వ్యామోహితుం డౌచుఁబో । వు ను
మానాథుని వీర్య మెచ్చ టేచట, న్నొబ్బె జాతెు నామందరా । ద్రినిచే
గ న్గను లమ్యో నచ్చటచట , న్నీ క్రినొప్పఁ దద్వీర్యసం । జనితు ల్నా
స్త్రయు వన్యదేవతలు త, త్సామర్థ్యఁ మిల్లై తగుఁ॥ ౪౩ ॥ (మ)
గరుడుండు న్వలపిత్తముం దిని తురు, ష్కవ్యాప్తమై నట్టి సా । గర
తీరస్థిత దేశమందుఁ జెలుచం, గ్రక్కెఁగ నచ్చోటున । న్బరఁగెం బ
చ్చల యాకరంబులు జగ, త్ప్రఖ్యాతిగా దాన నా । వరరత్నమ్మి
ల గారుడమ్మనఁ బడె, న్వర్ణ్యప్రభాపూర్ణమై॥ ౪౪ ॥ (వ) మ
ఱియు గాఢంబును దూర్వాదళశ్యామంబును దులసీ[illegible]ప్రభంబును
గలమాగ్రదళప్రకాశంబును గలది మరకత మ్మనం బడు దీని జాతి స
గుణం బనిసదోషం బని రెండు విధంబులు సగుణజాతియందు గాఢం
బు నుల్లసితంబును బేశలంబునుబిత్తలంబును ముగ్ధంబును బృథుకంబున
ను నవి యాఱు విధంబులు గాఢంబు దూర్వాదళనిభం బనియు నుల్ల
సితంబు మనోహరం బనియుఁ బేశలంబు కలమాగ్రాభం బనియుఁ బి
త్తలంబు కీరపత్రప్రభం బనియు ముగ్ధంబు తులసీశ్యామం బనియుఁ
బృథుకంబు పద్మపత్ర సమంబనియుఁ జెప్పంబడె దోష లేశాన్వితం
బును దుష్టంబునుదోషమూర్ఛితంబును దోషలేశంబును మందదోషం
బు నని దోషం బేను విధంబులు తొలిది లికుచపత్రాభంబు రెండవది
కరవీరప్రభంబు మూడవది హల్లకబకపత్ర సమప్రకాశంబు నాల్గ
వది హిమసిక్తాబ్జినీపత్ర స్వచ్ఛచ్ఛాయంబు నైదవది మయూరపత్రప్ర
తిమంబుగఁ జెప్పఁబడె ॥ (ఉ) ఇట్టి గుణంబులందగియు , కించు
క యేనియు దోషరేఖ లే । నట్టి సువర్ణరత్నముజ , నాధిపుఁ డ
మౌళిఁ దాల్పఁగాఁ దగు । న్గొట్టి జయించు నయ్యతఁడు , ఘో
రరిపుప్రకరంబు నాలపుం । బట్టున సంఖ్య లేని ఘన , మత్తగజా

యందు వైడూర్యంబులు పొడమె వేణుపత్రమార్జాలాక్షిమయూర
కంఠద్యుతియును స్నిగ్ధగాత్రంబును గురుత్వమును స్వచ్ఛత్వమ్మును గల
వైడూర్యంబు గుణవంతం బనంబడు దక్షిణప్రసృతచ్ఛాయగలది బ్రహ్మ
జాతియు సవ్యప్రసృతజీవంబు గలది క్షత్రియజాతియుఁ బశ్చాత్ప్రసృ
తకాంతి గలది వైశ్యజాతియుఁ బ్రాచీవిసర్పిశోభగలది శూద్రజాతి
యుఁగ రత్నవేదులు వచింతు రీపూజ్యరత్నమ్ముల బుద్ధి మంతుఁడగు
తేఁడు సతతంబు ధరించునది ॥ (క) వినిపించెదఁ బవడపుల।
చ్చిన మిఁకమీఁద వలు నామి, షంబున నిలలో । జనియించెను బె
క్కులుగా । ఘను లోధీమంతులార , ఖ్యాతి దలిర్పన్ ॥ ౫౦ ॥
(సీ) బ్రహ్మ యేమేనితోఁ , బూర్వము పితరుల కులము సృ
జించెనో, వెలయు నట్టి । సంధ్యాత్మతనువుచే, సడలించె మలమునె
య్యెడల నాచోటుల, నడరెఁ బెక్కు । గను లిదియునుగాక, మను
లోకనాశనమును జేయు పర్వత, ములకు గరులు । విబుధేశ్వరుఁడు
త్రుంప, వినువీధి నుండి యాచట్టులు భువిఁ బడు, పట్టునందు ॥ (గీ)
వాని చట్టుప లందుండి, వడిగ జాలు । నట్టి నెత్తురు లెయ్యెడ,నవ
రెనోయటఁ । గలిగె గనులందు విరి మోదు, గులను బోని। చాయ
గల్గిన పవడము, ల్సంభవిల్లె॥ ౫౧ ॥ (గీ) తల్లిచే భిన్నమై నట్టి, తబ
నువు గలుగు । వరుణు నండంబుతునుకలే, యవనితలము । లందుఁబ
డియెనో యాచోటు, ల య్యె విద్రు । మములు పుట్టెడు గనులుగ,
మంత్రులార॥ ౫౨ ॥ (క) హరితా మధుకైటభులం । బరిమార్చి
న తఱిని వారి, పలల మ్మెచటం । బరఁగెనో యటఁ బవడపు నా ।
కరములు విలసిల్లె మంత్రి, గణవరులారా॥ ౫౩ ॥ (వ)మఱియుఁ బ
క్వబింబఫలాకారమును జపాపుష్పసంకాశమును శుకతుండసమచ్ఛా
యము నగు విద్రుమముకడు మనోజ్ఞమ్ము పంకాశ్రయమ్మును ఛిద్రవ

క్త్రిమ్మను గ్రిమిదూషణమ్ము నని శాస్త్రంబు వలన వానికి మూడు దోషంబులు గల విట్లు నిర్దోషవిద్రుమమును సుఖాయుష్య సుపుత్రారోగ్యసిద్ధికై తరుచుగ మగువలు దాల్తు రిదియునుంగాక యెయ్యది నిముసంబులో భానుకిరణస్పర్శమాత్రంబున ననలంబు గ్రక్కునో యయ్యది సూర్యకాంత మ్మను స్ఫటిక మ్మనియు నిందుమయూఖస్పర్శమాత్ర నెయ్యదినిముసంబులో నుదకంబు స్రవించునో యయ్యదిచంద్రకాంత మ్మనియురత్నవిదులచే నాఖ్యాతంబయ్యెఁజంద్రకాంతంబుకలియుగమందు దొరకొనుట యశక్యంబు ఈరెంటిని మణులలో వానినిగా రత్నశాస్త్రజ్ఞులు తలంచుచున్నా రని వక్కాణించి వైశ్యవర్యుండు వలయంబొనర్చి యుత్తరాభిముఖుండై నూతనవస్త్రంబచటఁ బఱచివడుమ కెంపును దొలి దెసమొదలుగాఁ గల దిక్కులయందు వరుసగముత్యము లాది గలవి యునిచి నవగ్రహ మంత్రమ్ములతో నర్చ్యై కుసుమంబులఁ బూజించి సోమసుందరునిఁ గాంచి యీకొమరుని కెల్ల శుభంబు లయ్యెడు మని పల్కి సదయహృదయుండై సంతసంబునమహావిచిత్రరత్నము లొసంగె॥ (ఉ) అప్పుడు మంత్రు లందఱును, దబ్ధిని దేలుచు వైశ్యుచేత సొం । పొప్ప నమూల్యరత్నముల, యుత్కరముం గొని యంతవాని నీ । విప్పురి విశ్రమింపు మని, యెంతయు వేఁడి కిరీట ముత్తము । లెప్పిన యట్లు రత్నముల,చే నొనరించి చెలంగి రయ్యెడన్ ॥ ౫౪ ॥ (క) ధీమద్విప్రులచేతను । హేమాదుల నొనరిపించి, యొగి మంత్రితతీ । తామలజలములఁ బొనరిచి। రామహినాథాత్మజునికి,నభిషేకంబున్॥ ౫౫ ॥ (చ) మకుటమురాజనందనుని,మస్తకమం దిడి ఛత్రచామరా । దికఘనరాజచిహ్నముల, దివ్యముగాఁ గయిసేసి యెంతయు । న్సకలసుమంత్రు లత్తఱిని, జాలుగ మ్రొక్కి యనంతరంబవా । నికి నభిషేకపాండ్యుఁ డని, నెమ్మ

ని వా రభిధాన ముంచుదున్॥ ౫౬ ॥ (సీ)సర్వజనంబులు, సంతసం
బందిరి సుందరేశ్వరుని సం,స్తుతి సలుపుచు । మంత్రులావైశ్యుని, మ
ర్యాద సేయంగఁ దొడరి బంగారపు, దువ్వలువలఁ । బెక్కులు గై
కొని,పేర్మిని రా వారిఁ జీఱున వ్వాలయ వైశ్య,శేఖరుండు।గ్రేఁగం
ట నరసీ యం, గీకరింపుచు దివ్యతేజోమయంబైన, దేహ మపుడు ॥
(గీ) దాల్చి యంతర్హితుం డయ్యెఁ, దనదు మూల । లింగమున
నంతటను వారు,పొంగి విస్మి । తాత్ములయి నవరత్నదుం, డైనయ
ట్టి । వాఁడు నిజముగ సుందరే, శ్వరుఁడె గాన॥ ౫౭ ॥ (క)చిర
జీవి భూపసుతాఁ డని । వరమంత్రులు దలఁచి మోద, వర్ధితహృద
యాం । బురుహులయి చనిరి తమ మం । దిరములకో పారికాం
క్షి, దీపకులారా॥ ౫౮ ॥ (ఉ) బాలకుఁ డయ్యు శంభునికృ, పాక
లనం బరిపూర్ణసైన్యుఁడై। మూలధనంబు కొల్లగొని, ము న్చనినట్టి
సగోత్రవర్గమున్ । దూలఁగఁ గొట్టి ద్రవ్యములఁ, దోకొని సైంధ
వవారణంబులన్ । మేలి చమూగణంబులను, మేకొని మన్నైను భూ
మిమండలిన్ ॥ ౫౯ ॥ (క) ఏలె నభిషేకపాండ్యుఁడు । శీలంబున
మనువుఁ బోలి,చిరకాల మిలన్ । ఫాలాక్షుని పదునేడవ । లీలయి
దియ శంభుపదక,లితమతులారా॥ ౬౦ ॥ (చ) ఇది యొక తేప వి
న్నఁ బఠి,యించిన నేనియు సర్వసౌఖ్యసం । పద లొనగూడు సర్వ
మణి, భవ్యసమృద్ధి ఘటిల్లు నాయువుం । బాదలు ననామయత్వము
ను,పుత్త్రిలు గల్గుదు రిందుఁ బూర్ణభో । గదమగు మోక్ష ముప్ప
తిలుఁ, గట్టకడన్ జటులార యేరికిన్॥ ౬౧ ॥

—(*) పదునెనిమిదవలీల. (*)—

(సీ) ఏలీలచేసుంద,రేశుండు కడలిని వనదము ల్ద్రావంగఁ,బని
చెఁ దొల్లి । యద్దాని నెఱిఁగింతు,నాలింపుఁ డాయభిషేకపాండ్యుఁ

డు దాను, శివునియందు । నతిభక్తిమంతుఁడై, ప్రతిదినమ్మును నభిషే
కప్రియుంబయి, చెలఁగు భూల । లింగమునకుఁ దగు, భంగిని బంచగ
వ్యములచేఁ బంచామృతములచేత॥ (గీ) గంధపుష్పకరత్నోద, కము
లచేత । నిక్షుఫలసారములచేత, నింపగునుద । కములచేతను విధ్యు
క్త, గతినిస్నాన । మొనరిపించి యనంతరం, బున నతండు॥ ౬౨ ॥
(వ) పన్నీటఁ గల్పిన గప్పురపుగంధ మానుమహాలింగమునకు నలందించి
గంధాద్యుపచారములచేతను వేఱ్ఱేఁ బాత్రములం దునిచిన సవ్యం
జనపరమాన్నాద్యోదనములచేతను దధిక్షీరఘృతతైల జలసంస్కృతపి
ష్టపంచభక్ష్యములచేత ఫలములచేతను సమ్యక్పరి[illegible]రాజ్య
దధిక్షీరక్షౌద్రములచేతను పానీయములచేతను తాంబూలములచేతను
గర్పూరారాత్రికలచేతను సంపూజనంబు భక్తితోఁ జేయించు చుం
డె నొకానొకప్పు డాభూపాలుండు క్రపం బలందిన సోమ సుందరు
నాలోకించి కర్పూర సుందరుండని ప్రీతితో నామం బిడె నొకప్పుడు
చైత్రపౌర్ణమాసియందుఁ జంద్రచందన కస్తూరీగోరోచనాకుంకుమా
దులచేతను గుసుమంబులచేతను సుగంధములచేతను మహావైభవంబు
గా శంభుపూజ నొనర్చుటకు శివభక్తశిరోమణియగు నాభూ రమ
ణుం డుద్యుక్తుం డగుడు దేవేంద్రుండును బూజింప సంబరంబున నే
తెంచి సందుగానక వాని చేయుపూజ దిలకించియచ్చెరువంది యచ్చ
టనే దడవుండి వాని పూజ యుగుడు వేగంటివేల్పు నతిభక్తిమెయిస్నా
నాదినియమంబు లెల్ల హేమపద్మాకరమహాతీర్థమందుఁ దీర్చియుఁ బ
సిండితామరల సోమసుందరు నర్చించి తన నిలయంబున కరిగి సుధ
ర్మాభిధాన సభాంతరమం దున్న చింతామణివిరాజితసింహాసనమం
దుఁ గూర్చుండి కొలువు దీరి యుండె॥ (క) అతఁడి నింద్రునిఁగాం
చఁగ । నేతెంచి పయోధినాథుఁ, డెంతయు వినతుం । డై తగు పే

టు దదను । జ్ఞాతుండై కూపుచుండె , సంతోషమునన్ ॥ ౬౩ ॥
(క) క్షేమప్రశ్నమ్ముల నీసు । త్రాముఁడు మర్యాద సేయఁ,దగవరు
ణుండు । స్వామోముని:గాం వేలుపు । సామిని గావించె నపుడు,స
రసస్తుతులన్॥ ౬౪ ॥ (వ) మఱియును॥ (మ) చెమటం బెట్టెడు
వాని మోముఁ గని య,చ్చెర్వొంది యోయింద్ర నీ । శ్రమకుం గా
రణ మేమి దెల్పు మనుచుం,బ్రార్థించుపుడు స్వాని క । య్యమరేశుం
డతిహర్షయుక్తుఁడయి హా,లాస్యాహ్వయక్షేత్రవా । సిమహావైభ
వమూజలాధిపతికిం, జెప్పందొడంగెన్నహిన్॥ ౬౫ ॥ (సీ) అలపాం
డ్యమండల[illegible]మను సోమసుందరుఁడు నాశివుఁడు క,దంబవిపిన। మున
దర్శన మ్మిచ్చు, చును విలసిల్లును దొలి యుగ మందేను , దొలుతఁ
బూజఁ । బొనరిచి భక్తి నా, మూలలింగమునకుఁ బ్రాసాదమును
గుంజ,రవరసింహ । రాజితమును సేమ,ర్పణ సేసితిని లింగదర్శన
మాత్రన,తలఁగె వృత్ర॥ (గీ) హత్య మఱియును బాండ్యాచ,లాధినా
థు । భక్తిఁబోలెడు భక్తియుఁ,బరమసోమ।సుందరేశ్వరుఁడను పేరు,
వొంది నట్టి । లింగమును బోలు లింగము,లేదు భూమి॥ ౬౬ ॥(క)
ఆలింగము నర్చింపఁగ । లోలుఁడనై యరిగి భూమి , లోకములో
నే । హాలాస్యక్షేత్రముఁ బు।ణ్యాలయమును జొచ్చి భక్త్య,దంచిత
మతినై॥ ౬౭ ॥ (వ) అందుఁ జైత్రపూర్ణిమాదివసంబున॥ (శా)
ఆతీర్థమ్మున మున్గి యందొదవు హే,మాబ్జంబుల స్నాంబు లో। కా
తీతప్రభు సుందరేశ్వరుని నే,నర్చించి యగ్గించి నా । చేతుల్మోడ్చి
కోర్కెల్ వేఁడి కొని త,చ్చింతం గృతార్థుండనై । చేతోమోదము
తోడఁ జొచ్చితి దివిం,జెల్వొందుచుం గ్రమ్మఱన్॥ ౬౮ ॥ (గీ)పొలి
యు నఘభయ మాలింగ, మును దలఁపనె । యెల్లకోర్కెల నొసఁ
గుచు, నెసక మెసఁగు । నగనిసతి యగు శుభద మీ, నాక్షి పేరు ।

దలఁపనే యెల్ల కలుషములు,గలుగు మఱియు॥ ౬౯ ॥ (మ) సతి చెం
తం దగు హేమపద్మినిని దో,షస్వాంతు లేని స్సకృ । ద్గతులై స్నాన
మొనర్చ వారలకు వం, తల్వాయు వర్ధిల్లుసం । తతియు న్ఖ్యాతియు
నాయువు న్సుఖము న , త్యంతంబుగా దోషియుక్ । హతదోషుండ
గు నొక్క మాఱయిన యా,హాలాస్యముం జొచ్చినన్॥ ౭౦ ॥ (గీ)
అచటికే నేగుడును వృత్ర, హత్య యడఁగెఁ । దనరు నాక్షేత్రమును
దీర్థ, మును మఱియును । దేవియును లింగమును నీని , దివ్యమహి
మ । మును బొగడ నౌనె సురగురు , ముఖ్యులకును॥ ౭౧ ॥ (క)
అని యాసభ నింద్రుఁడు సె । ప్పిన యాలింగంబుమహిమము, బేమిఁ
ని విని తా । నని యెను గ్రమ్మఱ వరుణుఁడు । మనమునఁ గొతూ
హలమ్ము, మలయుచు నుండన్॥ ౭౨ ॥ (మ) నిను దర్శించుట కిల్లు
నే వెడలఁగా, నేవచ్చె వత్సన్ముతో । డను లాభప్రదవేల్పుటావు మ
ఱి దృ, ష్టం బయ్యె నాచేతఁ జ । క్కని చిహ్నోళియు దానికి న్ఫల
ముమా, కాంతోరుమాహాత్మ్యము । న్వినుటయ్యెం గద నిక్కవం
బుగ శచీ, నేతా భవద్వాక్యధన్ ॥ ౭౩ ॥ (గీ) అనిశము జలోద
రమనుమ, హామయంబు । నన్ను బాధించుచున్నది, నాకవైద్యు । లు
ను నడఁపఁ జాలరైరి దా, నిని సురేశ । తెలుపు చులకని వెరవునా,
తెవులు నడఁప॥ ౭౪ ॥ (వ) అనవుడు సంక్రందనుం డమృతోపమా
నవచనంబుల నతని కిట్లనియె॥ (సీ) ఘనరోగపీడితు, లును మహాపా
పకాఘులు నపమృత్యుభీ, తులునుమిగుల । మృత్యుభీతులు నెవ్వ , రె
వ్వరో వారలు హాలాస్యవిభుని ద, యాజలనిధి । సోమసుందరునిడా,
యుచును ద్రికరణములను దమస త్తి కొ, లంది ద్రవ్య । ముల నతిభ
క్తిమై, వలయు సేవింపంగ వరుణ నీవాలింగ, వరమహిమయుఁ॥ (గీ)
బాండ్యభూపాలకుని భక్తి, భంగినరసి । వెనుకఁ దల్లింగపూజను ,

విధిని జేయు|మతని కరుణను నీరోఁగ, మడఁగు వృష్టి । వలన దావా
గ్ని నశియించు, వడువుగాఁగ॥ ౭౫ ॥ (క) అని వేల్పు ఱేఁడు ప
లుక । న్విని మానసమందు ముదము, విలసిల్లంగాఁ । జనియెను ద
న లోకమ్మున । కును వరుణుం డింద్రు నాజ్ఞఁ, గొని యామీఁదన్ ॥
౭౬ ॥ (గీ) వరుణుఁ డాకతతి హాలాస్య, వరుని వైభ ।. వమునుబ
రమేశ్వరుని యందు, వఱలు పాండ్య । భూపభక్తిని బరికింపఁ,బూ
ని మధుర । నఱుముకొను మని జలనిధి, కానతిచ్చె॥ ౭౭ ॥ (సీ)
స్వామివాక్యము విని, సంభ్రమకలితమై, పెన్నురువుల చేత , భీకరము
ను । దరఁగలచేతఁ [illegible] దడి రూపు గలదియు వడిమెయి నెగడెడు,
ఫణిగణములు । గలదియు మెఱయు చేఁ, పలఁ గలఁకయుఁ గల్గి ర
తనంపు కాంతుల, వితతిచేత । వెలయని యెల్ల యు,లలు గలదియు
నగు కడలి జలం బప్డు, పుడమి నిండె॥ (గీ) వేదచోదితహాలాస్య, వి
భుని మహిమ । నెఱిఁగి యట భుక్తిముక్తుల, కెలమి నుండు । నమ
రగణమును నరులు నా, యందఱు జల । ధురము గని జడుపునను జే,
ష్టలను దక్కి॥ ౭౮ ॥ (మత్తకోకిల) సోమసుందరు లింగమూర్తిఁ
శు, భోన్నతు న్నిఖిలాఘసం । స్తోమనాశకు భక్తవత్సలు, ధూర్జటి
న్హరు శంభుని । న్సోమశేఖరు లోకనాథునిఁ, జూచి నీశరణంబు నే।
యేము నచ్చితి మయ్య ప్రోవు ము , మేశ్వరా కరుణానిధీ॥ ౭౯ ॥
(పంచచామరము) అకాలమందు నబ్ధి భూమి, నాక్రమించుచున్నదో।
ప్రకర్ష శౌర్య దీని మాన్చి, పాలనంబు సేయు మూ । రకుండు వే
ని యిందుఁ గల్గు, ప్రాణులం బరేతనా । యకాలయంబుఁ జేర్చు దై
వ, తాగ్రగణ్య కావునన్ ॥ ౮౦ ॥ (వ) అని యిట్లు పల్కి బెదరు
నెదల తోడ మ్రొక్కి యున్న యెడ నభిషేకపాండ్యుండు భీతచిత్తుండై
జవంబున లేచి మహాదేవుని సన్నిధికిం జని పునఃపునఃప్రణామంబులాచ

రించి ॥ (మ) జగముం జేయుచుఁ బ్రోచుచు న్మరల నా, శంబొందఁ
గాఁ జేయునో । భగవంతుండ దయారసామృతనిధీ, భక్తార్తిహారీ
ట నా। దిగులుం గష్టముఁ బాపు మీజనులకు, న్దేవేశ నాకు న్మహా।
గ్రిగరోద్భూతభయంబు వేల్పులకు వీఁ, కం బాపు చందంబునన్ ॥
౭౧ ॥ (చ) అని నుతియించి పాండ్యపతి, యానతుఁడైన నతా
ర్తిపుంజచం । జనుఁడు హరుండు వారి ఘన, సాధ్వసముం గనియా
త్మవాళి యం । దొనరు చతుష్పయోదముల, నుద్దవిడిం బెకలించి
యంత వ । చ్చిన యుదకంబుఁ ద్రావుఁ డని, చెప్పి రయంబున వా
నిఁ బంచుడున్ ॥ ౭౨ ॥ (మ) హరు నాజ్ఞ న్నిముసంబులోన నవి
యా, యంభోధులం ద్రావెఁ ద । ద్గురుకార్యంబును ఊఁడు నెల్ల జ
నులుం, దోడ్తో విలోకించి య । బ్బురపాటొంది జలోద్భవంబగుభ
యం, బుం దక్కి వార ల్నుతిం । చిరి హాలాస్యనివాసుఁడై వెలయు
నా, శ్రీకంఠు మాహాత్మ్యమున్॥ ౭౩ ॥ (క) పదునెనిమిదవది య
యి యిం । పొదవెడు నీలీల నెవ్వఁ, డొకపరి వినునో । సదమల
మతి వాఁ డఖిలా । పదలఁ దలఁగి యిహపరములఁ, బడయు సు
ఖంబున్॥ ౭౪ ॥

—(*) పందొమ్మిదవలీల, (*)—

(సీ) ఆవల వర్షభ, యంబు దొలంగించి హాలాస్యనాథ ద,
యాసముద్రుఁ । డెల్ల జనంబుల, నెద్దానఁ బ్రోచెనో యాపాపనా
శిని, యైన లీల । నెఱిఁగింతు వినుఁడు ము, నీశ్వరోత్తములార సగ
ము నీరము పోయి, సంద్ర మున్న । నరసి కోపమున ర, క్తాక్షుఁడు
భ్రుకుటివిడంబితాస్యుఁడును బ్రీ, డావిషాద॥(గీ) కలితుఁ డగుచువరు
ణుండు, కడఁక మీఱి।పుష్కలాదిప్రభీకరాం, బుదచతుష్క। మునుబిలి
చి మధురాపురి, మునుఁగు నట్లు।వానగురియుమా యంచుఁ దా, నానతి

చ్చె॥౮౫॥(వ)విలయము సంభవించె ననీ,విహ్వలమై జన మెల్లఁ జూడఁ
గా।జలధరపఙ్క్తు లయ్యెడను,జయ్యన నావరుణాజ్ఞమై భయం।బలరది
గంత రాగతస,మ స్తపయోధర రాజితోడ మి । న్నలమిన వయ్యె నీప
విపి,నాలయుఁడా శివువీటి చెంగటన్ ॥ ౮౬ ॥ (క) దట్టపు మబ్బు
లు మెఱయుచు । నెట్టనఁ జీఁకటులు గ్రమ్మ,నిఖిలజనులకుం । బుట్టె
నొ దుర్దిన మనఁ గను । పట్టె నపుడు దుర్దినంబు , బ్రాహ్మణు
లారా॥ ౮౭ ॥ (వ) ఇట్లు తటిద్వ్రాతసంభూతతమో భావాతివే
గినియు మేఘాన్యోన్యసంఘట్టనజనితాగ్నికణసంకులయు ననారత స్తనిత
బధిరితదిగ్గజయు స్ఫాటిక స్తంభసన్నిభాంభఃప్రభయు ఘనకర కనికర
కలితభూమండలయు నశేషజనార్తిభీకరయు నగు నతివృష్టి యుత్పత్తిల్లె
దానిం గాంచి తేనితోడ నెల్ల జనులు తొల్లింటివలె భీతులై సమస్త
భయాపహారియు సర్వసంపత్ప్రదాయియు నగు శ్రీమద్హాలాస్య ప్ర
భుని సన్నిధికి గొబ్బున నరిగి మ్రొక్కి కరుణానిధియగు దేవ దేవుని
నిట్లని ప్రార్థించిరి॥ (మత్తకోకిల) సుందరేశ దయానిధీ శ్రిత, శోక
నపర్ణఖగేశ్వరా । వందనీయపదాంబుజా యతి,వర్షభీతులమైన మ।
మ్మందఱం గరుణించి ప్రోవుము, మాంగనాహృదయాధిపా । యెం
దును న్నినుఁ బోలు రక్షకు, నేము గానము నావుడున్॥ ౮౮ ॥ (క)
అతిభీతులయిన ధరణీ । పతి మొదలుగఁ గల్గినట్టి,భక్తుల వాక్యం।బ
తనుఁ డిపుడు మీనాక్షీ । పతిసకలశరణ్యుఁడు విని,పరమాదృతిమైన్॥
౮౯॥ (వ) తద్భయంబు వాపనొండు వెర వరసి నిజకపర్దనిర్గతం
బులై తొల్లి కడలి నీరం బెల్లఁ గ్రోలి నవియుఁ గామరూపంబులునగు
చతుర్జీమూతంబులం జీరి యిట్లానతిచ్చె॥ (సీ) మధురాపురను పై
న,మండపాకృతిగాను నలు గడలను మీరు, గలసి కొనుచు । నిల్చిలో
పల వర్ష,నీరధారలు సొర నట్లు మేనులను రెం,డామడగను । బెం

చుఁడీ యని వానిఁ, బంచఁగా హరు నాజ్ఞ నెనసి జటాజూట, జనిత
మేఘ । ములు వరుణాజ్ఞమై, మొనసి వర్షించెడు పుష్కలాదిపయో
ద,ములకు మఱియు॥ (గీ) నబ్ధులకుఁ గ్రిందటను మంట , పాకృతిత్వ।
మంది భీకరవర్షమ్ము,నడ్డగించె । నంత నతిముద మందిరి,యచటనుం
డు । ప్రజలు నభిషేకపాండ్యుండు;భయము వదిలి॥ ౯౦ ॥ (వ)అ
త్తఱియందుఁ గప్పనుం బోలు నీశ్వరప్రేరితమేఘాచ్ఛాదనమ్మును బటి
కంపు కుడ్యములం బోలు నీటిధారలును స్తంభములం బోలు మిన్నం
టు గోపురంబులను శిఖరంబులుం గలిగి మహామంటపమువలె భాసిం
చు హాలాస్యక్షేత్రముం గాంచి విస్మితులై యచ్చో భోగమోక్షంబు
లకొఱకు నివసించు సురాసురులును నరులును గంధర్వులును గిన్నరు
రులును యక్షులును సిద్ధులును విద్యాధరులు నందఱును భయంబు ద
క్కి సుఖం బుండిరి ॥ (క) తరువాత నందు వరుణుఁ । డురుభయ
మల్లమునఁ గదుర,నురువడిగఁ బయో । ధరముల వలదు వలదుభీ। క
రముగ వర్షింప ననుచుఁ,గడఁక న్మాన్చెన్॥౯౧॥ (వ)అంత (క) శ్రేణీ
భూతపురస్థ । ప్రాణిభయదమైన వృష్టి,పాసె నపుడు గీ । ర్వా
ణులు మొదలగు వారలు। స్థాణున కెఱఁగించి రిట్లు,సద్భక్తిమెయిన్॥
౯౨॥ (క) హాలాస్యేశ్వర విష్టప। పాలనతత్పర త్వదీయ,పదయుగళ
మ్మే । వేళను నమ్మిన మాకిఁక । నేలాగునఁ గల్గు భీతి, యేమిటనైనన్॥ ౯౩ ॥ (క) అని పలుకుచు మఱిమఱియు । న్వినయమున న
మస్కరించి,వెస నిర్భయులై । చని రాయందఱు గౌరీ । శునిఁ బొ
గడుచు వారి వారి,చోటుల కెలమిన్॥ ౯౪ ॥ (గీ) వెలుఁగు పాటు
ను భక్తియు,విస్మయమ్మును । హర్షమును మదిఁ బొదలంగ, నంబు
విభుఁడు । తన జలోదరరోగ మెం, తయు నశింప । మతి గలాఁడ
యి హాలాస్య, పతిఁ దలఁచుచు॥ ౯౫ ॥ (వ) సముద్రంబులతో ధను

బాశహస్తులగు ననేకపరివారంబులతోడను శుద్ధస్ఫటిక సంకాశులును
ధవళాంబరభూషణులు నైన దేవతలతోడను మఱియు నితరనానావి
ధబృందారకులతోడను విద్వన్మౌనిపుంగవులతోడను హాలాస్యంబు సొ
చ్చి హేమపద్మాకరతీర్థమం దతండు సంకల్ప పూర్వకంబుగ సచేల
స్నానం బాచరించుడు నపుడు జలోదరమహావ్యాధి వర్జితుండునుల
ఘుకాయుండునై వరుణుండు మిగులసంతసించుచుఁ దీర్థంబు నుం
డి వెడలి మడుంగుచీరలఁ దాల్చి బూది మేన నెల్ల నలంది రుద్రాక్ష
మాలికల ధరించి ఫాలమందుఁ ద్రిపుండ్రంబులు దీర్చికొని సమస్తో
పచారంబుల్లచ్చే మీనాక్షీదేవిని బ్రీతం జేసి పిదపఁ బ్రదక్షిణక్రమంబున
రిగి దివ్యవిమానంబులో నున్న శివలింగంబు విలోకించి మ్రొక్కి-య
శుండై కొంతవడికి లేచి మహాభక్తిమైఁ బూజింప నుద్యుక్తుం డగుఁ
గంగాదిపుణ్యానదు లభిషేకార్థంబు. హేమకుంభంబులతోఁ దీర్థ
లంబు లందిచ్చెఁ గల్పవృక్షమ్ము సూక్ష్మమ్ములు నమలంబులు నగు వ
స్త్రంబులును విచిత్రమకుటప్రముఖభూషణంబులును సుగంధ చందన
మ్ములును భిన్నవర్ణబహుపుష్పంబులు నపు డొసంగెఁ గామధేనువు
ఘృతసహితగుగ్గులు ధూపమ్మును బంచామృతమ్ములునుబంచగవ్యమ్ము
లును నానావిధఫలమ్ములును బరమాన్నాదోదనంబు నిచ్చె నేతద్వి
ధపూజాసామగ్రి గల వరుణుఁడు మనోవాక్కా-యమ్ములచేతనువిధ్యు
క్తమ్ముగ నారాధించె నంత॥ (క) దనుజగురుఁ బోలి కాంతి। న్బొస
రెడు ముత్యములచేతఁ,బూజించెను ద । న్మనసీజవైరిని భక్తిఁ। ఘ
ననామసహస్ర మవుడు,కవులు పఠింపఁ॥౧౬॥ (వ)ఇట్లు పూజించిను
తింపం దొడంగె॥ (మ) దరి లేనట్టి విపత్తునంబడెడు భ,క్తవ్రాతముం
బ్రోచు నీ । శ్వరకాలాభ్రసమానకాంతివిషభా, స్వత్కంఠ భూతే
శ్వరా । హర లోకత్రయకారణా రుచిరమీ, నాక్షీమనోనాథ శం

కర హాలాస్యకమధ్యమందిర నమ,స్కారంబు నీకు న్శివా॥ ౯౭ ॥(మ)
తులలేనట్టి కదంబకాననమునం,దుం గాపుర మ్మొందునిం । పొలయం
గల్గిన వేల్ప యర్ధతనుభా,గోద్భాసితార్యా దయా । జలధీ దండ
ధరోరుగర్వహర యీ, శానాభిధానా సము । జ్వలహాలాస్యక మ
ధ్యమందిర నమ,స్కారంబు నీకు న్శివా॥ ౯౮ ॥ (మ) త్రిదశేంద్రార్చిత
చిర్చితపాద సర్వభువన,శ్రీకర్త విద్వన్మనో । విదితాత్మీయమహత్వ
ప్రాసురలస, ద్విద్యాప్రదా భూరిస । న్మదయుక్తేంద్రవిమానగా ప
ట్టుమహా,మాయాదిదూరాసుఖా । స్పద హాలాస్యకమధ్యమందిరనమ,
స్కారంబు నీకు న్శివా॥ ౯౯ ॥ (మ) కతిచి న్భక్తుల కిచ్చిచుణ్ మ
ర్చిచు ము,క్కంటీ సమస్తాగమా । మలశీపోక్తశుభాత్మవై భవ కృ
పా,మందీకృతాశేషదుః । ఖలసత్సజ్జనసర్వలోకమయ శ్రీ, కంఠామ
హేశా సము । జ్వలహాలాస్యకమధ్యమందిర నమ,స్కారంబునీకు న్శి
వా॥ ౧౦౦ ॥ (మ) వనమాలి స్తవనీయ దేహవిలస,ద్వ్యాళోజ్వల
ద్భూష పా । వనగంగాధర దేవగీత సుగుణ, వ్రాతా సుధాధామ
చం । దనవజ్రాయుధమౌక్తికోపమయశో,ధామా మనోధామప్రా।
ప్తనహాలాస్యకమధ్యమందిర నమ, స్కారంబు నీకు న్శివా॥ ౧౦౧ ॥
(మ) వసుధ న్సుందరపాండ్యనాముకుఁడవై, వర్ధిల్లి కన్యామణీ।ల
సమానాంగిఁ దటాతకాఖ్యను మహో, ల్లాసంబునం బెండ్లివై। వెస
నెల్లప్పుడు భక్తుల న్మనుపఁగా , వీక్షించు సామీ సువా । గ్రసహా
లాస్యకమధ్యమందిర నమ, స్కారంబు నీకు న్శివా॥ ౧౦౨॥ (సీ)
గురువాక్యముల కేని,కొలఁది గాని భవత్ప్రభావంబు నెన్న నే,వాఁడు
గలఁడు । నీపదభక్తిమై,నే నొనర్చిన యట్టియీనుతింగైకొను,మీశ
యనుచుఁ । బొగడిసుందరనాథు , మ్రుగుడ మగుడ మ్రొక్కి యభిభ

క్తిఁ జెన్నొంది, సాంజలి యయి । నిలుచుండె వరుణుఁడు, నీపవనే
శ్వరుం డఖిలజగన్నాథుఁ, డఖిలభూష॥ (గీ) ణాంచితుఁడయి వెల్ల
ని, యంబరములఁ । దాల్చి చెలువారు దేహంబు, దగ ధరించి। య
నలమును వరము నభయ, మును బరశువుఁ । గరములను నాల్గిట వె
లుంగఁ, గాన నయ్యె॥ ౧౦౩ ॥ (క) వరుణుఁ డవాఙ్మానసగో। చ
రు నీశునిఁ గాంచి చేయఁ, జను కార్యము దాఁ । బరవశతన్మతిచి
యుఁ జి । త్తరువు పగిదినుండె నపుడు, తాపసులారా॥ ౧౦౪ ॥
(క) హరుఁ డతనిఁ గాంచి కోరిన । వర మడుగుము నీకు నిత్తు,వం
త తలఁగ నా। వరుణుండు వందనము ల । ప్పరమేశ్వరున కొన
రించి, పటుతరభక్తిన్॥ ౧౦౫ ॥ (సీ) పరమేశ పార్వతీ, శ్వరభవ
న్మహిమంబు తెలియంగ లేక యో, దేవనీకు । వనధిజలంబుల, వ
ర్షంబుచేతను నాయొనర్చిన తప్పు, నీయుదార । కరుణచే సైఁపు
ము, కాంతార్ధవిగ్రహ నీతీర్థమహిమచే, నెమ్మి నాకుఁ । గల జ
లోదరగోగ, గర్వంబు నశియించె నినుఁ గాంచుటకు మున్నె, నిటలన
యన॥ (గీ) యనిన హాలాస్యనాయకుం, డతనిఁ జూచి । నీకుభాగ్యం
బు గలుగుత, నిత్యముగను । నీయొనర్చిన సన్నుతి, న్నియతి నెవఁ
డు । జపము సేయును వాఁడ భీ, ష్టములఁ బడయు॥ ౧౦౬ ॥ (క)
అని పలికి తిరోహితుఁ డ । య్యెనుబరిపూర్ణుఁడు పరుఁ డు, మే
శుం డంత । న్ఘనలింగమునకుఁ గ్రమ్మఱ । వినయంబున మ్రొక్కి జ
లధి,విభుఁ డలరెఁ గడున్॥ ౧౦౭ ॥ (సీ) దేవ శంకర మహా, దేవ
శర్వా నీపకాననాలయ నీల, కంఠ శూలి । బ్రహ్మకపాలధ, రాభీమ
శమ్యాకమాలి యోయోగగ, మ్యస్వరూప । యోగస్వరూపక, యో
గీశ్వరా కాలకాలరూప యనంత, కాలహంత । యోదేవ యోశూ
ర, యోశుభదా శరదభ్రియూధప్రభా, యచ్యుతాబ్జ॥ (గీ) భవము
ఖాసురవంద్య యో, పంకజాస్య । మదపరాధంబు క్షమియింపు,మా

యనుచును । మఱలఁ బల్కుచుఁ జనెఁ దన, మందిరమున । కప్పు
డెంతయు ముదితాత్ముఁ, డైవరుణుఁడు॥ ౧౦౮ ॥ (క) నాఁడు సు
త చతుష్కూటపు । వీడని హాలాస్య మవని, విదితం బయ్యె । న్నేఁ
డోమునులారా కొని । యాడితిఁ బందొమ్మిదవది , యగు హరు లీ
లల్॥ ౧౦౯ ॥ (ఉ) వానను బాపి మానవులు , వర్థిలఁ బ్రోచుట
గల్గినట్టి యి । ద్దీవిని విన్న యాతఁడు క్షి,తి న్మనుఁ బెక్కు సహస్ర
వర్షము । ల్మానుగఁ బుత్రవంతుఁడయి, మంచి సుఖంబుల నెల్లనొం
ది య । ధ్యానముగాఁ దుదిం బడయు , నోమునిసత్తములార మో
క్షముల్॥ ౧౧౦ ॥

—(*) ఇరువదియవలీల. (*)—

(సీ) మునులార చెప్పెద, వినుఁడు హాలాస్యవాసి యొనర్చిన
ట్టి వి, చిత్రసిద్ధ । చరితమ్ము భక్తవ, త్సలుఁడు విచిత్రలీలలు సేయఁ
గల ప్రోడ, వెలయు విశ్వ । కర్మనిర్మితదివ్య, కనకరత్నవిమానవా
సప్రియుండైన, వామదేవుఁ । డొకనాఁడు మధురయం, దుండు వా
రికిమహావైభవ మొసఁగఁగఁ, బ్రబలమైన॥ (గీ) భక్తి గల్గిన యభిషే
క, పాండ్యభూమి । వరుని కఖిలార్థము లొసంగ, వలని సిద్ధ। వే
షమును దాల్చె హాలాస్య, విభుఁడు సోమ । సుందరేశాభిధానుండు,
సొబగు మీఱ॥ ౧౧౧ ॥ (వ) కడియంబులను బెండెరంబుల వెలయు
నడుగుదోయి గలిగి పులితోలు చేలయుఁ గౌపీనంబును గాఁ దాల్చి ఖట్వాం
గంబు కేల న్వెలసిల్ల బూది యలందిన యొడలును బూది రేకలు గలక
రంబులును నొప్పఁ బొడవున మేరువుం బోలి సప్పములతోఁ గూర్పఁబ
డి తొవరు గలిగి కుఱుచగఁ గట్టఁబడ్డ జడలు మెఱయ సుద్ధపటికముం
బోలు మొసలి వాయంట్ల మోమున మొలక నవ్వొలయ మొల్ల మొగ్గ
లం బోని పల్వరుస దనర వెల్లని యెమ్ముల దండలు సుట్టిన మేయి

తో విచిత్రంపు నొడ్డాణంబు కట్టున నలరు మొలతోఁ బదియాఱేం
డ్ల జవ్వనముతో వలపలికేలఁ బసిఁడి బెత్తముం బట్టి యోగపట్టమును
వహించి సౌమ్యుండగు సిద్ధుండై హాలాస్యేశ్వరుండు మధురాపుర వీ
థియం దుల్లాసంబునఁ దిరుగుచుండ॥ (క) ఆసిద్ధు నెవ్వ రెవ్వరు। భా
సిల్లెడు భక్తిఁ జేరి, పరఁగ సపర్య । ల్సేసి మది నెద్ది గోరిరొ। వా
సిగ నయ్యదియతండు, వారి కొసంగెన్ ॥ ౧౧౨ ॥ (చ) ముదిసిన
మేనులు న్నరలు, బోసి ముఖంబులు గల్గి సొంపు పెం । పు దఱిఁగి
నట్టి పూరుషులు, బోటులుఁ గొందఱు వచ్చి జవ్వనం । బు దమకు
వేఁడ వారి శిర, ముద్ధన బెత్తముచేత నంటు చ।య్యది యొసఁగె న్మ
హాత్ముఁడు ద, యానిధి సిద్ధుఁడు వారి కయ్యెడన్॥ ౧౧౩ ॥ (క)
కొందఱు వంధ్యలు సిద్ధుని । యందలి మహిమ విని రాఁగ, నతఁడుఁ
లలాటం । బందు బసుమం బలందుచు । నందముగా గర్భిణులుగ,
నప్పుడొనర్చెన్॥ ౧౧౪ ॥ (క) చీఁకులును జెవిటివారు న । నేకు
లు గుమి గూడి యటకు, నెలమి న్రాఁగా । లోకేశుం డంజన మా।
లోకులకు నొసంగి వారి, లోప మడంచెన్॥ ౧౧౫ ॥ (క) పంగువు
లయిన జనంబులు । నంగవిరహితులును గుజ్జు, లన్యులు నేతే । రం
గని వారి విభూతిని । బంగరుబెత్తమున నతఁడు, పరిపాలించున్ ॥
౧౧౬ ॥ (క) భూతప్రేతపిశాచ । వ్రాతాదివ్యధితజనులు, వ
చ్చి యతని వి । ఖ్యాతయశుం గాంచికడచి। రాతతవిపదంబు నిధు
ల, నాక్షణమందున్ ॥ ౧౧౭ ॥ (క) పదునెనిమిది విధముల
చేఁ । బాదలెడు కుష్ఠముల భస్మ , మున నడఁచి మదిన్ । ము
ద మొదవించెను గుష్ఠ । వ్యధితజనమ్ముల కతండు , వరమునులా
రా॥ ౧౧౮ ॥ (గీ) తలను జెవిని గంటఁ, గలిగిన తెవులులఁ । బ
డెడు వారు జ్వరవు,బల్లయాని । గాఁగలట్టి రుజలు,గల వార లంద

లు । నతని దృష్టిచే నీ,రాతుర లైరి॥ ౧౧౯ ॥ (క) ఆమహనీయు
ని దయచే । గీములు ధనధాన్యములను , గ్రిక్కిఱియంగా । లేమి
యొగి లేదు జనులు మ । హామునులారా సుఖించి , రభినవలీలన్ ॥
౧౨౦॥ (వ) వెండియు నాసిద్ధుండు వశ్యావాదవయ స్తంభంబుల న
దృశ్యాకర్షణాంజనంబులను బరువంపువారికిం జూపి వారలమోహిం
పం జేసి యింద్రజాలమహాజాలప్రముఖవిచిత్రంబుల మాటి మాటికిం
జూపె నిత్తరి సిద్ధరూపుఁడగు హాలాస్యేశ్వరునికి వశ్యాకర్షణవిద్వే
షణ స్తంభనోచ్చాటనాదులచే నెల్లవారు వశీకృతు లైరి॥ (శా) బా
లేయంబుగ నశ్వము న్హాయమే గా, బాలేయము న్వేండి మా । జా
లాకారముగాఁ బులి న్బులిఁగ మా , జాలంబు నాపిమ్మటన్ । బా
లుంగాఁ గడు వృద్ధు వృద్ధునిఁగ నా, బాలు న్వడిం జేయు చా । లీ
లాకారుఁడు సిద్ధుఁ డిట్లుచటఁ గే, లిన్సల్పుచుండె న్రహిన్॥ ౧౨౧ ॥
(సీ) అతఁ డంతఁ బట్టణో, ద్యానవనంబునఁ దగఁ జేరి లాంగలీ, త
రువు లెల్లఁ । దాళవృక్షములుగాఁ, దాళంబులను లాంగలులుగఁ జే
యుచుఁ బూల,లోపమైన । వానిఁ బువ్వులు గల, వానిఁగా నఫలం
బులను సఫలంబులు, గను మఱియును । బూగపున్నాగాది, భూజం
బులను బొడవగువానిఁ గడుఁ బొట్టి,విగను బొట్టి॥ (గీ) వైన వానిని
బొడవులు, గాను జేసి । నిర్జలను వేగవతిని స,నీరఁ గాను।మగుడ
ను పనీరఁగా జేసి,మధుర నుండు । జనులతో సిద్ధుఁ డిటు కేళి, సలు
పుచుండె ॥ ౧౨౨ ॥ (క) దూరమున నుండు నద్రిని । జేరువుగా
వేడు కలరఁ, జేసియు మిగులం । జేరువున నుండు నద్రిని । దూర
ముగా నుండు నట్లు,దోడ్తోఁ జేసెన్॥ ౧౨౩ ॥ (క) రాతిరి చిన్నె
ల నన్నిటి । నాతఁడు గనుపఱిచెఁ బగటి , యందును మఱియున్।
రాతిరియందును జూపెను । జేతోద్భుత మొప్పఁ బగటి, చిన్నెల నె

ల్లనె॥ ౧౨౪ ॥ (గీ) నింగి నడుమ మంచపుకోడు,నిలువనిలిపి। దాని
పై సూది నుంచి య,ద్దాని కొనను । గాలి బొట్టన వ్రేలుంచి, గాసి
పడక । దిరిగె గిరగిర సిద్ధుండు , దీవరముగ॥ ౧౨౫ ॥ (గీ) మఱి
యు నాసూదియందు నే,మస్తకంబు । నిలిపి యడుగులు పైఁ జాఁచి,
నేపుగా మీఱఁ। దిరిగె గిరగిర వెండియు,గరుడుని వలె । ఖేచరుం డ
య్యె నెల్లరు, చూచుచుండ॥ ౧౨౬ ॥ (మ) పిదప న్మేఘ పదంబుఁ
జొచ్చి కడు గం, భీరధ్వనిం జేయు నీ । రదముం బాహులఁ బట్టి
తెచ్చి మహిలో,రాజ త్తటి న్మాలికా । స్పదమా దానినిజూపి యాశ
జలకుం,ప్రఖ్యాతసిద్ధుండు తా । వదలె న్వెన్కను దాని నద్దియు
జనెన్, స్వస్థానముం జేరఁగనె॥ ౧౨౭ ॥ (క) మింటఁ దిరుగు వ్రే
ణుల న । న్నింటిని బల్మిమెయి ధారు ,ణికి నీడిచి యా । వెంట
విడిచె నతం డవి । యంటిన జడిఁ బఱచె వేగ, నాబ్బుచుఁ బైకిన్
౧౨౮ ॥ (గీ) భవ్యదివ్యాంజన మొసంగి, ప్రజకుఁ జూపె । నవ్వ
లోపల నుండు న,నర్ఘరత్న । కనకకలధౌత మొక వస్తు,కాండమ్ము
లను । బెక్కులను సిద్ధవరుఁ డపు,డక్కజముగ॥ ౧౨౯ ॥ (వ) అ
గ్ని స్తంభజల స్తంభ వాయు స్తంభముఖక్రియలను జతుష్షష్టివిద్యలను
మఱియు నెల్ల విద్యలను గనుపఱిచి భుక్తిముక్తిమనస్కు లేవానినిగో
రిరో యావాని నన్నింటి నయత్నమ్ముగా సిద్ధు డొసంగె నంతఁగొం
దఱు బ్రాహ్మణులు డగ్గఱం జేరి॥ (మత్తకోకిల) వేదశాస్త్రపురాణ
ముఖ్యము,విద్య లెల్లను జక్కఁగా । నోదయానిధి మాకునాలుక,నుం
డు నట్లుగఁ జేయు నా । బూది వారల జిహ్వలందును, బూసినంత
నె సర్వవి । ద్యోదయం బపు డయ్యె సిద్ధుసీ , యుజ్వలన్మహిమంబు
నన్॥ ౧౩౦ ॥ (క) కొందఱు కాప్రోలునఁ గల । సుందరులకుఁ జ
క్కఁ దనము, సొలయ కొసఁగి వా । రిందఱ గర్భవతులఁగా।నిం

దుమకుటుఁడైన సిద్ధుఁ, డెలమిం జేసెన్ ॥ ౧౩౧ ॥ (ఉ) చూపఱ
కు న్న్మదం బొదవఁ,జోద్యములైన యనేకలీలలన్ । దాపస సిద్ధుఁడై
యిటు సు,ధానిధి మౌళి యొనర్చె నేఘనుం । డాపసు లెల్ల నిమ్మ
హీస, మగ్రముగా వచియింప నోవు భా । షాపతి దక్క – సిల్లతఁ
డు, సల్పి చరించుచు నుండె నచ్చటన్॥ ౧౩౨ ॥ (సీ) ఒకతఱిస్థూ
లకా,యుండుగనొకవేళసూక్ష్ముండుగానొక్క,చోటఁబొడవు।గానొ
క్కెడఁగుఱుచ,గాఁగనుపట్టనివాఁడు గవెసఁ గను,పడ్డవాఁడు।గాను దేజ
స్విగాఁ,గడుమలినుండుగాఁగనుపడుచుండెనా,జనములకును । దపముల
చేతఁబొం,దఁగ రానినూతనవస్తువుల జనంబు,వలచె నేఖి॥(గీ)వానినెల్ల
నొసంగుచు,వఱలు చున్న।సర్వసిద్ధిప్రభుని సర్వ,సద్గుణయుతు। సిద్ధుఁగ
నుఁగొని జనులువి,స్మితులయి దరి।నుండి రాశ్చర్యముల నెల్ల, నోలిఁగ
నుచు॥ ౧౩౩ ॥ (చ) వినుఁ డభిషేక పాండ్యుఁడును, వేడుక సిద్ధుని లీ
ల లెంచి యా । తనినిఁకఁ జూపుఁడెమ్మెయిని,దప్పక నాకని పంచెఁ
గొందఱన్ । దనవరవుల్ల బాలురను,దజ్జన మంతట సిద్ధుఁ దోడితేఁ।
గను జని యమ్మహాత్మకశి,ఖామణి సిద్ధుని కప్డు వశ్యమై॥ ౧౩౪॥ (క)
కనుఁగొని యాతని చేసిన । ఘనలీలల నబ్రమమంది,కడలేని ముదం।బున
నాసిద్ధుని వెంటను । జనుచుండెను సంతతంబు , సంయములారా॥
౧౩౫॥ (క) ఇది సిద్ధుని చారిత్రము । చదివిన మఱివినిన వార, సం
శయముగఁ బెం । పొదవిన యెల్ల సిరులచేఁ । జెదరని సౌఖ్యముల
నెల్లఁ, జెందుదు రిచటన్॥ ౧౩౬ ॥ (క) హాలాస్యేశు నిరువదవ। లీ
ల వినఁగఁ జదువఁగాను,లేములు వాయున్ । జాలంగఁ గలుగు సం
పద । లీలోకమునందు సౌఖ్య,మెసఁగు జనులకున్॥౧౩౭॥

—(*)ఇరువదియొకటవలీల.(*)—

(సీ) కలశసంభవ ముని, కాంతసర్వజ్ఞ నీవాక్యామృతంబును,

వదల కేమి । శ్రవణపాత్రంబులఁ, ద్రావియు నించుక యేనియిప్పుడు
తృప్తి, నెనయ మైతి । మాసిద్ధుఁడేమి తాఁ, జేసెఁ గ్రమ్మఱ నభిషేక
పాండ్యుం డేమి, సేసె దాని । నంతయు వినఁ గుతూ, హలము పు
ట్టెను మాకుఁ దెలుపుమా యని ఋషీం, ద్రులు వచింప॥ (గీ) విని
యగస్త్యుండు నృపసిద్ధ, విమలచరిత । మెల్ల వచియింపఁదొడఁగెవి,
ప్రేంద్రులార । చెలఁగు గడ తాతి యేనుఁగు, చే నమలఁగఁ। జేసినమ
హాశు లీలను, జేరి వినుఁడు॥ ౧౩౮ ॥ (వ) అటుతర్వాత॥ (క)అన
ఘుఁ డభిషేకపాండ్యుం । డనుపమకార్యప్రవీణు, లైన సచివులన్ ।జ
ని యాసిద్ధునిటకుఁ దో । డ్కొని రండని పంపవారు, క్షోణీశాజ్ఞన్॥
౧౩౯ ॥ (మ) చని యాసిద్ధునిఁ జేరి మంత్రివరు లో, స్వామీ మహాసి
ద్ధమ । జ్జననాథాగ్రణిమందిరంబునకుఁ బ్ర, జ్ఞాధామ వేంచేయుమీ।
యనుకంప న్నెఱయించు నీవు దయతో, నస్మత్ప్రభుం జూడుమా। య
నుడు న్సిద్ధవరేణ్యుఁ డిట్లనియె నా, స్యంబందు నవ్వొప్పఁగన్॥ ౧౪౦॥
(ఉ) ఆయభిషేకపాండ్యుఁడు మ, హానృపశేఖరుఁ డేను సిద్ధుఁడన్ ।
గాయలు గడ్డలుం దినుచుఁ, గాఱడవిం దపమందు వాఁడ నా।కాయన
తోడ నేమి పని, గల్గును బొండని యంప మంత్రులుం । బోయి త
దీయవాక్యములు, భూపతికిం దెలియ న్వచింపఁగాన్॥ ౧౪౧ ॥(క)
ఘనగర్వంబున నాసి । ద్ధునిచే నేమానఁటంచుఁ, దొడిఁబడక మన।
మ్మునఁ దలఁచి మిన్నకుండెను । మునులారా యానృపాల, ముఖ్యుం
డంతన్॥ ౧౪౨ ॥ (వ) ఒకా నొకప్పు డాసిద్ధుఁడు సుందరేశ్వరా
లయంబు మోసికొని యున్న వాయవ్యదిగ్గజంబు నాలోకింపు చుండె
నపుడు మకరసంక్రాంతిపుణ్యకాలంబు సమాగతం బగుడు నభిషేక
పాండ్యమహారాజు హేమపద్మాకరతీర్థమందు మజ్జనం బాడి సోమ
సుందరునికి మ్రొక్కఁ ద్వరితంబున నరుగుదెంచుచుండ మహాకాయు

లును మహాబలులును మదోద్ధతులు నలంకృతులును హేమవేత్ర లస
త్కరులు నగు పాండ్యకింకరులు తమ మార్గంబున కడ్డంబు వచ్చుచు
న్న సిద్ధుం గనుంగొని యోసిద్ధా లెమ్ము లెమ్ము దుర్బుద్ధీ గ్రద్దనం
బొమ్ము పొమ్ము ప్రదక్షిణవశమ్మున. రాజువచ్చుచున్నాఁడని మాటి
మాటికి గట్టిగాఁ బల్కుడు నాతండు నిర్భయుండై యించుకేని
యుఁ జలింపక దృఢంబుగఁ గూర్చుండె ॥ (గీ) అంతఁబాండ్య
మహీపాలుఁ, డరిగి సిద్ధు। చెంగటకుఁ జలియింపని, చిత్తరువు
ను। బోని హరు సిద్ధవేషున్నిఁ, బాడగని కడు। విస్మితుండయి
యడిగెను, సస్మితముగ॥ ౧౪౩ ॥ (గీ) ఎప్పుడు నీవువచ్చితి, వెచ
ట నుండి। యేల యిచ్చట నుండెద, వేమి విద్య। నీవెఱుంగుదు వే
శక్తి, నీకుఁ గలదు। ఏమి నీపేరు నాకిప్పు, డెఱుఁగఁ జెప్పు॥౧౪౪॥
(వ) అనవుడు సిద్ధుఁ డిట్లనియె॥ (సీ) వీరపాండ్యమహీశ, వినుము
నేసిద్ధుఁడ ననదను భిక్షాశి, నదియుఁ గాక। స్వైరచరుండఁ గా,
శ్మీరము దేశమ్ము కాశీపురంబునా, కాపురంబు।భవనంబు వెలువడి,భవు
ని క్షేత్రమ్ముల దర్శించుచును మెల్లఁ,దనము గల్గి।కొన్నిమాసమ్ముల,
కును వచ్చితిని స్వయంభువము నవ్యయమును, భువనకార॥(గీ) ణమ్ము
హాలాస్యనాథాహ్వ, యమ్ము మూల। లింగమును జూడ మన్మహి,
మ గనుపడఁ। జేయ మధురాజనములకుఁ, జెలఁగి కోర్కె। లా
సఁగ నీపీట నున్నాఁడ, వసుమతీశ॥ ౧౪౫ ॥ (మ) భువనాళిం గల
వెల్ల విద్దియలునో, భూనాథజ్ఞాతంబులై। నవి నాకయ్యె సమస్త
శక్తులు సదా, నాయందు వర్తిల్లుచు। న్నవి పాండ్యేశ్వర పిల్వఁగాఁ
బడుదు నా, జ్ఞాసిద్ధుఁడ న్పేర నీ। కవుకార్యంబిట నేమి యంచు న
గుచున్, క్ష్మాధీశ్వరాదు ల్గనన్॥ ౧౪౬ ॥ (గీ) సుఖముగానుండెఁ
దొల్లింటి, చొప్పుగాన। తండు భూపతి సిద్ధుని, ధైర్యగర్వ। ని

స్సప్రహత్వంబు లాత్మ గ, ణించి యేమి । సేయుదు నని యూర
క యుండెఁ, జెప్పదక్కి॥ ౧౪౭ ॥ (చ) అపు డొక కాపువాఁడు వ
సు, ధాధిపుఁ గాంచుట కేగుదెంచినో । జపివరులార స్థూలమును,
జాలఁగఁ దీర్ఘముఁ గోమలంబునై । విపులపు పర్వము ల్గలిగి, వింత
గ నుండెడు నిక్షుదండము । న్నృపతి కొసంగఁ గైకొనియె, నీటుగ
నాతఁడు దానిఁ బాణిచే॥ ౧౪౮ ॥ (క) కనుఁగొని దానికి సంతస।
మును బొంది వసుంధరేశ, ముఖ్యుఁడు వచియిం । చెను గ్రమ్మఱఁ
బాషాణం । బనఁ గదలని యొడలు గల్గు, నలసిద్ధునితోఁ॥ ౪౯ ॥
(వ) ఓసిద్ధవర్యా నీవ్యాజ్ఞాసిద్ధుండ వౌట తథ్యం బయ్యె నేని నాకేల
నుండుచెఱకుగడను శిలామయంబుగు నీవిమానాధారదిగ్గజంబు భక్షిం
చు నట్లొనర్చితి వేని పిదప నీకెల్ల నిష్టంబుల నొసంగెద నింతియ కా
క నీకు దాసుండ నయ్యెద ననిన యతని వాక్యం బాకర్ణించి క్రచ్చఱ
నగుమొగంబుతో సిద్ధుం డిట్లనియె॥ (క) సోమకులనాథ శాసిత । భీ
మప్రత్యర్థిసంఘ, ప్రేలుచుఱక నీ । వీమెయి నంటివి నాకల । హే
మాదిక మెల్ల నీకు, నిత్తు నని యొగిఁ॥ ౧౫౦ ॥ (సీ) అకలుషమై
నట్టి, యొక విద్యగల వాఁడు పురుషోత్తముఁ డటంచుఁ, బొగడఁబడు
ను। బూజ్యుండ నేనెల్ల, భువనంబులందు న శేషవిద్యాధిక,శ్రీయుతుం
డ । నందఱు గోరెడు , నర్థంబు నాయందుఁ గలదు భూపా నా
కు, వలసినట్టి । దించుకేనియును లే, దెంచఁగా నీయందుఁ జూడుము
చూడు మం, చు వచియించి॥ (గీ) గజమరాజేంద్రు కరమునఁ , గల్గు
చెఱకు । గడను దోడ్తోడఁ గైకొని, కదలు మిపుడు । నీకుసుందర
నాథాజ్ఞ, నెత్తి మీఁద । నున్నదంచును దానికి, సన్నఁ జేసె ॥౧౫౧॥
(గీ) ఆమహాసిద్ధు నాజ్ఞచే, నగ్గజంబు । ప్రళయకాలాభ్రగర్జిత ,
ప్రకటబృంహి । త మ్మొనరుచుచు రాజహ, స్తమ్ము నుండి । చెఱకుఁ

గైకొని భక్షించె, వెలుఁగు దోఁప ॥ ౧౫౨ ॥ (వ) ఇదియునుం
గాక॥ (క) మిగులఁగఁ బొడవును జిగియును । దగు నొడయని ము
త్తియముల, తావళమును నే । నుఁగు దామర తూఁడని తా । వ
గచి వెసం బట్టుకొనియె, వరమునులారా ॥ ౧౫౩ ॥ (శా) ఆరా
ట్సన్నిధి నుండు వారవుడు హా,హాయంచు నమ్మ్రత్తెఫుం । బేరుంగై
కొనఁ బూనసిద్ధుఁడు క్రుధం, బెంపారి మాతంగమా । హారంబీయ
కు వారి కన్న నదియు, న్హాయంచు ఫీట్కార మిం । పారం జేయుచు
నేస్గు దా నమలె సి, ద్ధాజ్ఞాపితంబై వడిౕ॥ (క) భూపుఁడు కనిమె
ను ఖేదియుఁ । గోపియు నిర్దయుఁడు నగుచు, దూఢతపస్విౕ । దా
పున కరిగిరి యోధులు । పాపుం డని సిద్ధుఁ గొట్టఁ, బటుతర భం
గిౕ॥ ౧౫౪ ॥ (గీ) వేగమున లేచి సిద్ధుఁ డా, వివిధభటులఁ ।
గాంచి వలపలికేల వా, రించుచుఁ దన । శక్తిమెయిఁ జేసి నిల్చెన,
చ్చటనె వారి।నిలుఁడు నిలుఁ డంచు బెదరించి,నెతి హసించి॥ ౧౫౫॥
(వ) అంత నాసిద్ధుని ప్రభావంబుగాంచి విస్మితుండగుచు రోషంబు వి
డిచి మంత్రులతోడ నారాజుసిద్ధుని పాదాంబుజంబులు శిరంబు సోఁక
మ్రొక్కి గలుపాలుమై గలవాఁడై యపరాధంబు మన్నింపు మన్నింపు
మని పలుకుచు మిగులఁ బరవశుండై స్తంభంబు వలెఁ గదలకుండె నం
త॥ (క) మనమున భయభక్తులు గల । మనుజపుఁ గని సిద్ధుఁ డపు
డు, మదిఁ గల దాని । న్నను వేఁడుము నీకిచ్చెద । నని పల్కుడున
తని వాక్య, మాలించి వెసౕ॥ ౧౫౬ ॥ (క) ఎఱఁగి కృతాంజలియై
భూ । వరుఁడు సుగుణవంతుఁ బుత్రు, వలసితినిమ్మా । కరుణాక
ర నా విని యా। దరమున నాసిద్ధుఁ డపుడు, దగ నిట్లనియెౕ॥౧౫౭॥
(క) కడు నైశ్వర్యము గలిగిన । బుడుతఁ జిరాయువును మఱియు,
భూరియశంబు । న్నడపట శాశ్వతమై యుం । పడరు విముక్తియు

ను నీకు, నలరఁ గలుగుతన్ ॥ ౧౫౯ ॥ (సీ) అనుచు ముక్తాహార ,
మాగజాస్యమ్మున నుండి కైకొని దాని, నొసఁగి యంత । నాశీర్వచ
నముల, నభివృద్ధి యొనరించి తన కరంబులచేతఁ, దడివి యతని । సం
ప్రీతుఁగాఁ జేసి, సకలార్థదాయియు సిద్ధరూపియుఁ బర , శివుఁడు
చిత్స । దానందమయుఁడును, నైనహాలాస్యనాయకుఁడు తిరోధాన,
మందెనపుడె॥ (గీ) సిద్ధుని విచిత్రచరితునిఁ, జేరి కాంచి । డెందము
న నెంచి యిది సోమ,సుందరేశు । లీల యని భూమినాథుండు, లిం
గరూపుఁ । డైన దేవునిఁ దాఁజేరి, యభినుతించె॥ ౧౬౦ ॥

—(*) అపరాధాష్టకస్తోత్రము. (*)—

(క) పరిపూర్ణ పరమశివ యో । పరిచిత్సత్యస్వరూప ,
భవ సర్వజ్ఞా । గిరిశా సుధాంశుశేఖర । హరసుందరనాథ కావు ,
మపరాధి ననున్॥ ౧౬౧ ॥ (క) హరిచందనవృతతిర । స్ఫురణకు
మగుణపదాంబు, జాతవిభవశం । కర నీపవనాధ్యక్షా । హర...న
నున్॥ ౧౬౨ ॥ పురవైరీనిజభక్తని । కరసంప్రార్థితపదార్థ,క
ల్పమహీజా । కరుణారసవరుణాలయ । హర...ననున్॥ ౧౬౩ ॥
నిరుపమవిముక్తివితరణ । నిరతవిషభయాపహా వి, నీలశిరోధీ । వు
రమణిమధురాస్వామీ। హర...ననున్॥ ౧౬౪ ॥ గరుడధ్వజచతురా
నన । పురుహూతప్రముఖవిబుధ , పూజితవిలస । చ్చరణాంభోరు
హాయుగళా । హర...ననున్॥ ౧౬౫ ॥ సురుచిరపంచానన యో ।
పరమానందప్రదాయి, పన్నగభూషా । గిరినాయకజామాతా।హ
ర...ననున్॥ ౧౬౬ ॥ చరణాంభోజపరిధ్యా । నరతాత్మజనేష్టవి
తర, ణప్రత్యూహత । త్పర మీనాక్షీనాయక । హర...ననున్।౧౬౭॥
పరమాత్మా యోసర్వే । శ్వర దీనావన యశేష, సౌభాగ్యదసుం ।
దరపాండ్యనాయకాయో । హర...ననున్॥ ౧౬౮ ॥ క్షమ నియ్య

పరాధాష్టక । ము ముదంబున నీసమక్ష, మున నుడివిన వా । ని మ
హామపరాధము క్షమిం । పుము వరద కృపాసముద్ర , భూతాధి
పతీ ॥ ౧౬౯ ॥ (వ) అని వినుతించి మూలలింగమునకుఁ బునః
పునఃప్రణామంబు లాచరించి వెండియు ॥ (సీ) హాలాస్యనాథ
భ, క్తాపరాధక్షమా శాలివి నీవు నీ , శరణుఁ జొచ్చి । నాఁడ క్ష
మింపుము , ననుఁ బ్రోవు మరయమిఁ జేసిన నాతప్పు , లీసుమా
ని । యంచు నీరీతిగా,నగ్గించివిస్మితమానసుండై తేఁడు, మాటిమా
టికిని మ్రొక్కి చనెఁ దన, గృహమున కంత విక్రమపాండ్యనామపు,
త్రకు మహారాజ॥ (గీ) సునిఁ బడసి భూమిభా[illegible]యా , తనిదికాఁగ।
సలిపి హాలాస్యపతికృపా, ఫలితకాంక్షుఁ । డై మహాభోగముల నె
ల్ల,ననుభవించి । పొరసెఁదుద ము క్తి నభిషేక,ధరణివిభుఁడు॥౧౭౦॥
(చ) జనకుని కంటె నెక్కుడగు, సంపద నంది మహేశ సత్కృప।
న్వినయము విద్యయుం గలిగి,విక్రమపాండ్యుఁడు గ్రమ్మఱన్ ధరి।త్రినిజ
ను లెల్లఁ బ్రీత్యుదధిఁ,దేలుచు నెప్పుడు సన్నుతింప నే । లె నఖిలవై
భవాఢ్యశుభ, లీలుఁడునై తన నేర్పుగ పెంపునన్ ॥ ౧౭౧ ॥ (గీ)
ఉరువడించుచు జాతి కుం, జరము చెలఁకు । నమలె నెవ్వని యాజ్ఞ
చే, నట్టి శివుని । కెరఁగెదను సిద్ధవేషున, కురగభూషు । నకుఁ ద్రి
కాలంబునందు నే , ననఘులార ॥ ౧౭౨ ॥ (మ) నరుఁడీ యిర్వది
యొక్కఁడైన కథ వి , న్నం బుణ్యుఁడై కజ్జము । ల్పొరయు న్సి
ద్ధుల నుత్తమంబులననా, భోగంబులం బొంది యి । ద్ధర జ్ఞానంబును
నట్టి సత్త్వముచే,తన్మానులారా సుదు । స్తరసంసారపయోధి దాఁ
టు నిది స,త్యంబైన వాక్యం బగున్॥౧౭౩॥

—(*) ఇరువదిరెండవలీల. (*)—

(సీ) శంభుండు దేనిచే, క్షపణకు లంపిన దంభ సామజంబును

వేగ,సంహరించె । నాలీల వచియింతు, నాలింపుఁ డంతట జటులా
ర రాజరా,జసదృశుఁడును । రాజశేఖరుఁడును , రాజసేవితుఁడు
నాత్మాహ్వయసమవిక్ర,మాన్వితుఁడును । భవపదాంభోజాత, భక్తి
పరుఁడు నగు విక్రమపాండ్యుం డ, వక్రభంగి॥ (గీ) నిలను ధర్మం
బు దప్పక, యేలుచుండ । నడచె వైదికధర్మము , ల్పుడమి నెల్ల।
వేదబాహ్యజనంబులై, వెలయు చున్న । వార లందఱు పఱచిరి,దూ
రముగను॥ ౧౭౪ ॥ (గీ) బ్రాహ్మణాదిజనంబులు,భస్మలసిత।కాయు
లును మఱిరుద్రాక్ష,కలితులు శివ । లింగపూజాపరులు నయి, లీలనె
పుడుఁ ।। జేయుచుండిరి శ్రుతులు వ, చించు క్రియల॥ ౧౭౫ ॥(మ)
పురుహూతోపమకాంతిసంయుతుఁడునుం, బుణ్యుండు నా నమ్మహీ।
వరుఁ డర్చించెను భక్తిఁ బ్రత్యహము పూ,ర్వం బాది తేవేశు దు ।
ర్దురితం బాఱ్చి వరంబు లిచ్చి స్వయ ము , ద్భూతంబునై సోమ
సుం । దరనామంబున మించునట్టిదియునా, తల్లింగముం దద్దయుక్॥
౧౭౬॥ (వ) వెండియు జనకుని వాక్యంబు చొప్పున సుందరేశ్వర వి
మానంబునకు వాయవ్యభాగంబునం చాలయంబు నిర్మించి యందు
సిద్ధుం బ్రతిష్ఠించి యాజ్ఞాసిద్ధేశ్వరుం డని నామం బిడి యర్చించు
చుండఁ దానును జనులును జేసిన పుణ్యంబుచేతను సర్వాభీష్ట దంబగు
నాజ్ఞాసిద్ధకటాక్షంబుచేతను విక్రమపాండ్యుం డాయుష్మంతుండును బ
లవంతుండును సంపత్సౌభాగ్యారోగ్యవంతుండును గీర్తిమంతుండు
ను గాంతిమంతుండును ధీమంతుండును వీర్యవంతుండు నయ్యె॥ (క)
వినుచుండెఁ బండితులచే । తను సాదరముగను సావ , ధానముగా
శం । భుని శాస్త్రములఁ బురాణము । లను విక్రమపాండ్యనృపల,
లాముఁడు మఱియుక్॥ ౧౭౭ ॥ (క) అగుల కలత్రయ్యం డయ్యెను।
ధర భక్తదయాళు వగు క,దంబారణ్యే । శ్వరుని యనుగ్రహమునఁ

బాం । డ్యరసానాథుండు విక్ర , మాన్వితుఁ డగుటకు ॥ ౧౭౮ ॥
(గీ) చోళభూపుఁడు కాంచి యు, న్నో ప్రోలు నేలు । నతఁడు విక్ర
మపాండ్యుని, యతిభయంక । రపు మగంటిమి విని యే వె,రవునవా
ని । గెలుతు నని యనుదీనమును,దలఁచి యరసి॥ ౧౭౯ ॥ (చ)జగ
ములనెల్ల, వాదముల్గఁ,జాలఁగ నెక్కుడు మంత్రవాద మ । ట్లగుటను
దీనిచేతను మ,హారిపు విక్రమపాండ్య నేను మాస్నిగొనెద నంచునయ్యె
తఁడు, నెమ్మనమందును నిశ్చయించి య । ప్పగిదిని మంత్రవాదము
ల,పైఁ దలఁ పుంచెను బుద్ధిమంతుఁడై॥ ౧౮౦ ॥ (సీ) సహ్యాచలంబు
నం, జనపర్వతంబును గోవర్ధనమును ద్రి, కూటగిరియుఁ । గుంజ
రాద్రియు హేమ, కూటంబు వింధ్యాద్రియును క్రౌంచమును నను,
నెనిమిది గిరు । లందుండు నగ్నుల,యందు మేల్బంతులౌ నష్టసహస్ర
సం, ఖ్యాకగురుల । కకలుషం డతఁడు ప,త్రికల వేత్త్వేలుగా నంపు
డు చర్మాంవ,రాంబరులును॥ (గీ) కేశహీనులు కరధృత, కేకిపింఛ।
లంచితకమండలులును వ, శ్యాదికర్మ । మహితులును మంత్ర సిద్ధి
స , మన్వితులును । నైన యాయంద ఱొకెక్కడ , నమరఁ జేరి ॥
౧౮౧ ॥ (గీ) చొచ్చి కాంచీపురంబునఁ , జోళనృపునిఁ । గాం
చియాతని యుత్తమాం , గమునుబింఛ । ములను దాఁకించి దీవిం
ప , మోదమంది । వారి కవనీశ్వరుఁడు మ్రొక్కి , పలికెఁ బ్రీతి ॥
౧౮౨ ॥ (మ) ననుఁ గాపాడను మద్రిపు ప్రకరము , న్నాశం
బు నొందింప నెం । దును నైపుణ్యము గల్గు మిమ్ముఁటకుఁ దో , డ్తో
నేను రావించి తిం । కను దద్విక్రమపాండ్యభూపతి మృతుం , గా
వింపఁగా నాపయి । •న్నెనరుం జూపుచు నాభిచారికవిధి, న్నేర్పార
యత్నింపుఁడీ॥ ౧౮౩ ॥ (క) ఇకార్యము ఫలియించిన । నొక్క
మొగిగ నర్ధరాజ్య, మొసంగెద మీకు। న్నిక్కువ మిది యని పల్క

చు । గ్రక్కున నప్పని యొనర్పఁ, గా దొర వనుపఁగ॥ ౧౮౪ ॥ (సీ)
చోళుండు చెప్పిన, చొప్పునఁ జేయంగ సమ్మతపడి యప్డు, క్షపణులె
ల్ల । శంభుభక్తుల చేత, సంపూరితంబైన మధురాపురం బెల్ల, మడి
యఁజేయఁ । బూని యూపాలేటి, పొంత రెండామడగాఁ గూట మొ
క్కటి, కల్పితంబు । సేసి యందున నొక్క, చిత్రకుండమ్మును యో
జనాయతముగా, నొనరఁ జేసి॥ (గీ) దాని కెన్మిది కోణము, ల్దగ
నొనర్చి । ముష్టికట్టెల మంటలో, మొదట వేప । చమురు గల్పిన
యుప్పును, సరసతైల । సిక్తవేల్లజములు సర్వ, జీవరక్త । ములు
ను వేల్చిరి సన్మంత్ర,పూర్వకముగ॥ ౧౮౫ ॥ (వ) అత్తఱిని గుబ్బ
లింబోలి ఫీట్కారధ్వని సేయుచుఁ జేటచెవుల పెనుగాలిచే మొగుళులఁ
జిందఱవందఱలు సేయుచుఁ గొమ్మలచే గిరుల నురులం ద్రోయుచు న
డుగులఁ బుడమి నావరించి తుండంబుచే నినుపగునుపంబు దాల్చి స్థావ
రజంగమరూపంబులగు జగంబులకు భీతి పుట్టించుచు మున్ను మున్నీటి
నుండి హాలాహలంబు పగిది నగ్నికుండంబు నడుమనుండి యొక్క మ
త్తగజం బుద్భవిల్లిన దానిం గాంచి సంప్రీతులై నగ్న లందఱు వేగం
బునఁ బాండ్యవిభుతోడ మధురాదేశంబు నుగ్గాడుము నుగ్గాడు మనిప
ల్కిన నమ్మత్తమతంగజం బాక్షపణుల యాజ్ఞచే దక్షిణపు దెసం గూ
చిఁ సత్వరంబుగాఁ బరుగిడుచు మధురాపురీశానదిశకుం జనిన ॥ (గీ)
ధీరుఁ డయ్యును గరికి భీ, తిల్లి పాండ్య । పార్థివుం డాక్షణంబక్క,
పాళుఁడైన । సుందరేశుని కడ కేగి,వందనములు । భక్తినొనరించి
యంజలి, బద్ధుఁ డగుచు॥ ౧౮౬ ॥ (వ) ఇట్లనియె॥ (చ) రిపుల జ
యింపఁ జాలుదు గి , రిప్రభువా భవదీయసత్కృప । క్షపణకృతా
భిచారమున, సంభవ మొందినదై మహామద । ద్విప మొకఁ డీపురిం
జెఱుపఁ, దేజముమైఁ జనుదెంచె నింక నే । నిపు డొనరింపఁగాఁ ద

గిన, దెద్దియొ తెల్పు మదల్పు మాపదక॥ ౧౮౭ ॥ (క) అను విక్రి
మపాండ్యుని వా । క్కను విని నీపవననాయ , కుఁడు కరుణాజీ ।
వననిధి యశరీరవు వా । క్కన నిట్లనె నతని కవుడు, కోవిదులారా॥
౧౮౮ ॥ (సీ) వసుధేశ తూరుపు, దెసపీటి బయలి కోటకు సమీప
మున న,ట్టాలకాఖ్య । మంటపమ్ము నొకటి , మహితంబుగాఁ బది
యాఱుకంబంబుల, నలరు దాని । గట్టింపు మచట నేఁ, గాముకక
ధరుఁడనై నిలిచి నిజంబుగ, నేర్పు మీఱఁ । గూల్చెద నామత్త, కుం
జర మస మంత్రివరయుతుఁ డగుచు నా, భవ్యవాక్కు॥ (గీ) వినిమ
హీశుండు ప్రీతుఁడై, వివిధరత్న । జాతరూపమ్ముయుంబుగ, శాస్త్రస
రణి । దప్పకుండఁగఁ గట్టించెఁ, దక్షిణంబ । మింటి నొఱయు న
ట్టాలక, మంటపంబు॥ ౧౮౯ ॥ (ఉ) దానికి మధ్యమందు ఘటి, తం
బయి మెల్లెడ సర్వరత్నశో । భానికరంబులం జిలుకు, ప్రాంశుహిర
ణ్మయభద్రపీఠి నీ । శానుఁడు గన్పడెం బ్రథమ,శైలము పై విలసిల్లు
చున్న తే । జో నిధిపద్మినీవిభుని , చూప్పున నప్డు కిరాతవేషియై ॥
౧౯౦ ॥ (వ) అది యెట్లన్నను డాపలిభుజంబున మోపెట్టిన సింగా
ణియు లాఁతికరమ్మున వాఁడి మొన గలపెద్ద యమ్మును దాల్చి నూర
కత్తి మొలఁ నుంచి తేంట్లం బోలు నెఱుల జడను నెమ్మిపురి మెఱయఁ
గ్రొనుగు చెట్టుం బోని చామనిచాయ మేనును సంకునఁ జేసిన యంటు
జోడును మంకెనపువ్వుం బోలు చేల వెలయ ముత్తియముల తావళ
ములఁ దాల్చి చక్కఁదనం బను వెల్లిం బుట్టిన నిండు చందురుని చం
దమ్మున మోముదనర నెఱుకు వేసముం దాల్చి మహాబల పరాక్రముఁ
డును గైవల్యనిధియు నైన హాలాస్యేశ్వరుండు జనంబుల కభయంబు
ను శైలమయగజసంహారంబు నొనర్ప నాగద్దియయందు నిలిచి ప్రత్యా
లీఢపాదుండై యైదుకోసుల దవ్వున నున్న గజంబును గాంచి నూటి

వెట్టి విశ్వతోముఖం బగు నారసింహాస్త్రంబు దలంచి ధానుష్క శేఖ
రుం డట్టాలవీరుండు ప్రయోగించె॥ (క) ఆయతిభీషణబాణం।బామే
నుఁగు జముని పురికి , ననిచి యురువడిఁ । బాయక నరసింహాకృ
తి । నై యచటనె నిలిచి యుండె , సభవుని యాజ్ఞన్ ॥౧౯౧॥
(క) అక్కడ గజశైలంబై । యక్కరిఘనకాయ మొప్పె , న
దియ మొదలుగా । నక్కడ నర సింహుండును । నిక్కముగా ద
ర్శనంబు , నిరత మొసంగున్ ॥ ౧౯౨ ॥ (క) రోమశుండం
డుఁ దన పేర , రుచిరకాండ । మైన కుండంబు నిర్మించి , స్నా
నజపము । లాచరించి తరించెఁ బ్ర , హ్లాదముఖులు । మంచి త
ప మొనరించి త, రించి రచట॥ ౧౯౩ ॥ (వ) అట్టి నిస్తులంబైనమ
హాస్థలంబునకు॥ (చ) చని విగతాసువు న్గజముఁ,జయ్యనవిక్రమపాం
డ్యరాజట । న్గనుఁగొని యాగజంబు వెను,కం జనుదెంచిన నగ్నులం
బ్రధా । వనమును జేయఁగాఁ దలఁచు , వాండ్రనుజోళచమూసమే
తులం । బనివడి గొట్టఁబంచె నిజ , భైరవసేనల సత్వరంబునన్ ॥
౧౯౪॥ (క) బలవంతులైన శివభ । క్తులు నాసేనలను గూడి, కొ
ట్టిరియాన । గ్నుల శంకరదూషకులం । జలమున వేగంబుగాను,జా
లిన యంతన్॥ ౧౯౫ ॥ (గీ) చెంపపెట్టుచేత,శిథిలితరదనులై।వార
లపుడు వేగఁ, బ్రాణభీతి । పఱచి రఖిలదిశల, కఱచుచుఁ బత్తులు।
పోలె నొక్కపెట్టఁ,బొగరు దక్కి॥౧౯౬॥ (మ)దొరయౌ విక్రమపాం
డ్యుఁడ త్తఱిని జే,తో మోదముం జెంది య । బ్బురమేపారఁగ వారిఁ
గూడికొని శం,భు స్థ్సీము నట్టాలమం। దిరుఁ గొండాడఁగవచ్చి చిత్రత
రమౌ, దేహంబుతో నున్న శం। కరునిం గాంచిముదన్వితుండయి నమ,
స్కారంబులం జేయుచున్ ॥ ౧౯౭ ॥ (వ) అంత నుతింపం
దొడంగె॥

—(*) అట్టాలవీ రాష్టకము. (*)—

(క) సలలిత సువర్ణవర్ణా । చలకోదండోల్లసద్భు,జాదం
డున్ని । ష్కలుషుని హృతసంసారుని । నిలిపెద నట్టాలవీరు, నిన్మ
నమందున్॥ ౧౯౮ ॥ (క) హాలహాలశోభాళిశ్యా । మలితగళుని శ
శికళాస, మంచితచూడా । కలితుని నే నెల్లప్పుడు । ని...మందున్॥
౧౯౯ ॥ నళినేక్షణసంస్తుత్యునిఁ । గల గలుగని వానిఁ గాల, కాలు
నిసకలు । న్గలకును మిగిలిన వానిని । ని...మందున్ ॥ ౨౦౦ ॥ ల
లనాధరయుక్తమగుమై । గల వాని దయామృతంపు, కడలిని జంచ।
త్కలికల్మషాఘనాశకు।ని...మందున్ ॥ ౨౦౧ ॥ వలరాజు నొంచిన
దొర । న్విలసన్నిపాగమాట, వీతలనాథు । న్ఫలదానకల్పతరువు ।
న్ని...మందున్॥ ౨౦౨ ॥ నళినభవాండంబులఁ దాఁ । గలిగించిస్వ
కీయమాయఁ, గడుకొని వాని । న్బలియించి యడఁచు వాని। న్ని...
మందున్ ॥ ౨౦౩ ॥ ఎలమిని దనభక్తుల బా । ధల దోసమ్ముల ని
డుమలఁ, దలఁగెడు వాని।న్గల జగముల కారణము । న్ని...మందున్॥
౨౦౪॥ కులశేఖరవంశజభూ । పుల ఘనకులదేవతఁ బరి, పూర్ణుం
డై చె । న్నలరు చిదానందుని నే । ని...మందున్॥ ౨౦౫ ॥ (గీ)
కోరిక లొసంగు నట్టాల , వీరశివుని । యష్టకం బేరు పఠియింతు ,
రాలకింతు । రట్టి మానుసులకు నిచ్చు, నమితలక్ష్మి । ననుచుఁ బాం
డ్యాధిపుఁడు గొని, యాడుటయును ॥ ౨౦౬ ॥ (గీ) వాని కట్టాలవీ
రుండు, వాంఛితముల । నన్నిటి నొసంగి యపిధాన, మందఁ దొడఁ
గె । నపుడు పాండ్యేశ్వరుఁడు వాని, యంఘ్రియుగముఁ । గరము
లను బట్టి వేఁడెనా, దరముతోడ॥ ౨౦౭ ॥ (క) అట్టాలసుందరా
యా । యట్టాలాభిఖ్యమండ, పాంతరమున నీ । విట్టులనె యుండు
ముందుము । నెట్టన నిష్టఫల మాత్మ, నిరతుల కొసఁగన్॥ ౨౦౮ ॥

(క) అన విని తత్పార్థివ నభం । గిన శేషప్రజలఁ బ్రోవఁ, గృతమ
తియై యం । దున నివసించె దయాళుం । డనఁబడు నట్టాలసుంద,
రాధిపుఁ డంతన్॥ ౨౦౯ ॥ (మ) నృపుఁడా విక్రమపాండ్యుఁ డాత్మ
నిఁ గృపా, దృష్టి న్మహాతేజుని । న్విపులైశ్వర్యుని రాజశేఖర మహా,
విఖ్యాతనాము న్గిరీ । శపదధ్యానరతు న్సుతు న్బడసి యు,త్సాహం
బుతో నేలెఁ గా । శ్యపినాపుత్రునితోడఁ గూడి మునులా , రా నె
క్కువే లేఁడులన్॥ ౨౧౦ ॥ (క) సిరుల పరంపర గలుగును । వి
రియు నుపద్రవము లెల్ల , వేగజనులకు । న్వరదాట్టాలనిలయసుం ।
దరచరణధ్యానము మెఱుఁగఁ దాపసులారా॥ ౨౧౧ ॥ (క) ఇదిఘం
దరనాయకు నిరు । వదిరెండవదియగు లీల, భక్తిని దీనిం । జదివిన
విసిన నరుం డిటఁ । బాదలును భోగములఁ దుదిని , బొరయును
ముక్తిన్॥ ౨౧౨ ॥

—(*) ఇరువదిమూడవలీల. (*)—

(సీ) వినుఁడు మునీంద్రులు , విప్రకన్యార్థిమై యొద్దానిచే నుడి
గె న, ద్దివ్యసుంద । రేశ్వరశుభలీల , నే వచియించెద మధురయం
దాచార, మతియు సర్వ । విద్యావిదుండును , విప్రవర్యుఁడు విరూ
పాక్షాఖ్యుఁడును నగు, నార్యుఁ డొకఁడు । గలఁడు వానికి భార్య,
గలదు కంజాక్షియు సతతంబుఁ బతిసేవ, సల్పుచుఁ బ్రియ॥ (గీ) భా
దినియు నైనయట్టి సు, వ్రత యను నది। యామెతోడ విరూపాక్షుఁ,
డాత్మభవులు । లేని కతమున సంతాన, లిప్స గలిగి । శాంభవవ్ర
తముల సల్పె, శాస్త్రసరణి॥ ౨౧౩ ॥ (వ) ప్రతిదినంబు హేమప
ద్మాకరతీర్థమం దామెతోడ నతండు స్నానంబు సేసి మీనాక్షీదేవికి
ని హాలాస్యేశ్వరునికి భక్తియుక్తంబుగ మ్రొక్కి గౌరీరూపంబును మ
నమందు ధ్యానించి మాయాబీజంబును డెందంబునజపించుచున హ్రమూ

త్రుసమీపస్థుండై దుష్కరతపంబు సేయుచుండె॥ (ఉ) వారల భక్తి
గన్గొని యా, కారుణ్యకృపానిధిశంకరుండు తాఁ । గోరిక నాత్మఁ బ
ట్టుడఁ, గూరుచు వాఁడయి పూర్వజన్మమం । దూరక చేసినట్టి దు
రి; తోన్నతిచే సుతహీనులైనయా । వారికొసంగెఁ బుత్రి నన, వద్య
గుణాన్వితఁ బ్రేమ మీఱఁగన్ ॥ ౨౧౪ ॥ (క) సకలసులక్షణసంయు
త । నొక కన్నియఁ బడసి వార, లుత్కంఠాబ్ధిం । బ్రకటముగ ము
నుఁగుచు న్సమ । ధికసంపద గల్గి సుఖము, దేలిరి పుడమిన్॥ ౨౧౫॥
(క) 'గౌరి' యని విరూపాక్షుఁడు । పేరుంచెను గన్నెయందుఁ, బె
రుఁగుచు నుండె । జ్ఞారుసుధాకరకళవలె । నారమ్యపురంబు నందు,
ననుదినవృద్ధిన్॥ ౨౧౬ ॥ (వ) ఐదవయేఁడు రాఁగా నాగౌరి నిర్మ
లమతియై సమాధిస్థుండును బృహస్పతిసన్నిభుండును మంత్రసిద్ధిసమన్వి
తుండును వ్రతమనస్కుండును జనకుండు నగు విరూపాక్షునికి బ్రము
క్తి యమాప్రేరితయై యిట్లు వేఁడె॥ (గీ) ఎల్లసంసారదుఃఖము, లె
డసు చేన । నట్టి యుష్మత్పరీక్షిత, మైన ధర్మ । ము నుపదేశింపు
మా నాకు, జనక యనుడు । విని విరూపాక్షుఁ డప్పుడు, విస్మితుఁడయి॥
౨౧౭ ॥ (చ) అడుగుటఁ జూడఁగా సుతకు, నయ్యెను మానసి శా
సనం బటం । చెడఁదఁ దలంచి హృష్టుఁడయి, యుల్లసిఁగించెను దం
డ్రియాదట । న్వడిగ విపత్పరంపరలఁ, బాపచయంబులఁ బాపి కో
ర్కులం । బుడికెడు ధర్మము న్సకల, భూతికరమ్మను నిశ్చయంబు
గన్॥ ౨౧౮ ॥ (వ) ఓపుణ్యగాత్రి మత్పుత్రీ సద్ధర్మంబు సెప్పెద వి
నుమా యని విరూపాక్షుం డిట్లనియె జగద్ధాత్రియు సచ్చిదానందరూ
పిణియు సర్వవిద్యాలయయు శంభునికిఁ బురుషాభిధానంబు గలుగఁ
జేసినదియు నైన మహామాయ గౌరీనామంబునఁ దదీయవామ భాగం
బునం దెల్లప్పుడు ననుగ్రహింప వసింపు నామె మంత్రంబు జగంబున

ఈ భోగమోక్షములకును గారణంబు లక్ష్మీసరస్వత్యాదిదేవతలచేతను
బ్రహ్మాదిదేవతలచేతను సిద్ధగంధర్వయక్షాదులచేతను సమస్తజనులచే
తను నిరంతరం బారాధింపంబడు నదియుఁ బెద్దల మనఃకమలమందుం
డునదియు నయ్యె సచ్చిదానందరూపపరబ్రహ్మం బెద్దియునదియె గౌ
రీబీజం బని పల్కంబడెఁ దాని విశేషంబు వినుమా సత్స్వరూప విష్ణ్వా
రహాకారంబు ధర్మార్థంబు నొసఁగుఁ జిత్స్వరూప శివాకార రేఫం బెల్ల
యర్థంబుల నిచ్చు హకార రేఫంబుల రెంటం గలిగిన యానందస్వరూ
పేకారంబు సర్వకామంబులం బడుకు వానిలో నున్న బిందు నాదం
బులు రెండును మోక్షప్రదంబు లగు॥ (క) పురుషార్థచతుష్టయము
ను । బరఁగఁగ నీఁదగు నిఖిలేశు , వనములలోన । న్సిరు లొసఁగు
గౌరి బీజము । సరగ నని వచింపఁ బడియె , సద్గుణ మతియుక్ ॥
౨౧౯ ॥ (వ) ఈమంత్రమ్మునకు దక్షిణామూర్తి ఋషిగా గా
యత్రి ఛందంబుగా సచ్చిదానందరూపిణియగు గౌరి మహాదేవతగాఁ
జెప్పంబడె బీజాక్షరంబులచే నంగవిన్యాసము చేయవలయు నిది యే
కాక్షరమంత్రం బింక దాని ధ్యానమ్ముఁ జెప్పెద మహాకాశమ్మునకు
హేతువగు హృదాకాశమధ్యమందుఁ గల్పవృక్షసహితంబును సుధా
సాగరవలయితంబునగు రత్నద్వీపమందుఁ దోరణవిరాజిత మాణిక్య
మంటపములో భద్రపీఠమ్మునఁ బద్మాసనమందుఁ గూర్చుండువాఁడు
ను సంతతతారుణ్యసౌందర్యసాగరుండును జగత్ప్రభుండును గాంచ
నప్రభుండునగు నుమాపతికి వామాంశమందు వసించు దేవియుఁ బా
శాంకుశాభయవరపద్మపాణివిలసితయుఁ దరుణారుణకోటిశోభయుఁ
గరుణామృతసాగరయుఁ ద్రినేత్రయు ద్విభుజయుఁ బీనోరుజఘనస్తన
యు దక్షవామభుజధృతారుణాంబుజయు సుధాపూర్ణ చింతామణి
ఖచితహేమకుంభయు దక్షవామభాగస్థగజాననషడాననకుమారాళ్లో

కనాత్యంతముదితయునరుణాంబరధారిణియునగు గౌరి శంభుమూర్తి
మత్కరుణను గాఁజింతింపు మివ్విధంబున సర్వసిద్ధికొఱకు ధ్యానించి నీవుజ
పింపుమా యోపుత్రీ లక్షమాత్రజపంబున సాలోక్యమోక్షంబును ద్విలక్ష
మాత్రంబున సామీప్యంబును త్రిలక్షమాత్రంబున సారూప్యంబును చతుర్ల
క్షమాత్రంబున సాయుజ్యంబును నాగౌరీదేవియొసంగుఁ దన్మంత్రంబు గు
రూపదిష్టంబై యమ్యోనేని సర్వార్థసిద్ధి నిచ్చు నామంత్రమ్మున ధ్యా
నాద్యుపచారముల చేత నాదేవిని బూజింపుమా జపంబులోఁ బదియ
వభాగము తర్పణంబు నాతర్పణంబులోఁ బదియవ భాగము హో
మంబును బ్రాహ్మణభోజనమ్మును మంత్రసిద్ధిపొంటె నొనర్పుమా ॥
(సీ) అని యాత్మజకు మహామను వుపదేశించి తనిసి విరూపాక్షు, ఘ
నుఁడు మఱలఁ । గదలకుండెడి సమాధి, కలితుఁడై శిలవలె నాతని తన
య గౌ,-ర్యాఖ్య చిత్త । శుద్ధిసంయుతయయి, సొలయక సాధించె
నెవ్వు గౌరీబీజ, మెక్కుడుగను । బిదప నావిప్రుఁడె,న్మిదియేండ్లు గ
ల తన కన్నియఁ గని మనః, కమలమందు ॥ (గీ) నెవని కిత్తును దీని
నం, చెక్కువయగు । వనట నొందుచు నుండఁ గా,వచ్చె నచటి కొ
అవు గల గోఁచి బాపఁడు, నెఱయు మేని । చెలువు గలవాఁడు తన
యంతఁ,దలఁపు దీఱ॥ ౨౨౦ ॥ (వ) విరూపాక్షుండా బ్రహ్మచారి
కిఁ దనకన్య నీ నిశ్చయించె నంత నొకానొకప్పుడు॥ (చ) తొలుఁ బ
లుకు ల్మృదుస్వరము, తో వచియింపుచు నవ్వటుండు త । న్నిలయ
మొకప్డు భిక్ష గోన, నెట్టనఁ జొచ్చినఁ గాంచి యాతఁ డా । చెలు
వున కిచ్చ మెచ్చి తన, చెంగట నున్న కుమారి వానికి । జలసహి
తంబుగా నొసఁగెఁ, జయ్యన శీలము మూల మెన్నకే ॥ ౨౨౧ ॥
(సీ) అంతట వాని భా,ర్యయు బంధువులు క్రుద్ధులై విరూపాక్షుని,
నంగుళమునఁ । జెక్కిలి తాఁకించి,మిక్కిలి బెదరించి పీని వంకాడు

లు, విధ మెఱుఁగక । శీలవై కన్య నీ, వేల యిచ్చితివి కేస్తులల్లోన నీవి
ష్ట, చూడ మూఢతా । వైతివి రూపలా, వణ్యంబుననో సుగోత్రమున
నో విద్యనో, ద్రవ్యమునతో॥ (గీ) భవుఁడితండనుబుద్ధినో, భ్రాంతిమెయినో ।
దేవముతనిచ్చితనిపల్కి, తిరిగివారు । వడుగు కులగోత్రములను దా, రడుగఁ
బెద్ద । యబ్బురముఁ జెందియ త్తోత్తే, నావటుండు॥ ౨౨౨॥ (గీ) తనదుసూత్ర
ము గోత్రము, దార సూర్ధ్వ । పుండ్రములను జెప్పె వరుసన, ప్పుడవిరో
ధ । మును నిరూపించి వారల్కు ముదితు లయ్యెఁ । బొంది రించు
క వగయు వా, పోట్లు వలస॥ ౨౨౩ ॥ (క) సుగుణములయందునో
క్కం ॥ డగు దోసం బడఁగి పోవు, నంచు న్మదిలో । తగచి వివా
హపుకార్యము । తగఁ జేసెరి వార లెల్లఁ, దాపసులారా॥ ౨౨౪॥
(క) తనయుడు విప్రుఁడు చెప్పగు । ధన మొసఁగిన దాని భార్యఁ,
దాఁ గొని కొని యు । బ్బున నాతఁడు తన బాంధవ । జనములు పి
త్రాదు లున్న, చక్కటి కరిగెగా॥ ౨౨౫ ॥ (మ) పరదేశమ్మున కేగి
యుచ్చటను తం, భల్లిలఁ బెండ్లాడి తాఁ । గరముత్కంఠను వచ్చిన
ట్టి కొమరుం, గన్గొంచుఁ బిత్రాదు లా । దరము న్సోదరసంబు నొంది
రవు డం, తమజా త్తయూ నత్తయూ । శ్వరభక్తాత్మజ యుం చనా దర
ణ నో, వ్వం జేసెడిం గోడలిక॥ ౨౨౬ ॥ (సీ) వటునికి గొరికి, వా
ఙ్మనఃకాయసంగమము లేదయ్యె బైతుంబు పొంటె । నాభవనమ్ము
న, కరుగుదెంచెడి వారు వైష్ణవులే లాఁతి, వారు రారు । హరభక్తుఁడ
గు వాని, కతిముదంబున బిచ్చ మొప్పదు వెట్టుదు, నేసఁటంచు । గోడ
లు మదినిట్లు, గోరుచు నుండెను మెలఁగ గౌరీవిజ, మలసతి రస॥ (గీ)
నాంచలంబున నిట్లుండ, నత్త మామ । లీశమతియగు కోడలి, నింటవిడి
చి । యరిగి రొకపల్లి యకుఁ బెండ్లి, యగు ఘటంచు । సకలపుత్రా
దిబాంధవ, సహితులగుచు॥ ౨౨౭ ॥ (గీ) ఇంతలోన సుందర, రేశుం

డుం కోడలి । కడకు విప్రవేష,కలితుఁ డగుచు । నేగుదెంచియాతఁ,
డిట్టులు కల్యాణి । భిక్ష వెట్టు మనియెఁ,బ్రేమ మీఱ॥ ౨౭౮ ॥ (వ)
అప్పు డవ్వేలందియు బూది యలందిన మైఁ గల్గి త్రిపుండ్రమును వెలివ
లువయుఁ దాల్చి బ్రహ్మతేజంబు వెలుంగ నెనుబది యేండ్ల ప్రాయం
బు వాఁడుగా వచ్చిన వానిం గాంచి ప్రొయికిఁ ముదంబునని ట్లని ప్రత్యు
త్తరం బొసంగె॥ (గీ) తండులాదులలో నిడి,తద్గృహంబు । బంధిత
మొనచి మ్రాయత్త,పల్లె కరిగె । నేమి చేయుదు నానతి, యిమ్ము
స్వామి । యొసఁగిన నాబ్రాహ్మణోత్తముఁ,డని యెనిట్లు॥ ౨౭౯ ॥ (క)
తలుపులు దెఱచి యయ్యన్నవి । లలితాంగీ మద్గతండు,లములు మొ
దలుగాఁ । గల వస్తువులను గయికొని । బలు నేర్పున వండు మిపు
డె,భక్ష్యము లనుచున్॥ ౨౮౦ ॥ (చ) పలికిన నట్లు సేతు నని,బ్రా
హ్మణి లోపలి కేగి వేగమే । తలుపులు ... యుంటఁ గని,తద్దయుఁ
బ్రీతి వహించి తండులం । బులఁ దెసలన్ ఘృతంబుఁ బాలు, పుం
గను పాలును బిండివంటకు । న్వలయు పదార్థము ల్గొనెడ , వం
బున వండెను గౌతుకంబునన్॥ ౨౮౧ ॥ (గీ) అమరవండిన యన్నం
బు,నరటి పత్ర । మందు వడ్డించి పొలుపార,నాజ్యదధుల । తోడ
భుజియింపఁ జేసెఁ దో,త్తోన వృద్ధు । షోడశాబ్దాత్మకుం డయ్యెఁ,
జోద్యముగను॥ ౨౮౨ ॥ (వ) ఈచిత్రంబు విలోకించి యామె వడంకు
చు నిలుచుండె॥ (ఉ) అత్తటి నత్త తివ్వన గృహంబునకుం జనితత్త
రంబుగా । చిత్తతి తల్పుదీయు మని, పిల్వఁగఁ దావిని విప్రపుత్రిలో,
హా త్తిన భీతిచేత నవ,యౌవను నాతనిఁ జూచి ఖిన్నయై । చిత్తరు
వున్న బాడ్పున వి,చేష్టితయై నిలుచుండె నంతలోన్॥ ౨౮౩ ॥ (క)
బలిమిని బదఘాతముచే నం । దలుపు గడియ విఱుగఁ దన్ని,త్వరలో పలి
కి । న్నులివలె హొఁగా నన్నుడు । వెలిమలి నుండు దార గౌరి,విస్మయ

మందగా॥ ౨౩౪ ॥ (సీ) కారుణ్యమునఁ దొంటి, తారుణ్యముఁ దొ
ఱంగి యందంపు బాలదే,హంబు దాల్చి । చిఱుత పొన్నునఁ బండి,
చేతులచేఁ గాలి బొట్టన వ్రేలు మో, మునను జేర్చి । కొని చెంత
నున్న గౌ,రిని జూచి నవ్వుచు న త్తఱి న త్తన్వి, యత్త కోప । మునఁ
గోడలా నీఁడె,వనిబిడ్డఁ డన నామె దేవదత్తుం డని, తెలియఁబలికె॥ (గీ)
మఱియు శ్రీదేవి యను నొక,మగువ వచ్చి । వీనిఁ జూడుమఁటంచును,
వేగఁ జిఱుత । పొన్నునందు బిడ్డని నుంచి, భర్తతోడఁ । జనియె ని
ప్పుడే వచ్చెద, ననుచుఁ బలికి ॥ ౨౩౫ ॥ (వ) అప్పుడు॥ (చ) ఒ
రుల తనూజు నీవిటుల,న్నారక చూచుచునుండె దేమి యం । చరయ
మి నామెకుం గనలి,యాసుతు నాయమ చేత నుంచి యో । తరుణిరో
పొమ్ము పొమ్మనుచుఁ,దర్జన సేయుచు నింటి బైలికిన్ । ద్వర మె
డఁబట్టి గెంటె నిది., దారుణ మంచు జను ల్వచింపఁగన్॥ ౨౩౬ ॥
(వ) అంత॥ (శా) ద్వారంబున్ బిగియించి తిట్టుచు నిజా,వాసం
బులో శ్వశ్రు వా । గౌరిం జేరఁగ నీక యుండె నవుడా,. కాంతా
శిరోరత్నమున్ । జారుత్వమ్మున మించు నట్టి నిజహా, స్తస్థార్భకుం
గాంచి తా । గౌరీబీజమనస్కయై విని చె దుః,ఖవ్యగ్రయై వీధిలోన్॥
౨౩౭ ॥ (వ) అట్టి పట్టున॥ (గీ) హరుని వేషంబు దాల్చి యా, య
ర్భకుండు । వృషభవాహన మెక్కి యా, ద్విజతనూజ । గౌరిఁ
గాఁ జేసి తోడ్కొని,గగనమునకుఁ । జనియె నచ్చోట జనములు, గ
నుచునుండ॥ ౨౩౮ ॥ (క) ఇది యబ్బుర మబ్బుర మని । వదరుచు
బెదరుచును జనులు,వదలకయ విపు । త్పదముఁ గనుఁగొనుచు విస్మ
య । మొదఁ గదురఁగ నుండిరట ము, నీశ్వరులారా॥ ౨౩౯ ॥(క)
ఇరువది మూడవ దగు నీ । హరు లీల ద్విజాత్మజాతి,హారిణివేగ।
స్మారియించును బాధల నొక,। పరి యేని న్విన్నఁ జదువఁ, బ్రజలకు

తెల్లక॥ ౨౮౦ ॥ (వ) అని యగస్త్యమహర్షి వచియింప నాకర్ణిం
చి వసిష్ఠాదిసంయమము లవ్వలి లీలలం జెప్ప మనుటయు॥(శా)మాయాతీ
తసమస్తలోకచయశుం,భజ్జన్మవృద్ధిక్షయా।,మేయోత్క-ష్ట......బో
ధనిలయా!, మృత్యుంజయాకార గో। పీయత్నార్చ్యపదారవిందయుగ
ళా, భీభత్సనఖ్యోత్సుకా । కాయాంతర్గతపద్మజాండనికరా , క
మాళీసాక్షీ విభూ॥ ౨౮౧ ॥ (క) కామక్రోధవిదూర మ । నో
మానవదురితశైల, నున్నిజవిలస । న్నామభిదుర దేవేశ్వర । శ్రీమ
త్కల్యాణగుణప, రీతస్వాంతా॥ ౨౮౨ ॥

(భుజంగప్రయాతము)

అరాతీశగర్వాప, హారోజ్జ్వలర్ధ్భి । శరాగారచక్రాది,శక్రశ్రీకరాబ్జా।
సురూపీ కృతాత్మీయ ,సువ్యక్తభక్తి । క్షరద్దుస్తమశ్చిత్త , కం
జాతకుబ్జా॥

(గద్యము)

ఇదిశ్రీరాధాకృష్ణకృపాకటాక్షప్రాప్తకవితాప్రమేయ శ్రీ
రాజగోపాలకృష్ణయాచేంద్ర మహారాజాజ్ఞావిధేయ తిరుమల
సెట్టిసుబ్బన్నదాసపౌత్రె శ్రీనాదన్న దాసుపుత్రసుగుణా వాస
జగన్నాథదాస ప్రణీతంబయిన హాలాస్య మాహాత్మ్యంబను
మహాప్రబంధంబునందుఁ జింతాయుక్తులయి సన్నిధి నున్నమం
త్రులకుఁ బరమేశ్వరుండు వైశ్యవేషంబుతో దర్శనం బిచ్చుట
యు వారికినవరత్నోత్పత్తిక్రమంబును త్నానిలక్షణంబులను ...
ల్పి వలయు రత్నంబులొసంగుటయు జటాజూటజనిత మేఘంబు
లచే సముద్రోదకమును ద్రావించుటయు వరుణోపద్రవంబు మా

స్ఫుటంబయి వరుణుండు జలోదరమహావ్యాధిముక్తుం డగుటయు వానికి సుం
దరేశ్వరుండు ప్రత్యక్షంబయి వరంబొసంగుటయు సిద్ధచరిత్రంబును
శిలాగజం బిక్షుదండంబు భక్షించుటయు నట్టాలసుందరజ
ననంబును నగ్నహస్తిసంహరణంబును ద్విజక
న్యాలింగ హరించి గౌరీసాయుజ్యంబొ
సంగుటయు నను కథలం గల
తృతీయాశ్వాసము
సంపూర్ణము.

శ్రీరస్తు

హాలాస్యమాహాత్మ్యము

చతుర్థాశ్వాసము.

(క) శ్రీమద్రాధాధిష్ఠిత । వామాంకతలాసువర్ణ, వర్ణ
చుకూలా । కామాధికసుకుమారా । భామాజనచిత్త[illegible]ర, [illegible]జి
తసూరా॥ ౧ (గీ) చిత్తగింపుము స్వామి వ, సిష్ఠముఖ్య । మౌను
లను గాంచి సర్వజ్ఞ, మమిల నొసఁగు । హరుని వ్యత్యస్తతాండ
వ, మాదరమునఁ । బలుకఁ దొడఁగె నగస్త్యత, పస్విభుఁడు॥ ౨॥
(సీ) వినుఁడు మునీంద్రులు, విక్రమపాండ్యుండు శివలోకమును జేరి,
చెలఁగె నంత । రాజశేఖరపాండ్య, రాజును జనకుని కంటె నెక్కు
వ సిరి, గల్గి నాలు । గవు నుపాయములచే, నవనిఁ బాలించెను స
ర్వవిద్యలఁ జతు, ష్షష్టికళల । నేరిచి శంకరు, నెడ నతిభక్తుఁ డాట
నుశివాచరితతాం, డవము సేయఁ॥ (గీ) జన దనుచు నేరువండు న,
ర్తన మొకండు । సకలవిద్యలలోఁ జతు, ష్షష్టికళల । లోను నేర్ప
రి యనుచును, లోకమందు । ఖ్యాతి వడసెను రాజశే,ఖరవిభుండు॥
(వ) అప్పుడు కలికాలుండను చోళదేశమురా జొకండు జంబునాథు
ని యందతిభక్తి కలిగి యెల్లవిద్యలు నఱువదినాలుగుకళలు నభ్యసించి
చోళుఁడును జతుష్షష్టికళాదక్షుం డని ప్రసిద్ధి వడసె॥ (శా) కాలం
బీగతి నేగుచుండ నొక స్యం, ఖ్యావంతుఁ డేతెంచి [illegible] । చోళ
క్ష్మాధిపుచే ధనంబు గొనియు, న్యాంపాండ్య బాండ్యేశుఁ డా [illegible] నా
లోకింపఁ దలంచి యంతఁ జని వా, క్యప్రౌఢతాధుర్యుఁడై । పోలం
గా నుతియించి యిట్టులనె నా, భూనాయకస్వామికిన్॥ ౪॥ (సీ)

రాజశేఖర రాజ, రాజతుల్యనిధాన పాండ్యాన్వయధ్వజ, పటువిభా
సి।సకలావనీశ్వరే, శ్వర రాజరాజ చోళాధిపుఁ డెల్ల విద్యలను గల
లం। నేర్చుటయే గాక, నృత్తంబు తాళోపయుక్తంబుగాఁ జేయ,
శక్తుండవయ్యె। నీవు నృత్తము మాత్ర, మెఱుఁగ వంచెల్లవారును బ
లుకుచున్న వా, రనవుడు విని॥ (గీ) రాజశేఖరమహీపతి, త్రపను
జెందె। యంద అన్నిటి నెఱుఁగలే, రరయ నొకట। నొకఁడు
పరిపూర్ణుఁ డగు నంచు, నుత్తరంబు। నొసఁగి ధరణీతలము త్రాయు,
చూరకుండె॥ ౫ ॥ (గీ) స్వామి యట్లవు నని కవీ, శ్వరుఁడు వల్క।
విలువలేనట్టి తొడవులు, వలువ లొసఁగి। ఘనముగను బంచెఁ దన
మమత, మును వచించు। పండితుని గూఢబుద్ధియా, పార్థివుండు॥
౬ ॥ (మ) తరువాతం దలఁపుంచి నాట్యమను వి, ద్యన్నేర్చుచుండె
న్మనో। హరమౌ నట్టుల నెత్తి వరచఁ బడు వా, మాంఘ్రిం దగం
బాండ్యభూ। వరుఁ డాపై బహువాసరంబులు సన, న్నాస్వాంతంబు
నం దుద్భవిం। చె రసానాథునికి న్విచార మది యేఁ, జెల్వొందఁగం
జెప్పెదన్॥ ౭ ॥ (క) హరుఁ డొసరుచు నృత్తము నేఁ। బరిచయ
ముం జేయఁ దగదు, పరికింపఁగ నా। యరియగు చోళునిపై మ।త్స
రమునఁ జేసెద నటంచు, సలుపఁ దొడంగెన్॥ ౮ ॥ (చ) ఒక చ
రణంబు వంచి మఱి, యొక్కటి భూస్థలి నుంచి యున్న నా। కొక
నిముసంబులో నెగడు, నోర్వఁగ జాలని బాధ గల్గె నం। ధకరిపుఁ
డెప్పుడు న్నలుపు, నర్తన మాయన కెంత వట్టు నో। సకలము మో
వఁ జాలఁ గల, శంభుని కారయ లేవు కష్టముల్॥ ౯ ॥ (వ) అని
చింతించుచు ఖిన్నుండై యుంతం దుండె॥ (సీ) ఒక శివరాత్రి నాఁ, డు
ర్వీశ్వరుం డర్ధరాత్రి సేవార్థమై, రజతసభకు। నేఁగి నటేశ్వరు,
నెదుటను గూర్చుండి పంచాక్షరీనామ, పరమమంత్ర।జపమున బహు

విధ, స్తవములఁ గాలంబు జరిపి నాతం డట్టి, సమయమందు ॥ న
టనశిక్షాపీడ,నరనాథుఁడు తలఁచి భక్తియుక్తుండయి, భవుని కిట్లను
టఁ॥ (గీ) బ్రతిన యొనరించె నిట్టు లో,పరమ మోద। నృత్తపండిత
యో పంచ,కృత్యకరణ। దక్ష నిటలాక్ష నీకు న,తానవము శ్రమము।
వదలఁ దడవెత్తఁ బక్షి నట్టి,పదము విడిచి॥ ౧౦ ॥ (మ) ఇతరంబై
న పదంబు చేత నటనం, బింపారఁగాఁ జేయు మా। యతులంబై
యతిచిత్రమై మెఱఁగు నా, వ్యత్యస్తనృత్తంబు నా। మతికి న్నాశ్చ
ర్యముఁ జేయవే నిపుడే,మచ్ఛీర్షమున్ రూఢిగా। ధృతఖడ్గంబున ద్రుం
చుకొందు నని తా,నీభూపు డప్డు బల్కెన్॥ ౧౧ ॥ (క) ఒఱనుం
డి కృపాణంబును। బెఱికి యెదుటఁ బాండ్యనృపతి,వెట్టి శిరమున దగ్గ
ఱ నుండెఁ దనదు మేన। న్వ్రాలెడు నాసను దొఱంగి, వరమునులా
రా॥ ౧౨ ॥ (వ) అంతఁ దొల్లి వ్యాఘ్రపాదునికిని బతంజలిమహా
మునికిని ద్వాదశాంతగతనృత్తముం జూపిన దయాపరుండు శంకరుండ
పుడు దన భక్తుండగు తేని నిశ్చయం బెఱింగి యుద్ధంచితాకుంచిత ద
క్షిణపాదసంయుతంబుగ నతిరమ్యంబు మహాద్భుతంబునగు నర్తనంబా
నరించెన త్తఱి వెన్నుం డాదిగాఁగల వెల్ల వేల్పులేతెంచి. రచ్చరలు తౌర్య
త్రికంబొనర్చిరి రాజశేఖరమహారాజును వానిసఖులును శివరాత్రివ్రతంబు
కై దేశాంతరమ్ము నుండి చనుదెంచినవా రందఱును దోడ్తో దోసంబులు
వోనడిచి యెల్లసిరులు గొల్లగనా సంగుశంకరుని యాయద్భుత తాండవం
బు ప్రత్యక్షంబుగాఁ గాంచి పరవశు లగుచు భక్తిమోగంబు మైఁగొండ
ఱు జనులు మ్రొక్కుచుఁ గొందఱు కొండాడుచుఁ గొంద ఱెదుటనుం
డి పంచాక్షరిని జపింపుచుఁ గొందఱు నటించుచు గొందఱు పూజించు
చు నంబరాదులు సమర్పించుచు నుండి రంత॥ (ఉ.) చెంతను జే
రి కన్గొనుచుఁ, జిత్తమునం గడుఁ జోద్య మందిభూ। కాంతుఁడు స

స్తుతించెఁ బుల, కస్ఫుటవిగ్రహుఁడై మహేశ్వరుఁ । సంతతదుఃఖ
తారకు ని, జప్రియనాయకులోకనాథు న । త్యంతమనోజ్ఞతాండవ
ము, హృద్భుతమూర్తిని వామదేవునిఁ॥ ౧౩ ॥ (సీసమాలిక)
పరిపూర్ణమునుపరా, త్పరమునుసచ్చిత్సుఖస్వరూపమునుసూ, క్ష్మ
మును మహీయుఁ । బంచాక్షరమయంబుఁ, బంచకృత్యైక కారణము
సోమాగ్నిసూ, ర్యనయనంబు। విశ్వాధికంబును, విశ్వరూపమును విశ్వా
ధారమును ద్వాద, శాంతగతముఁ । దత్వసోపానసౌ, ధస్థలగతమును
గాలాంతమును గళా, కాంతగరము । సూక్ష్మపంచాక్షరీ, శోభితప్ర
ణవమధ్యగము నిత్యము నిష్క, ళాద్యఖిలకే । శాదూరమును సక, లం
బు నిష్కళమును సంపత్కరము విప, చ్చయహరమును । నిరతయో
గాభ్యాస,నిరతజనధ్యేయమును సిద్ధిదము భోగ, మోక్షదమును॥ (గీ)
భక్తిగమ్యంబు భక్తవి,పత్ప్రభంజ । నాకృతియ్యు నఘహరమఖి, లా
గమాంత। సంస్తుతము నగు సుందరే,శ్వరమహద్భు । తనటనంబును
సేవించి,తును ముదమున॥ ౧౪ ॥ (మ) విగతాఘప్రకరప్రశస్తబుధ
స,ద్విద్యావిశేషార్చితం। బగు పాదాబ్జము గల్గు స్వామి హరయో,
హాలాస్యపా కాద్రవే । యగణాలంకృత తాండవేశ శివ మీం, నాక్షీ
మనోవాస యం । చుగిరీశుం గొని యాడి భక్తిమెయి నా, త్మోణివి
భుండ త్తతిఁ॥ ౧౫ ॥ (వ) పరవశుండై పునఃపునః ప్రణామంబు
లాచరించి ధన్యుండనైతిధన్యుండనైతినని పల్కుచు లేచి లోకానుగ్రహం
బుకొఱకు నించుక కుంచితంబునున్నతంబు నగుభవద్వామపాదం బెల్ల
యెడలం గనుపడుచున్నది యిది యాశ్చర్యంబు గాదు విశిష్టంబగునీమ
హద్భుతంబు మావంశవృద్ధికొఱకును జగదనుగ్రహంబుకొఱకుసతతం
బుసర్వేష్టసిద్ధికొఱకునీయద్భుతనృత్తంబు సేయు సేయుమ్మశంకరాయ
ని రాజశేఖరపార్థివుండు ప్రార్థించుచుఁ బుంచిదనిమధురాక్షర శుభవా

ణియాకసంబు నుండి వినంబడినసంతుష్టుండై మగుడమగుడ బ్రోక్షిత
నసైఁ గల సుందరేశ్వరుని వాత్సల్యంబుం దలంచుచు భక్తిమంతుండై
ముక్తామయంబులగు ఛత్రచామరసింహాసనాదుల నొసంగ నాఁటం
గోలె లోకంబులందు హాలాస్యనాయకుండు వ్యత్యస్తనృత్తకరణధ్వజ
కతన నాఁ బ్రసిద్ధిఁ జెందె॥ (క) డెందమునను వ్యత్యస్తపు | సుం
దరతాండవముఁ దలఁచు,సుజనుల కెల్లన్ | డిందును దురితము సఫ
లత | నొందును సత్కర్మ మెల్ల, నో మునులారా॥ ౧౬ ॥ (గీ)
రాజశేఖరనృపుఁడును, రాత్రిఁ బవల | నాఁడు మొదలుగ సుందర,
నాథు నాట్య | మహిమఁ దెలుపోయుచుండెను,మనమునందు | నవు
డు శివరాత్రి జాగరం,బచటఁ గడపి॥ ౧౭ ॥ (గీ) వేగి నంతనభూ
పాలుఁ,డేగెఁదనదు | మందిరమ్మున కిట్టులు, సుందరేశ | తాండవ
మువిని తండోప,తండములుగ | వివిధజనులును విచ్చల, విడిగ వచ్చి॥
౧౮॥ (క) మునుకొని సుందరనాయక | ఘనతాండవ మబ్బురంబు,
గాఁగనుఁ గొనుచున్ | మనమునఁ గలఁ కోర్కెలవే | గను బడసి
రి సుందరేశు,కరుణ నరుదుగన్॥ ౧౯ ॥ (మ) అకలంకాఖిల సద్గు
ణాభరణుఁడై,యంతం గులోత్తుంగుఁ డ | న్సుకుమారుం దుదయిం
చె తానికి సుధాం,శుం డబ్ధి కెల్లాగతిన్ | సకలోర్వీశులు మేలు మే
లన మహా, సంతోషియై పుత్రుతోఁ | బ్రకటఖ్యాతిగఁ గొంత కాల
మవనిం, బాలించె నాతండొగిన్॥ ౨౦ ॥ (క) ఇది యిరువది నా
ల్గవ దన | విదితం బగు లీల దీని,వినిన జనులకున్ | బదపడిపుణ్యం
బులు సం | పద లెసఁగును నిశ్చయముగఁ,బండితులారా॥౨౧॥

—(*) ఇరువదియైదవ లీల. (*)—

(సీ) సుందరేశుండు భూ,సురసతీవధము మున్నేలీలచే నీఁగ,
యుంచినాఁడో | దాని నెఱింగింతుఁ,దపసులార వినుం డటంచునగ

స్త్రీఁ డిట్లనియె రాజ । శేఖరభూపతి శివుని సాయుజ్య మొందెఁ
డుఁ గులోత్తుంగాభిధుఁడు మధురను । రాజయి దేవతాబ్రాహ్మణ
భక్తియుఁ గలిగి నిజోచితకర్మములను॥ (గీ) నడుపుచు మోదితు
లఁ జేసె నరుల నెల్ల । నతఁడు సుందరనాథు వ్యత్యస్తమోద । తాం
డవమ్ము నుదలఁచి నిత్యమ్ము రాచ । కార్యముల నెల్లఁ జేసెను గా
తుకమున॥ ౨౨ ॥ (క) పదివేవురజవరాండ్రను । విదిత యశుఁడు
పెండ్లియాడె వేత్వైభవ న । మ్మదవతు లాయ్వర నాయ్వరఁ । గదనజ
యాధ్యులగు సుతులఁ గాంచిరి వరుసన్॥ ౨౩ ॥ (క) వారలలో
నన్ జ్యేష్ఠుఁడు । సారగుణుండగుచు నెపుడు జనకుని యాజ్ఞా । కారి
యగుచు విద్యల నౌ । ప్పారె ననంతగుణపాండ్యుఁ డనుపుత్రుఁ డి
లన్॥ ౨౪ ॥ (గీ) మధుర నుండెఁ గులోత్తుంగ మహీవరుండు । పు
త్రులఱువది వేవురు పొదలుచుండ । నఖిలపరిజనములఁ గూడి, యతి
ముదమున । రాజ్య మేలుచు సౌఖ్యవార్ధిఁ దేలి॥ ౨౫ ॥ (సీ)
అత్తఱి నవపుర మనువీట వసియించు బ్రాహ్మణుఁ డొక్కఁడు, పా
లుఁద్రావు । బిడ్డతోఁ గూడను బెండ్లాముఁ దోడ్కొని మధురాపురి
మధ్యమమున నున్న । మామ యింటికిఁ బోవ మార్గమధ్యంబున డ
ప్పిచే వారలు డస్సి యచటి । వటవృక్షాలయమును జేర, వాని భార్యప
దుండె నంతట నాద్విజుండు సమీప॥ (గీ) జలము దేవేగఁ బోవనా
సమయమందు । బోయుచే మున్నె చిల్కపై ముల్కి పూని । విడు
వఁబడి యాకుపట్టున త్రేలుచుండి । వాయువశమునఁ బడియె న, వఁ
నిత మీఁద॥ ౨౬ ॥ (ఉ) బాణనిపాతవేగమున బ్రాహ్మణి కానిము
సంబులోన నే । ప్రాణము వోయె నావెనుక, భర్త జలంబులు దె
చ్చి నిగతత । ప్రాణను భార్యఁ గాంచి బహుభంగుల నేడ్చుచు మోఁ
దుకొంచు నా । క్షోణిసురుండు దాని మెయిసొంపును సద్గుణముల్

గణింపుచున్॥ ౨౭ ॥ (చ) ధృతిచెడితీవ్రదుఃఖజల, ధిం బడి వెంబడి
మూర్ఛఁజెంది భీ । రుతనవశత్వ మొందియుఁబ , రుండి వనస్థలి లే
చి కీరము ౹ న్వెతకెదు నొక్క బోయఁ గని, విప్రుఁడు వాని శిరో
జము లుపే । ద్ధతమతిఁ బట్టి పల్కె నిటు , దా బెదరించుచు వాని
క త్తతిన్॥ ౨౮ ॥ (వ) ఓరి నిషాదాధమా తెరువున నున్న యీ తె
ఱవ నేల చంపి తని చెంపలు గొట్టిన వాఁడును జాల భయంపడి వి
స్మితమానసుండగుచు నోస్వామీ యీమెలంతను నేవధించిన వాఁడఁ
గాను నాపై దప్పు నెట్లు నిరూపించెద వనిన బ్రాహ్మణుండు వేగిరం
బున వానిని తేని యొద్దకుంఁదోడ్కొని వచ్చి మొఱపెట్టుచున్నంత॥
(మ) ఇది యేమంచు వచించు మంత్రులఁ' వి, ప్రేంద్రుం డనె న్దుఃఖి
తుఁడై । యదయుండైన పుళిందుఁ డీసరసిజా, తాక్షి న్మృతం జేసె
నాఁ । గ దురంతాద్భుత ముద్భవిల్లనది యా , కర్ణించి వారప్పు
డే । కదియం జేరి మహీసురో క్తి దెలియం, గా రాజుతోఁ దెల్పి
నన్॥ ౨౯ ॥ (మ) త్వరగా వెల్పలి కేగుదెంచి కని యా, ధాత్రీశుఁ
డావిప్రుని । ర్భరశోకాతుర మృతాంగనాసహితుని, న్బాలాన్వితుం
దన్మనః । పరితాపం బడఁగంగఁ బల్కె యిది వి, ప్రా యేమన న్వి
ప్రుఁడా । దరి నున్నట్టి పుళిందుఁ జూపి మఱలం , దాఁ బల్కెఁ ద
త్కృత్యమున్॥ ౩౦ ॥ (సీ) బోయయు నేవిప్రు, బోటిఁ జంపఁగ తే
దు ధర్మ మారసి ప్రోవు, ధరణినాథ । యన మహీశుఁడు వీని,
యాక్రాంతచిత్తుఁ డౌ చతిశోకమునఁ గుందు, నగ్రజన్ము । సుచితవా
క్యమ్ములఁ, నూఱడించి పుళింద యీవు నిక్కము సెప్పు, మీ వెలంది ।
నెవ్వఁడు పరిమార్చెన్, నెపుడు నీసత్యవాక్కునకుఁ బ్రీతుండనై, నిను
వధింప॥ (గీ) నేని వచించినఁ గ్రమ్మఱ, సదరు బెదరు । గదురవ్యా
ధుండు ధారుణీ, కాంత నిక్క । మేను వధియింప లే దిపు. డేఁ

గి నన్ను । శిక్ష సేయు మనంగ నా, క్షితివరుండు॥ ౩౧ ॥ (గీ) పాఱుతో మంచి మాటలు, పల్కుచు నను । నోద్విజా వీఁడు పల్కెని, ట్లొనర దీని । నరసి వధియింతు వాని నీ, వరిగి యుపుఢు । శివము దహియింపువిధి దాఁట, శక్యమగునె॥ ౩౨ ॥ (వ) అనవుడు నట్లొనర్చెద నని పల్కి బ్రాహ్మణుం డేగుడుఁ గులోత్తుంగపాండ్యుండు క్రోధంబున నిజభటులచే ముష్టిఘాతంబుల నాలుఁబ్ధకుం గొట్టించి యాపైఁగా ళ్ళకేలులకు సంకెళులు వేయించి నిక్కం బెఱింగెద నిపుడ యనిచెఱసాలనుంప నియమించి మంత్రులతోడను బండితోత్తములగు బ్రాహ్మణులతోడను జింతించుచుఁ జేయం దగు కార్యం బెఱుంగక తద్దయుఁ జింతాక్రాంతుండై హాలాస్యనాయకుండగు భగవంతుండు మాకుఁ గల దైవతంబు నాతండ్రి నిమిత్తంబు తొల్లి యద్భుత తాండవం బొనర్చెనిపు డాసర్వజ్ఞుండె యీసంశయంబు దీర్పఁ గలవాఁ డని మనంబున నిశ్చయించి కులోత్తుంగుండు తోడ్తో హేమాబ్జిని యందు మజ్జనంబాడి మీనాక్షీదేవికిం బ్రణమిల్లి మూలలింగంబును గొల్చి రజతసభం జొచ్చి వ్యత్యస్తనృత్తకరణధ్వజకతర్కేశ్వరునికి సాష్టాంగపంచాంగత్ర్యంగనమస్కారంబులు పలుమఱు సమర్పించి బహువిధంబుల సన్నుతించి ప్రాసాదమంత్రంబు జపించి కరుణానిధి యగు దేవదేవునికి విన్నవించె॥ (క) ఓస్వామీ నీకృపచే । దోసము లేకుండ నేను, దొరతనమెపుడుం । జేసితి నాకిపు డొదవెను । వాసిగ నొక సంశయంబు, వాపుము దానిన్॥ ౩౩ ॥ (క) అని పల్కి కేలు మోడిచి । కొనియుండఁగ సోమనాయకుని సన్నిధిలో । జనియించె నప్పు డాకసమున నొక మధురంపుఁ బల్కు, మునివరులారా॥ ౩౪ ॥ (సీ) రాజశేఖరపుత్ర, రాజకులోత్తుంగ నీవు నిశీధిని, నిశిత ఖడ్గ । మమరఁదాలిచి పుర, మ్మరయు నెపమ్మున వెడలి కదంబాట, విని జరింపు । మ

చటను నీసంశ, యార్థ మెల్లను దేటపడు నన్న యశరీరి, పలుకు లె
ల్ల । విని మనంబున హర్షము, మును జెంది యాతఁడు త్వరితగతిం జ
ని, తనదు నగరు॥ (గీ) సొచ్చి భోజన మొనరించి, శుభచరితుఁడు ।
నడికి రేయైన వెడలి యా, నగర మెల్ల । సంచరింపుచు నీషువ, నాం
చలమునఁ । దీరు గలవైశ్యవీధికిఁ, జేరి యచట॥ ౩౫ ॥ (సీ) ఒక
చోట నుండె న, ట్లుండఁ బెండిలి సంబరము గల్గు నొక యగార, రం
బు వేది । పయి నున్న సమవర్తి, భటుల నిద్దఱఁ బరస్పరభాషమా
ణులఁ, బ్రకటనీల । రూపుల దీర్ఘతా, లోపమానాంగుల భీకరవ
క్త్రదం, ష్ట్రాకముఖులఁ । గ్రుద్ధులఁ గనుఁగొని, కువలయపతి వీరి నె
ఱుఁగఁగ వలె నని, యంచుడాఁగి॥ (గీ) యుండెనచ్చట యమదూత,
లొండొరు లాగిఁ। జేయుచుండెడు కృత్యము, లెప్పు కొనుచుఁ। బ్రేతపతి
ప్రోలికిప్పుడీ, పెండ్లికొమరుఁ। బట్టుకొని పోవవలె నని, పలికిరపుడు॥ ౩౬॥
(వ)తదీయవాక్యంబాకర్ణించి॥(మ)తనకుం బ్రాపగు తాండవేశ్వరు మ
ది, ధ్యానించి నిర్భీకుఁడై। చని యాదూతల చెంతఁ జేరి పలికె, న్త్రా
పాలకుండిట్టు లో । ఘనులారా భవదుక్తి వింటి నిపుడీ, కల్యాణపు
త్రాసువు । ల్గానఁగా నెట్లగు నత్తెఱంగు చెపుఁడీ, కోపంబు లే
కిత్తఱిక్॥ ౩౭ ॥ (వ) అనవుడు॥ (క) ఆయమకింకరు లిరువురు ।
నాయుర్వీశ్వరునిఁ గాంచి, యతివిస్మితులై । యోయధిప వినుముచం
పకు । పాయము పల్కెదము వాని, పరిణయమందుక్ ॥ ౩౮ ॥
(వ) ముదితాత్ముండగు నల్లుండు కన్నియకు మంగళసూత్ర ధారణం
బు సేయు నవసరంబున నచటఁ గుఱుచలగు వాఁడి కొమ్ములు గల దు
ష్టగో వొకటి బంధింపం బడి యున్నది దాని మేము గ్రక్కున విడి
పించెద మదియును విడువం బడి వేగంబున వచ్చి యాయల్లునిం గొట్టి
వధింపఁ గల దప్పుడు వాని యసువుల గొబ్బునం గైకొని మేము వెడ

లి పోవం గల దిది నిశ్చయమ్ము మరణకాలమ్మునం దృణంబునుదంభో
ళిసన్నిభం బగుం గదా నేం డరుణోదయకాలంబున వటవృక్షమూలమ్ము
న నొక్క చక్కని బ్రాహ్మణి పరుండి యుండ నంతకు మున్నె బో
యనిచే నేయంబడి యవ్వట పత్రంబులం దగిలి వ్రేలుచున్న బాణంబొ
క్కటి యామెపై వాయువశంబునం బడిన దాని నిమిత్తంబుగాం గొ
నితత్ప్రాణంబుల హరించితి మత్తఱి నాపె మగం డుదకంబు దేరం
జని యుండె నని పలుక నాపుడమితేం డాలించి వేగంబున బ్రాహ్మ
ణుం డొడ్డొక్కనివద్ది యుట దాంగి యుండి యాదూతల వాక్యంబులె
ల్ల విను మని పల్కిన విప్రుండు సావధానచిత్తంబుతో నుండెనంత శ్రీ
మద్ధాలాస్యనాథాజ్ఞా ప్రేరితులై యాయమదూత లిద్దఱు తమ చే
యు చేంతలెల్లం జెప్పు నప్పుడం దొకండు దన మగంటిమి నిట్లని వచిం
చె నో చెలికాండా యొక్క మహాగజంబు నిర్నిమిత్తంబుగ నాచే వ
ధింపంబడె వెండియు నొకానొక సింగంబును ఱేండును జక్రవర్తియు
సంహరింపంబడి రనిన నితరుం డోరీ యింక నానేర్పు విను మిందుమ
తియను ద్విజపత్ని యొక్కతె నాచే హరింపం బడె మఱియు బ్రహ్మ
క్షత్రియవైశ్యశూద్రులును సంకరజాతులును మృగపక్ష్యాదులు నితర
జంతువులును బెక్కు చంపం బడె వెండియుం దొలుత నొక్కబోయ
చే వ్రేయంబడి పత్రమ్ముల దవుల్కొని యుండి వాయువశంబున నే
లం బడిన బాణంబుచే వటమూలంబున నిద్రించు బ్రాహ్మణి యొకర్తు
కయిప్పుడే కృతాంతు నాజ్ఞ మెయి సంహరింపంబడె మరణకాలంబు
సన్నిహితంబైన నమృతంబును విషం బయ్యెడు నిప్పుడు దుష్టగోవుచే
నిచట నల్లుని మడిపికొని మనము గ్రక్కునం జనవలయుం దడసితి మేని
చిత్రగుప్తునితోడం గొలువున్న ప్రభువు గోపించు నని యమదూతలు ప
ల్కం బార్థివుం డాకర్ణించి బ్రాహ్మణా తథ్యం బగు యమదూత

లి వాక్యంబు వింటివి గదా యిఁక నీయింటి యల్లుని యుదంతంబుం
గాంచి చనుద మని విప్రునితోడ నుండు నంతదూత లిద్దఱొకరి కొక
రిట్లనిరి ॥ (క) నిడివి యయిదు కోసులు గల । పుడమి గలుగునట్టి
కాశిఁ బుణ్యస్థలి నె । ప్పుడు మనము చూరం దగ దని । యొడయ
ని యాజ్ఞప్తి యయ్యెనో చెలికాఁడా॥ ౩౯ ॥ (సీ) అయిదు కోసు
లమితి,నలరెడు దక్షిణకైలాస మన నొప్పు,కాళహస్తి । చూరరాదు
మన కెప్డు,శూలి వైభవమున నర్ధయోజనమిత, మైన యట్టి । పుండ
రీకపురాఖ్య,పుణ్యస్థలంబును మనము ప్రవేశింపఁ,జనదు మఱియుఁ । హా
లాస్యమను క్షేత్ర,మద్భుతం బందు రెండామడ మూలలిం, గాలయం
బు॥ (గీ) పరఁగు నర్ధాని సోమసుం,దరుని యాజ్ఞ । మెయిని బోర రా
దు మహి నెల్ల,మృడుని లింగ । ములకుఁ జుట్టును నొక క్రోశ, మ
ను దొలంగి । మనము తిరుగంగ వలయు య, మ్ముని పనుపున॥౪౦॥
(వ) అని॥ (గీ) క్షేత్రమహిమను సమవర్తి,కింకరు లటు । పల్కు
చుండఁ గులోత్తుంగ, వసుమతీశుఁ । డును ద్విజుండును విని మోద,
మును వహించి । కరము కరమునఁ జేర్చి య, చ్చెరువుతోడ॥౪౧॥
(వ) ఉండుసమయంబున॥ (ఉ) భేరులు పెండ్లికాలమునఁ, బెల్లుగ
మ్రోయఁగ నొక్క పెట్ట నా । చేరువ నున్న యావొకటి,శీఘ్రము గ
ట్టిన మేకు నూడ్చుచుక । భీరుతఁ బాఱి కొమ్ములను, బెండ్లికుమారు
నిఁ జీఱె నంత నే । చేరె యమాలయం బతఁడు , చిత్రము గాఁ దల
పించి రెల్లరుక ॥ ౪౨ ॥ (క) యమభటు లప్పు డదృశ్యు। లవ్వ
ఘుఁ జెందినఁ జూచి విస్మి , తమనోంబుజులై । ప్రమదమున ద్వి
జుఁడు నృపతియుఁ । దమ నిలయంబులకుఁ జనిరి, తత్సమయమునక॥
౪౩॥ (క) అరజని గడపి భూపతి । సూరుం డుదయించిన పుడు,
సుందరనాథుం । డారాతిరి జరిగించిన.। సారపు కార్యములు గాగ

పె, సచివుల కెల్లను॥ ౪౪ ॥ (సీ) విని యెల్ల మంత్రులు, విభుఁగు
లోత్తుంగునిఁ గని హరభక్తుల్లం, దనఘ నీవె । ఘనుఁడవు నీతండ్రి, కై
మహాద్భుతమగు నర్తనంబు భవుం డొ, నర్చె నెలమిఁ । గృపఁజూ
పెఁ గద నీకు, నిపుడు హాలాస్యేశుఁ డనిన వారికి విభుం, డనియె మఱ
ల । సుందరేశ్వరుని చేఁ, డిందెనా తప్పెల్ల న్నాశ్రయఫలము నా, క
బ్బె నేడు॥ (గీ) ధన్యుఁడ నఁటంచు మంత్రిస, త్తములఁగూడి । సంతసం
బున నచ్చెర, సాల కడకు । వచ్చి బంధనము లెడల్చి, వ్యాధు విడిచి ।
యవనిపతి వానిఁ గిరిచి యి, ట్లనియెఁ బేర్మి॥ ౪౫ ॥ (చ) తెలి
యమి నిన్ను నొంచితిమి, దీని క్షమింపుమి యంచుఁ బల్కి యుక్। వలసి
న ద్రవ్యదానముల, వానిఁ బ్రహర్షితుఁ జేసి పంచి య । వ్వలద్విజ
మౌళి కెంతయు వి, వాహనిమిత్తము విత్త మిచ్చి యా । సలలిత
పాండ్యదేశపతి, చయ్యన నంపెను వానిఁ బ్రీతిమై॥ ౪౬ ॥ (చ) అ
తఁడును బెండ్లి యాడి తన, యాత్మజుతో సుఖ ముండె నంత నా। క్షి
తిపతి ప్రీతచిత్తుఁడయి, శీఘ్రమ రాష్యసదస్సుఁ జొచ్చి యా । నతి
హరతాండవమ్మున కొ, నర్చె యమూల్యవిచిత్రరత్న సం । యుతమ
కుటాదిభూషణము, లోజ సమర్పణ సేసి వెండియున్॥ ౪౭ ॥ (గీ)
జగదనుగ్రహమునకయి, శంభుఁ డెత్తి । నట్టి దక్షిణ పదమున,
కతివిచిత్ర । రత్నచిత్రితమగు నూపు, రమును రమ్య । వల యమును
గేలుపటమును, వరుస నొసఁగి॥ ౪౮ ॥ (గీ) తొడరు నతిభక్తిమైఁగు
లో, త్తుంగుఁ డెల్ల । సంపదలు గల్గి పుత్రాది, సహితుఁ డగుచు । భో
గములఁ బొంది మధురాఖ్య, పురమునందుఁ । దడవు సుఖమున నుం
డె నో, తపసులార॥ ౪౯ ॥ (క) చదివిన విన్నం బురుషుల । కొదవ
వు మరణంబు భయము, నొగి శర్వుని యి । ర్వది యైదవ లీల యిది
యె । సదమలమతులై నహాని, చంద్రములారా॥ ౫౦ ॥

—(*) ఇరువదియాఱవలీల. (*)—

(సీ) జనకఘ్నుఁడగు బ్రాహ్మ, ణుని దోష మెడ్డాసఁ దూలిఁ
చె నీశుఁడా,లీల మీకుఁ । జెప్పెద వినుఁ డెల్ల,సిరుల నొప్పు నవంతి
యను నొకపురి గల,దందుఁ గలిమి । గల పాఱుఁ డుండెఁ జ,క్కని
కాంతతోఁ గూడనాతఁన్వి బాల్యమ్ము,నరిదె సుతునిఁ । గనియెనువాఁడు
ను,గాలక్రమంబున యౌవనవంతుఁడై, యాత్మజనని॥ (గీ) వలచి బ
ల్మిని సతతము,గలయుచుండె । బుద్ధిమంతుఁడు వెలఁదికిఁ, బోయను
లోప । ములిను వెలిపుచ్చఁ డను నీతి,మూల మెఱిఁగి । విస్మరించె
ను వానిని;గన్న తండ్రి॥ ౫౧ ॥ (చ) తనయుఁడు మంతనంబు నను,
దల్లి నొకప్పుడు పొందుచుండఁగాఁ । గనియెను దండ్రి పుత్రుఁ డది,
గాంచి యుదంచితకోపయుక్తుఁడై । జనకుని మస్తకంబు నిము, సం
బున గుద్దలిచేతఁ ద్రుంచె న । జ్జననియుఁ జంపఁ గూడ దని,చాలఁగ
నడ్డము వల్కుచుండఁగనే॥ ౫౨ ॥ (గీ) తల్లి వదనంబు గని విప్ర,
తనయుఁ డనియె । ధర్మ మెక్కడ స్నేహంబు,దయయుఁ దల్లి!దం
డ్రులును నెక్క డనొనపఁ, దగిన సేఁత । యెక్కడఁ జెలంగు జా
రుల, కెంచి చూడ॥ ౫౩ ॥ (క) అని పలికి భీతిమై శవ । మును
నడురేయిని దహించి, మునుకొని భవన । మ్మునఁ గల ధన మెల్లను
గై । కొని వెండియుఁ దల్లి దోడు,కొని యారాత్రిన్॥ ౫౪ ॥ (గీ)
అరిగె నాతఁ డగమ్యదే,శాంతరమున । కతనిఁ బ్రహరించి విత్తము,
నతని మాత । నపహరించిరి దొంగల,య్యారెపి ప్రుఁ । శోకటించిం
తింపఁ గను దైవ,మొకటి చేసె॥ ౫౫ ॥ (సీ) కౌపీనశేషుఁడుఁ,గడు
మలినాంబరకచుఁడయి యపుడు మ్మా,గణమునఁ జేరి । యాచించుచు
ను గొన్ని,యహము లట్టులఁ బుచ్చి తల్లితోఁగూడెను,ధనము లెల్ల! గో
ల్పోయి మదిఁ గనుం,గొని దైవగతి నెంచు చపు మడఁగంగ గం,గా

దతీర్థ । ములలోన మున్గఁగాఁ, దలఁచి పాపాత్ముఁడు పోయెదు
నత్తఱిఁ,బాదలి బ్రహ్మ॥ (గీ) హత్య వెనువెంటఁ దవిలిన, నతఁడువె
నక । వచ్చు నది యెద్ది యని భీతి, వడసి చూచి । కొంచె మేని
యు నేమియుఁ, గాంచ కతఁడు । తీర్థసన్నిధిఁ జేర న, ద్దియును
జేరు॥ ౫౬ ॥ (మ) పిదపన్స్నానము సేయ కిట్లతఁడు పృథ్వి న్సం
చరింపంగ నా । మదవంతుం బితృఘాతిమాతృగమను,న్మన్నించిరక్షిం
పఁగా । సదయుం డై శివుఁ డెంచి యుండునవు డీ, చ్ఛావర్తియై
పోవుచుఁ । మధుర న్జొచ్చెఁ ద్వర న్స్వభాగ్యమహిమ,న్మందద్విజుం
డంతటన్॥ ౫౭ ॥ (వ) ఉమామహేశ్వరులు తద్భాగ్యవశంబున ని
షాదీనిషాదులై శృంగారరసతత్పరు లగుచు గోపురద్వారంబున నుం
డి తమలోఁ దామిట్లనిరి దుర్మతియగు నలరువిప్రునికి బలిమి యెక్క
డు మదనాతురుండగు వాఁడు నిజభార్యాసక్తుం డయ్యేనేని దోషి
గాఁడు పరదారాసక్తుం డయ్యేనేని నిస్సంశయంబుగ దోషి యగు
మారుండు సంసారమూలం బగుటను మనకునప్రియుం డయ్యెఁ గా
వున నిట్టి దుష్టుఁడగు మదను నిందించు నది యనియిద్దఱు వచింపు
చుండ సావిత్రుం డరుదెంచుటయు వానింగాంచి తద్వృత్తాంతం బె
ఱింగి వీఁడు నింద్యుం డని తలంచియు ననాథుండు నజ్ఞానుండు నభా
గ్యుండు నగుటవలన వానిపైఁ గరుణించి సోమసుందరుం డిట్లు వ
క్కాణించె ॥ (శా) ప్రాయశ్చిత్తము త్వత్కృతాఘమునకో,
పాపీ విచారింపఁగా । నీయుర్విస్థలి లేదు దృష్టిపథగుం, డీవాట
చేతం గృప । న్నేయోజించి వచింతు నొండు వినుమా, నిక్కంబు
గా దానము । ల్సేయంగాఁ బని లేదు బీద వగుటం,జింతింప విప్రా
ధమా॥ ౫౮ ॥ (సీ) నీవు ప్రత్యహమును,నీరంబు గఱికయు గోవుల
కొసఁగుము,కోరి శివునకత్యంతభక్తితో,నంగప్రదక్షిణమాచరింపుము

నిత్య, మతని భక్త। జనులకు శుశ్రూష, చాలఁగఁ జేయుము
శంకరు నభిషేక,జలముచేత। మూడుపూఁటలుస్నాన, మొనరించేయు
చు నొకపూఁట భిక్షాన్న, మొగి భుజించి॥ (గీ) మనుము విజితేంద్రి
యుఁడవై, మహిని మూఁడ। యిట్లు మాసత్రయ మొనర్ప, నీవు
పాప। ములను బాసెద వని దయఁ, బలుకు శివుని। భక్తవత్సలుఁ
గనుఁగొని, భావమందు॥ ౫౯ ॥ (గీ) భక్తివహియించి లౌకిక,వై
దికస్త। వముల నుతియించి యాశ్చర్య, వతియయి తనుఁ। గౌ
రి చూచుచు మన్న యా,గౌరి నీశుఁ। డరసి యిట్లని పల్కెను, సర
సఫణితి॥ ౬౦ ॥ (ఉ) విద్యయు బుద్ధియుం గలవి, వేకిని బ్రోచుటక
ష్ట మానెనే। ప్రొద్దున నైన ధర్మమును, బూని యొనర్పఁగ లే
ని యట్టిపె। న్మొద్దును బ్రోచుటే మనకు, ముద్దియరో కడుఁ జిత్ర
మాటచే। నిద్దరి నున్న యున్నరుప, యుం గృప యుంచితి నేఁడు పా
ర్వతీ॥ ౬౧ ॥ (గీ) అని కతిపయోక్తు లిట్లాడు, కొనుచుఁ బార్వ। తీ
శు లొండొరు లప్పుడ, దృశ్యులైరి। శివుఁడు పల్కిన చొప్పునఁ,
జేసి వెనుక। బ్రహ్మహత్య నతండును, బాపికొనియె॥ ౬౨ ॥ (క)
ఇది విన్న యెల్లయఘముల। వదలించియు నెల్ల సిరుల, వారి కొ
సఁగు ని। ర్వది యారవ లీల మహా। ముదమునఁ జెప్పితిని దీని,
మునివరులారా॥ ౬౩ ॥

—(*) ఇరువదియేడవలీల. (*)—

(సీ) చిత్రయుద్ధమ్మున, శ్రీకంఠుఁ డొకశూరు నేలీలఁ దునిమె
నా, లీల వినిన। నాపన్నివారక, మగుఁ గానఁ దెల్పెద, మును మధు
రాపుర, మున వసించి। యుండె నాయుధ శిక్ష, కుం డొక్కరుఁడు
వాఁడు భటులకు నొక జాము, ప్రతిదినంబు। శిక్షఁ జెప్పుచు వెన్క,
శివునికి వలగొని మ్రొక్కి సన్నుతుల చే, ముదితుఁ జేయు॥ (గీ) వుం

డేఁ గావున నాతని, యొద్ద భటులు । గలచి పలువురు సంతోష, కలి
తు లగుచు । శక్తికొలఁది దక్షిణల నొ, జ్జకు నొసంగి । యవలఁ ద
మతమ వృత్తుల, కరిగి రపుడు ॥ ౬౪ ॥ (గీ) శిష్యుఁ డొక్కఁ డఘా
త్ముఁడు, సిద్ధనాముఁ । డతని దగ్గఱి యసిధేను, వాది గల్గు । విద్య
లను వేఁడ గురుఁ డన, వద్యుఁ డొంటఁ । గఱపె వానికి నన్నిటఁ, గ
రుణతోడ॥ ౬౫ ॥ (క) వాఁడ పుడు పూర్ణవిద్య గ । లాఁ డౌ
టుం జేసి నిరభి, లాషుం డగుచుం । దోడనె గరిడీ గట్టియు । వీడ
క పెక్కండ్ర కస్త్ర, విద్యలఁ గఱపెన్ ॥ ౬౬ ॥ (క) ఇది చూచి
మది సహింపక । మొదలిటి శిష్యజను లెల్ల, మొత్తములగుచు । న్వి
దితముగ గురున కంతయుఁ । గొదవ లేకను చెప్పి రిట్లు , కోపముగ
లుగన్॥ ౬౭ ॥ (క) ఆసిద్ధుఁ డొక్క గరిడీఁ । జేసికొని త్వదీయ
ఖురళిఁ, జేరిన భటుల । న్నీసచ్ఛిష్యులఁ బల్వుర । వాసిగ రావించె
నటకు, వాఁడు మహాత్మా॥ ౬౮ ॥ (వ) అనుటయు నాచార్యుం డా
కర్ణించి గుణవంతుఁ డగుటచే నిర్వికారుండుగ నుండె నంత నా కప
ట భటుండు దినదినంబు నాచార్యమందిరంబున కేగుదెంచి యతని స
తిఁ గాంచి నాతోనీకు నక్కఱ యున్నదా లేదా యని మన్మథాధీన
మానసుం డగుచు వేఁడుచుండె నామెయీని భావం బెఱుంగక నాకుఁ
దెలియ దని ప్రతిభాషించుచుండె నిట్లు కతిపయదినంబు లరుగ నాభ
టాధముం డొక్కనాఁడు మంతనంబున నామె పయిం బడి పట్టుకొని
న॥ (ఉ) ఆసతి యాదురాత్మకుని, నప్పుడు నిర్దయ యాచు ధిక్కృ
తుం । జేసి యదల్చి మందిరముఁ, జేరి యవజ్ఞయు వంచనంబును ।
న్వీసమునైన సజ్జనులు , వెల్వఱుప న్మది సెంచ రంచుఁ దా । నాసు
మనస్క మెంచి కొని, యాపనిఁ దెల్పక యుండె భర్తకున్॥ ౬౯॥
(క) హాలాస్యనాయకుఁడు భ । క్తాళీహితకరుఁడు గురుని, యాకృ

తి నంతం । దాలిచి సిద్ధుని విద్యా - శాలకుఁ జని యిట్టు లనియె, సంయములారా॥ ౨౦ ॥ (ఉ) నీ వుదయద్వయస్కుఁడవు, నేనతివృద్ధుఁడ నైన నిత్తఱి । న్నేవే దలిపఁ నిర్వైరముఁ, జేయుద మాలముఁ జండికామహా । దేవి జయంబు నెవ్వరికి, దిగ్గున నిచ్చునో చూత మి చ్చటన్। స్త్రీవయిత్తేని యుండు నర; సింహుఁడ వైతివ యేనిలెమ్మిఁకన్॥ ౨౧ ॥ (క) అనిన విని యాదురాత్ముఁడు। కనలి సమీపమున నున్న, కత్తియుఁ గేడెం । బును దాల్చి గురునితోడం । గినుకం బోరాడఁ బూనెఁ, గృత్రిమబుద్ధిన్॥ ౨౨ ॥ (సీ) గురుని వేషంబును, ధరియించియును భక్తవత్సలుఁడగు సుమా, వరుఁడుఁడాలు । తరవారియును బూని, తా బహుశిష్యుల నితరజనంబుల, నెలమిఁగూడి। విశ్రుల దేశముఁ జేరి, విధ్యుక్తముగ శక్తిఁ బూజించి నిజచిత్ర, భూరివిక్ర । మముఁ జూపి సిద్ధు నా, గమనపర్యంతంబు కాలంబు నచ్చటఁ, గడపుచుండె॥ (గీ) సిద్ధుఁ డప్పుడె స్నానంబు, సేసి కుడిచి । కడునలంకృతదేహుఁడై, ఖడ్గఖేట । కములు దాలిచి దుమ్మదా, క్రాంతుఁడగుచు । గృహము వెలువడి గురు దరి, కేగుదెంచె॥ ౨౩ ॥ (సీ) ఒక దెబ్బచేతనే, యుక్కడంచెడు బల్మి గల సుందరేశుఁడు, గడు ముదమ్ము । జనుల కొనచుఁచు సవ్యాపసవ్యక్రమమ్ముగాఁ బెక్కువి, ధమ్ములెల్లఁ । జూపి వానిని జంపఁ, బూచి ముందుగ నొజ్జ వెలఁదినిగూడంగఁ, దలఁచి నట్టి । హృదయస్థలంబును, జెవరఁ గొట్టియు నామెఁ గరములఁ దాఁకంగఁ, గడఁగి నట్టి॥ (గీ) హస్తముల ననుచితవాక్కు, లాడి నట్టి । నాలుకను జీల్చి తన కర , వాలమునను । వాని తల దెగ సేయ నె, బాసఁటుంచు । జనము లెల్లను గనుఁగొని, వినుతిసే యు॥ ౨౪ ॥ (వ) తత్సమయంబున నచ్చటి వారందఱుఁ గాంచుచుఁ డ నయ్యాచార్యరూపధారియగు సుందరేశ్వరుం డదృశ్యుం డయ్యెనా

భటు లందఱు విస్మితులై గురుని మందిరంబునకుం జని గురుం డెక్క
డ నని రత్నశాలిని నడుగ నిప్పుడె సుందరేశ్వరునికి మ్రొక్కం జని
యె నని యామె వల్కుడు నిది యేమని వార లొండొరు లచ్చెరువడి
యచ్చట నాచార్యుని యింటి ముంగిట నుండఁగా నాచార్యుం డాసుం
దరనాథునికి మ్రొక్కి మందిరంబున కరుగుదెంచి జనంబులఁ గనుంగొ
ని మీరి చ్చటి కేల చనుదెంచితి రనవుడు మీవేషంబుదాల్చి యొకండు
మీవైరియగు సిద్ధునిం గూల్చి తిరోహితుం డయ్యె నని యెల్లవారు వ
ర్ణింప నయ్యది యాకర్ణించి కారణం బెఱుంగమిం జేసి యు
త్తరం బొసంగ కతండు మిన్నకుండె నాసమయంబున ॥ (క) పలికె
ను భార్య మగనితో । ఖలుఁడగు సిద్ధాహ్వయుండు, గడుసుఁదనము
నం । దలఁకక యొనరించిన య । త్యలఘుతరవినింద్యకృత్యం, బాస
మయమునన్॥ ౭౫ ॥ (క) వినియతఁ డాత్మీయనికే । తనము వెడ
లి సుందరేశ,ధామమ్మునకుం । జని భక్తిశ్రద్ధలు నె।మ్మనమునఁ గదు
రంగ మ్రొక్కి,మది నిశ్చలుఁడై॥ ౭౬ ॥ (వ) ఆగురుండు సుందరే
శు సన్నిధిని బద్ధాంజలిపుటుండై నిలుచుండి యిట్లు ప్రార్థించె॥ (క)
సుందరనాయక భక్తా । నందకరా సంతతంబు,నాచిత్తాబ్జం । బం
దు భవత్పద భక్తిం । బొందుపడం జేసి నన్నుఁ, బ్రోవుము కృప
చేన్ ॥ ౭౭ ॥ (క) దురితమ్ముల శత్రువులన్ । బోరిఁ బొరిహరి
యించి భుక్తి,ముక్తులఁ దోడ్తోఁ । బొరయించు నీపదాంబుజ।వరభ
క్తి నొసంగి కావ,వలయు నన్నున్॥ ౭౮ ॥ (క) వదలింపు మివు
డు తమముం । బొదలింపుము తెలివి నెపుడుఁ,బూరుషులకు నిం।పొ
దవెడు పదభక్తి నొసఁగి । ముదమున ననుఁ బ్రోవు మనిశ, మునుశశి
మౌళీ॥ ౭౯ ॥ (క) సాలోక్యాదిప్రాప్తికి । మూలంబై పుణ్యమొ
సఁగె,మూఁగిన యఘము । ల్దూలించు భక్తి నొసఁగుచుఁ । బాలిం

వుము నన్ను నెపుడు, పరమదయాబ్ధీ॥ ౮౦ ॥ (క) ధర్మార్థకా
మమోక్షము । లమరంగ నొసఁగంగఁ జాలి,యహరహములస । చ్ఛ
ర్మకరంబగు భక్తి సు। కర్మము గలుగంగఁ జేసి, కావుము నన్నున్॥
౮౧॥ (సీ) అని విన్నవించి మీ,నాక్షీశు సన్నిధి నస్త్రగురుండు తా,
నాత్మలోన । హర్షుని దయారస, మరసి క్రమ్మఱఁ బల్కె భగవానీ
యందున్న,భక్తినాకుఁ । గొంచెము నాయందు,గొప్పనీకును గృపత
లఁపఁగా స్వామిభృ,త్యతలు మనకు। వార్యులచే నిర్ణ, యంబు సేయంబ
డెఁగావున సంపూర్ణ,కరుణనన్ను॥(గీ)భక్తిలేశాంశయుతుఁబ్రోవు,ప
రమపురుష।భూరికరుణరసామృత, పూర్ణదేహ।త్వత్కృపావీక్షణము
నమ,ద్వంశభవుల। నెల్ల నీపవనాలయ, యేలు మెపుడు॥ ౮౨ ॥ (గీ)
అని శరగురుండు వేఁడి పం,చాక్షరమను । జపము శతవారము లొ
నర్చి, సదనమునకుఁ । జనఁ దలంచిన తఱి వాని, సన్నిధికిని । ఘ
నకులోత్తుంగనృపతిల, కంబు వచ్చి॥ ౮౩ ॥ (మ) జను లావాత్మ
వచింపఁగా విని గజ, స్కంధంబుపైఁ బ్రీతి నా । తని నెక్కించి శి
వుం బలె న్గొలిచి ర, త్నస్యూతభూషాదులు । న్ధనము ల్గ్రామము
లాసభార్యునకు మో, దం బొప్పఁగా నిచ్చి తాఁ । జనియె న్స్వం
డ్యవిభుండు గేహమునకు, న్సంతుష్టుఁడై యంతటన్॥ ౮౩ ॥ఆయుధ
విద్యానిపుణుఁడు । జాయాసంయుక్తుఁ డగుచు, స్వనిలయమునకు ।
న్బోయి మనెను జిరకాలము । శ్రీయుతుఁడై మహిని విబుధ, శేఖరు
లారా॥ ౮౪ ॥ (క) ఇది భక్తి గల్గి యొకపరి । చదివిన విన్నను
సమస్త,సౌభాగ్యముల । న్బొదలిచి వెతల నడఁచు ని । ర్వదియేడవ
లీల మౌని, వల్లభులారా॥ ౮౫ ॥

—(*) ఇరువదియెన్మిదవలీల. (*)—

(సీ) పర్వతమును బోలి,పైవచ్చు సర్పంబు నేలీలచే వధి,యిం

చె హరుఁడు । దాని సేవచియింతుఁ, దాపసులార కులోత్తుంగుఁడు
శివసా, యుజ్యమొంది । నంత ననంతగు, ణాఢ్యుఁడౌ పాండ్యుంమ
హానాథఘనభక్తిమంతుఁ డు జగ । దాహ్లాదకరుఁడు ద,యాపూర్ణుఁ
డిందిరాకల్పితధ్వజుఁడు సా, గరము దనుకఁ॥ (గీ) గలిగి యున్నట్టిపు
డమిఁ బ్ర, ఖ్యాతి మీఱ । నీతిఁ దప్పక పాలించె , నాతఁ డపుడు ।
బౌద్ధు లొండొరులను జేరి, పాండ్యవిభునిఁ । గూర్చి చింతించిరిట్ల
వి, క్రూరమతిని ॥ ౪౬ ॥ (వ). ఈయనంతగుణపాండ్యుండు శంభు
భక్తిపరాయణుండును భస్మరుద్రాక్షసంపన్నుండును శ్రీమత్పంచాక్షరీ
మంత్రప్రియుండును శివలింగపూజారతుండును శివభక్తార్చకుండును
నై వర్తించుచున్నవాఁడు తత్ప్రజనంబు లెల్ల నిట్లె యాచరింపుచు
న్నవారు మనమతస్థు లందఱు సేగి నొంది రిఁక నేమి సేయుద మని
చింతించి యభిచారకర్మంబులతనిం గూర్చి చేయ నిశ్చయించిమంత్రు
లు వివిధఘోరమంత్రవాదముల నొనర్చిరి మఱియుఁ గొందఱు ము
ఖ్యులొకచో హోమకుండంబుఁ గల్పించి వారితోడం గూడి తమతమ
యనేకమంత్రమ్ములచే హోమంబు సేసి రిట్లు బహుకాలం బరుగుడుఁ
గొఱవులం బోలు కన్నులను వెడందయగు ముఖకందరంబును భయం
కరములగు కోఱలును బొడవైన యొడలును బ్రఖరంబులగు భుజశిఖరం
బులును నెరియు నగ్గులం బోలి పైకెగురు వెండ్రుకలును బెను గడుపు
నుం గలిగి కుపితదర్వీకరేక్షణుండును లోకభీకరుండు నగు రక్కసుం
డొక్కరుండు తదగ్నికుండోత్థితుండై బౌద్ధులంగాంచి యిట్లనియె ॥
(క) ఘనజాతరాగ్ని మండుచుఁ । దనువును దహియించు నెట్లు,తా
ళుదు నన్నే । పనికిం బిలిచితి రిప్పుడు । ఘనిచినఁ జేయుదును దా
ని, వేగమె యనినన్॥ ౪౭ ॥ (వ) తద్వచనం బాకర్ణించి సగ్నులు
హర్షితస్వాంతులై యిట్లనిరి॥ (చ) అసురగిరిస్వరూపఘణి, వై మ

ధురాపురిఁ జొచ్చి శంభుమా । నసముఁ గరంచి పాండ్యనర, నాథుఁ
డు మమ్మును నోంపఁ బూనె న । వ్వసుమతి నేలు వానిఁ బుర,వాసి
జనంబుల నెల్ల నెంతయు । న్విస మెసఁగంగఁ గ్రక్కుచును,వేగను నా
శ మొనర్పు మా యనన్॥ ౮౮ ॥ (శా) ఆరక్తోగ్రమణియుగ్రదర్పమ
గు స, ర్పాకారముం దాల్చి నీ । హారాంశూపమజిహ్వికాద్వయము
న,ల్లాడించుచు న్ఘోరపూ । త్కారంబుం బొనరించుచు న్మధురకుం,దా
వచ్చె నద్దాని నా । పౌరుల్గాంచి భయంబుఁ జెంది తెలుపం, దాం
డ్యావనీభర్తక్తయున్॥౮౯॥(ఉ) డిగ్గున లేచి యప్పుడవు, డెప్పరముం
దొలఁగింపఁ బూని తా । నగ్గిరికల్పపన్నగము, నప్పుడ కన్గొని భీతి
యుక్తుఁడై । తగ్గి మనంబునందభవు,ధ్యాన మొనర్చి సమిచ్ఛ రాశి
తో । నిగ్గగు బాణ మేయుడును, నివ్వెఱ నందఁగఁ బాము బాణ
మున్॥ ౯౦ ॥ (క) నమలి పిదపనయ్యుడయనిఁ । గమియఁ దొడఁ
గ మగుడ నాశు,గముల నసంఖ్యా । కములఁ బఱపి శక్తుండ । య్యు
మహీవల్లభుఁడు చూచు , చూరక యుండెన్ ॥ ౯౧ ॥ (క) శర
భిన్నశరీరంబగు । చురగము వెడలంగఁ గ్రక్కె, నురువడి విషముక్ ।
గర మది మధురాపురిపై । వరతటినీరూపముగను , బాఱుచు నుం
డెన్॥ ౯౨ ॥ (శా) ఆకాలంబునఁ దప్తులై జనులు మూ,ర్ఛాక్రాం
తులై వారు హా । హాకారం బొనరింపుచు న్శివనికా, య్యాంబుం బ్ర
వేశించి యా । భూకాంతాదులు వేఁడి రప్డువిషసం, భూతాపదన్మా
ప్పఁగా । లోకత్రాణరతున్నిరంతరకృపా, లోఁడు న్మహాదేవునిన్ ॥
౯౩॥ (ధ్రువకోకిలవృత్తము) కరుణ గల్గిన సుందరేశ్వర, కాలకూట
విషాపహా । పురవిభేదక, పుష్పబాణారి, పూజహార్దన పూజితా ।
హార కదంబవనాధిపా యమ్మ,తాంశుయుక్తజటాధరా । శరణుఁ
జొచ్చిన మమ్ముఁ బ్రోవు విషప్రపీడితులం గృపన్ ॥ (ధ్రువకోకిలవృ

త్తము) పరమపూరుష భక్తవత్సల, భామినీమయవామభా । గరుచి
రాంగ తటాతకాపతి, కాలకాల చిరంతనా । సురలనందఱఁ దొల్లి
ప్రోచిన, చాప్పున న్నముఁ బ్రోవుమా । శరణుఁ బొందిన వారి సర్వ
వి,షప్రపీడితులం గృపన్॥ ౯౫ ॥ (శా) కల్యాణాద్రిధనుర్ధరా ప్రి
విలస,త్కర్పూర రసత్సుందరా । కల్యాణప్రద దేవ దేవ వినుతా, క
ర్పూరవేదీశ్వరా । కల్యాణావర సుందరేశ గిరిజా, కర్పూరకోద్య
త్పురా । కల్యాణంబు నొసంగు మాకును భుజం,గక్ష్వేళముం బాపు
చున్॥ ౯౬ ॥ (శా) జీవన్ముక్తిపురీశ మానసనివా,స్శ్రీనేఁడుభూలో
కమున్ । జీవంజేయఁ దొడంగు నీయురగరా, జక్రూరదంష్ట్రాగ్ర
పూ । త్కారావిర్భూతవిషానలార్చులఁ గృపా,పాంగాంబుధారాళి
చేఁ । బోవం జేసి మహి న్భరింప వలెనో, భూతేశ శీఘ్రంబుగన్॥
౯౭॥ (క) అని యిట్లు నృపుఁడు మొదలగు । జనములు కొండాడి
మ్రొక్కి, శాంభవలింగం । బును గాంచి తొట్రుపాటును । బెనఁగొ
నఁగా నుండి రట్లు, భీముని యెదుటన్॥ ౯౮ ॥ (సీ) పార్థివునియు
జన,ప్రకరంబులయు వెతయును విషవాహిని,యును గనుఁగొని। గం
గామృతమయూఖ,కళలఁ దాల్చిన భగవంతుండు హాలాస్య, వల్లభుం
డు । సిద్ధస్వరూపియై, శివలింగమున నుండి యపుడె కనంబడి, నృపుని
జనులఁ । గలసి యాచిలువ డ, గ్గఱ కేగి మౌళీందుచంద్రికచే విష,
జ్వాల నడఁచి॥ (గీ) వారి నెల్లను నిగ్రహత, వ్యథులఁ జేసి । ప్రణతు
లై నట్టి మానవ,ప్రచయముల న । నంతగుణపాండ్యవిభుని ధ, యార
సార్ద్ర । దృష్టి నీక్షించి సిద్ధుఁడ,దృశ్యుఁ డయ్యె॥ ౯౯ ॥ (క)ఒక
యఁడు మును సత్వరముగ । విడిచిన బాణములచేత, విఱిగిన మేనం।
బడి మరణ మొందెఁ బొడవగు । పడగ గలుగు ఫణివిభుండ, పగతవి
షుండై॥ ౧౦౦ ॥ (క) స్మృతిఁ బొందిన ఫణి శైలా। యతకాయము

సుందరేశ్వ రాజ్ఞ వలనఁనీ । క్షితి నాగశైల మనఁగ వి । శ్రుతమ
య్యెను మహిమ గలిగి, శుభగుణులారా ॥ ౧౦౧ ॥ (క) హరుఁ డె
ప్పుడు దయఁజేనా । గరళాంబువు మధురముగను, గావించి పురిస్ఫ
రియించెనొ యది మొదలుగ । ధర నది మధుర యనఁ బఱఁగెఁ, దా
పసులారా॥ ౧౦౨ ॥ (క) పురసీమానికటంబునఁ । బరఁగెడు త
త్క్షేత్ర మపుడు, పలుకం బడెనా । యురగాహ్వయమ్మున వసుం ।
ధరలో హాలాస్య మనుచుఁ, దగఁ గొందఱచేఁ॥ ౧౦౩ ॥ (గీ) జ
నులతోడ రాజు, ఘనుఁడగు సిద్ధుండు । చేసి నట్టి యరిది, సేఁత ల
రసి । యబ్బురంబు మిగుల, నాత్మలోఁ దలఁచుచుఁ । బరమసమ్మ
దంబుఁ, బొరయుచుండె॥ ౧౦౪ ॥ (క) మదనాంతకలీలలలో ।
నిది యిరువదియెనిమిదవది, యీలీల వర । ప్రదమును శ్రోతవ్యంబును ।
గద శిష్టుల కాత్మతుష్టి, కై పుష్టికినై ॥౧౦౫॥

—(*) ఇరువదితొమ్మిదవలీల. (*)—

(సీ) ఏలీలచే సుంద, రేశుండు పశుపర్వతమ్మును వృషభాచ,
లమ్ముఁ జేసె । నర్దాని వచియింతు, నహినాయక విభీషణాకారప
న్నగ, మడఁగి చనుడు । బౌద్ధాదు లత్యంత, భయయుక్తులై వెంటఁ
గలసి క్రమ్మఱ నొక్క, కడస్థ జేరి । యిట్లని చింతించి, రిప్పుడు మ
నమంత్రబలమునఁ బుట్టిన, ఫణివరంబు॥ (గీ) పాండ్యరాజప్రయుక్తో
రు, భల్లఘాత । కుపితమై క్రక్కె విషమును, గువలయాంత । కము
గ చానిని మధురంబు, గానొనర్చి । యలరుచున్నాఁడు సుఖమున,
నవనీవిభుఁడు॥ ౧౦౬ ॥ (వ) మంత్రవిత్తములమగు మనచే బహుకా
లమ్ము సేయంబడిన ప్రయత్న మొక్కనిచే నిముసంబున విఫలితంబయ్యె
నింతకంటె మన మేమి సేయంగల మని విచారించి క్రమ్మర నవధ్యయ
గు ధేనువును సృజియింపం దొడంగి విధ్యుక్తంబుగ నగ్నికుండం బొన

చిరా హోమపురస్సరాభిచారకర్మంబులు చేయుచుండ॥ (క) అన
ఘ్నాల్లోజ్వలించిన । గోవేషధరాసురుండు , కుధరోన్నతుండై । చే
వో దలిర్పంగ సిలిచిన । సాంవిప్రాదులను గాంచి, యతికుతుకమునన్॥
౧౦౭ ॥ (వ) నీ వతివేగంబునం జని పౌరజనసహితంబుగం బాండ్య
నింబరిమార్పుమని పంచిన॥ (సీ) వాండియా కొనగొమ్ము, లాడిం
చి యాడించి కడు వారిధరములం , గదలం జేసి । గట్టులం జెట్టుల
గిట్టల చేతను బొడిపొడి చేసి యా , పొడిని దనదు । నిట్టూర్పు
గాలిచే, నిఖి దవ్వునందును బడునట్లు సేసియుం, బర్వతములం । బె
కలించి బల్మిమైం, బెనుగొనగొమ్ముల దూరదేశమ్మునం, ద్రోచి వాని॥
(గీ) క్రిందం బడినట్టి జనములు, గీటడంగు । నల్లొనచుం చు నాపర్వ,
తాకృతియగు । ధేను వేతెంచె మధురాప , తిప్రముఖ్యు । లైన జ
నములం గూలుప, నటకు వడిని॥ ౧౦౮॥ (వ) అంత॥ (ఉ) పౌ
రులు గ్రామవాసులును, బబ్బిన యబ్రముతోడం గాంచి యా । ఘో
రపు ధేనుకృత్యమును, గొబ్బునం బాండ్యవసుంధరేశుతో । వారలు
చెప్పంగాను విని, వందురి లో భయ మంది శంకరా । గారముం జేరి
మొక్కి కల, కంఠుని సంస్తుతిం జేసె నిట్టులన్॥ ౧౦౯ ॥ (మ) క
రుణాపూర్ణకటాక్షవీక్షణ జగ, త్కర్తా శివా సోమసుం । దరనా
థా శరణాగతాఖిలమహా, దారిద్ర్యవిచ్ఛేదకా । సరసీజాతవిరోధి
భూషణ మహేశా, శుభ్రాంశువాహా జగద్భరణార్థంబుహాలాహలా
దులను మాన్ప న్లేవె మున్ని వాగిన్॥౧౧౦॥(గీ) వెండియునునంధకాసు
రు,దండధరునిం।బురములను బంచబాణునిం, బూర్వమందుం। గడంగి మ
డిపితీవిలోక, ములను బ్రోవ । నటుల నిప్పుడు మా మొఱ,యాలకించి॥
౧౧౧ ॥ (క) గిరిం బోలి వచ్చు ధేనువుం। బరిమారిచి ప్రోవవయ్య ,
పరమేశ హరా । పేరు లెవ్వగు నీకం బెను । హరియింపంగ లేరు

దీని, నసుచుఁ బొగడుదుర్॥ ౧౧౨ ॥ (చ) హరుఁ డొనరించె నా
శ్చర్యపని, యప్డు జనానిశ సేవ్యముం బురం । దరముఖ నిజరాచిర
తప, దంబును నైతన దేవళంబు ముం । దర నెలకొన్న నందిఁ గని,
నాగవిభూషణుఁ డోరి వచ్చు భీ । కరతరగోవు తేజము వి, ఘాత
ము సేయు మఁటంచుఁ బంపినన్॥ ౧౧౩ ॥ (సీ) అదియు సుందర
నాథు, సానతి ముదమున నెంచుచుఁ బొడవున, నెసఁగి వెల్లఁ । దన
మున వెండి కొం, డను బోలి యెంతయు వింత చక్కఁదనమ్ము, వెల
యు వేష ౧ మును దాల్చి నిమసము, నను వినువీధిని జెనకుచు మన్మ
థా, తుణాని విధమున । గర్జించు చాగోవు, కడ కేగి ఘుటురసుని
లుచుండె నాఁబోతు, చెలువు మీఱ॥ (గీ) దాని నాయావు గనుఁగొ
ని, దర్పకార్త । యగుచు నెంతయు మోహించి, యపుడు వృషభ।
రాజసన్నిధికిని సత్వ, రమున వచ్చి । యుద్ధతిఁ దొరంగి తా నూర,
కుండె నచట॥ ౧౧౪ ॥ (వ) అంత ॥ (సీ) హరకరాంబుజకృత,
న్యాసపావనితపృష్ఠకమును గింకిణీ, జాలమాలి । కాలంకృతబృహద్గ,
ళాంతరమును సితాద్రీంద్రోరుశృంగస, దృక్కకుదము । నందీశ హ
స్తసన్నద్ధసన్నాహతుమస్వరూపమును గా, మప్రదమును । వీతరా
గాదివి, వేకిప్రణతమును దాహాంగమును జగ, ద్రక్షణపర॥ (గీ) ము
ను విమలరూపమును శుభ, తనువునైన । వృషభమును గాంచి యా
యావు, విడిచె వీర్య । మవనిఁ బడె దాన నయ్యది, యపగతస్వ ।
శక్తియు నిమీలితద్విలో, చనయు నగుచు॥ ౧౧౫ ॥ (వ) అంత ॥
(క) క్రూరులు బౌద్ధులు పాఱిరి । చేరె జముని ప్రోలి కావు, శి
తిఁ దత్తనువ । యయ్యెఁ బశుపర్వత మ్మను । పేరఁ బరఁగె నా
దు మొదలు, విశ్రుత మగుచున్॥ ౧౧౬ ॥ (గీ) తనదు చేసిన కృ
త్యంబు, వినుతి కెక్కఁ । బరమహాలాస్య మందిరో, త్తరతలంబు ।

నొందఁగ వృషభాచలంబుగా, నధికమహిమ । వృషభమును జేసె నాసుం
ద, రేశ్వరుండు ॥ ౧౧౭ ॥ (క) తనదు పెనురూపు నచ్చట । నుని
చి యసదు మేనితోడ, నొయ్యన వృషము । న్ఘనుదెంచి యుండె నా
సో । మ్ముని యెదురం బూర్వరీతి, మునివరులారా॥ ౧౧౮ ॥ (క)
సుంధరతను విలసితవృష । భేందుని నాసీను సుంద, రేశు నెదురనిం।
పొంద వినుతించి మ్రొక్కియు । నందఱు నిజమందిరముల, కరిగిరి ప్రీ
తిని ॥ ౧౧౯ ॥ (క) ముక్కంటికి తాను జేసిన । యకార్యంబు
లనుచుఁ దెల్పి, యాదరము మెయిం । జక్కఁగ నంది గనుచుఁ దన। యు
క్కన సుఖ ముండె సుంద, రేశుం డంతట॥ ౧౨౦ ॥ (వ) అకా
లంబున రఘునాథుండును లక్ష్మణసమన్వితుండై హనుమంతువలన లం
కాపురస్థితఁగా సీతాదేవి నెఱింగి ససైన్యుం డగు సుగ్రీవుం గూడి వృ
షభాచలంబున కరుగుదెంచె నత్తఱి మలయగిరి నుండి శ్రీరామదిదృ
క్షుండనై వచ్చిన నావలన సోమసుందరమహాద్భుతప్రభావం బెఱింగి
కౌసలేయుండు హేమపద్మాకరమ్మున మజ్జనం బాడి భక్తియుక్తుం
డై మీనాక్షీదేవి నర్చించి వినుతించి నమస్కరించి యవ్వల సుందరే
శ్వరమహాలింగంబు నానావిధోపచారంబులం బూజించి నమస్కరించి
నిజాభీష్టసిద్ధికొఱకు నిట్లు ప్రార్థించె॥ (మ) కరుణావారిధి కాల
కూటవిలస, త్కంఠా కదంబాటవీ । శరణా శర్వ సమస్తమంగళక
రా, సర్వజ్ఞ శ్రీసోమసుం । దరనాథామధురాపురీశ్వర నమ, త్కా
మప్రదా కామసం । హర దేవేంద్రవిమానమధ్యగత మీ, నాక్షీమనో
నాయకా॥ ౧౨౧ ॥ (గీ) పుణ్యవంతంబులైనవి, పుడమిలోనఁ । గ
లవు నీక్షేత్రము లనేక, ములు మహేశ । వీని యన్నిటి యందును,
వృషభగమన । యీమహాద్భుతహాలాస్య, మెక్కు డరయ॥ ౧౨౨॥
(వ) నిఖిలలోకానుగ్రహంబు పొంటె నీచేసిన విమలకృత్యంబులు ప

ర్వతాకారంబులచే భవత్ప్రత్యక్షత్వవిశేషంబున నీక్షేత్రంబు నిండియు
న్నవి॥ (క) కను మాత్ర నెల్ల వ్యసనము । లను మానిచి జనులకు
సిరు,ల నొసంగు భవ । ఘ్నలింగమునకు సమములు । కనుపడ వెవ్వి
యును నిజ,గత్తులలోనన్॥ ౧౨౩ ॥ (క) ఉరుదోషమ్ముల దోలుచు
వరుస నఖిలసిద్ధు లొసఁగు,స్వర్ణాంబుజినీ । వరతీర్థమునకు మహి
లో।సరియగు తీర్థమ్ము లేదు,చక్కగ నరయన్॥ ౧౨౪ ॥ (ఉ) ఒ
క్కెడ క్షేత్రవైభవము,నొక్కెడ లింగవిశేష వైభవం । బొక్కెడఁ
దీర్థవైభవము; నొప్పెడి నిచ్చట మూడు గల్గుట న్నిక్కముగాను
నందఱకు,నిత్యము నిచ్చెడఁ గార్యసిద్ధి పెం । పెక్కఁగ మాకు నిట్టు
లవు,నిం దనుమానము లేదు చూడఁగన్॥౧౨౫॥ (శా) హాలాస్యేశ మ
దీయదుష్కరవు కృ,త్యం బెట్లు చేకూఱునో । యాలీలం బొనరింతు
వేగ నని హ,స్తాంభోజము ల్మోడ్చి తా । నాలోలింగముఁ జూచుచున్ర
ఘువరుం, డచ్చోట నుండంగ నా । ఫాలాక్షప్రభు వాణి యప్పుడొద
వెం,బ్రహ్లాదముం దార్చుచున్॥ ౧౨౬ ॥ (సీ) ఓమహారఘువీర, యోమ
హారాజేంద్ర సేనాన్వితుండవై,చెల్లఁగ నీవు । నాలింగమున కగ్ని,మూ
లం గడలి కట్టి లంకకు నేగి వృ, ల స్త్ర్యజాది । సకలరాక్షసులను ;
జంపి యారాజ్యంబు సద్భక్తుఁడగు విభీ,షణున కిచ్చి । పరమపాతి
వ్రత్య, పరతంత్రమతియగు సీతామహాదేవి,జెఱ వదలిచి॥ (గీ) సర
గఁ దోడ్కొని సాకేత, పురముఁ జేరి । సిరుల జక్కల దొరకును,
సరియయి చిర । కాల మవనిని నీతిమై,నేలిమఱలఁ । బరమపదమం
దు మను శివు, పలుకు వినుచు॥ ౧౨౭ ॥ (గీ) కొంగు ముడి వేసికొ
ని రఘు,పుంగవుండు । రవిజసహజులతోఁ గూడి,శివుఁడు పల్కి।నట్లొ
చని సాగరంబున,గట్లచేత । నిసుకచేతను సేతువు , నెసఁగఁ గట్టి॥
౧౨౮॥ (క) చని లంక నున్న దశముఖు । ననుజాత్మజయుతునిఁ జం

పె, యారాజ్యంబున్ । ఘనుఁడగు విభీషణునకు నెమ్మన మలర నొసంగి
పిదప, మహీజాన్వితుఁడై॥ ౧౨౯ ॥ (మ) శివలింగంబుఁ బ్రతిష్ఠఁ జే
సెఁ బరఁగన్, శ్రీరామనాథాఖ్యము । న్భవబంధంబులఁబాసి మత్స్యా
నయనా, ప్రాణేశు సేవించి శ్రీ । భవనం బౌతనవీటికేగి ధరణిం,
బాలించి పెక్కేండ్లు వై । భవము ల్గాంచి యతం డనంతరమునం,
బ్రాపించె వైకుంఠమున్॥ ౧౩౦ ॥ (క) ఆకాలవార్తలి ట్టులు। మీ
కేను బ్రసంగవశత, మెచ్చఁ బలికితిన్ । జేకొని రామాయణకథ। లో
కుల కలుషము లణంచు, లోలత వినినన్॥ ౧౩౧ ॥ (క) ఇరువదిత్రొ
మ్మిదవది యగు । హరు లీలను జెప్పితి నిది, యతిశీఘ్రముగా । హ
రియించుఁ బాపగణములఁ । బొరయించును లగ్గు వినెడు, పురుషుల
కెల్లన్॥ ౧౩౨ ॥

—(*) ముప్పదియవలీల. (*)—

(సీ) ఏలీలచే సుంద, రేశుండు పెన్దళమును బూపె దానిని, వి
నుఁడు మాను। లి ట్లనంతగుణార్ణవ, నీశ్వరుకాలంబు పోయిన వెన్కఁద,
త్పుత్రకుండు । కులభూషణుఁడు మేరు, కోదండుఁ గొల్చుచు హితసీ
తిచే రాజ్య, మేలుచుండ । సుంద రేశధ్యాన, మందు సక్తుండును దత్సే
వకుండునై, తనరి శూరుఁ॥ (గీ) డైన సుందరసామంతుఁ, డనఁగ నొ
క్క । భటవరుండుండె సేనాధి, పతిగ నపుడు । చెంచు జోదులఁ
బ్రోచెడు, చేది రాజు । పాండ్యపతితోడఁ గలహింప, వలె నటంచు॥
౧౩౩॥ (వ) ప్రయత్నించుచు నయ్యది పాండ్యరాజు విని దళంబులం
గూర్పఁ నాభటోత్తముని రావించి మంతనమ్మున నిట్లనియె॥ (మ) ఇల
లో బల్మియు సేనయుం గలుగు చే, దీశుం డుదంచచ్ఛమూ । కలి
తుండై మనదేశముం గలఁచ రాఁ, గానున్న వాఁ డంచు భృ । త్యుల
చే వింటిఁ దదర్థ మీవు సనినే, పొంపప్ప న్విచారించి చె । న్దళము

త్రేజము గల్గువానిని జయమ్మొనర్పం బెంతయుం గూర్పుమా॥౧౩౪॥
(చ) వలసిన యర్థరాశిం గొనుము, భాండగృహంబునకేగి యందు
దాఁ । బలికి యనుజ్ఞ యిచ్చి వెసఁ,బంపెను దద్భటవర్యుఁ బాండ్య
రా । ట్తిలకుఁడు వాఁడు నట్టులనె,దేవర సేసెద నంచుఁ బల్కి సా,
గిలపడి మ్రొక్కి యేగె నృప, కృత్యపరాయణచిత్తుఁడై వడిన్॥౧౩౫॥
(గీ) వాని వేగగమన, మానరపతి గని । యపుడు మోద మంది,
నాభటుఁడును । బోయి రాజు నాజ్ఞ,బొక్కసమం దున్న । ద్రవ్య
మెల్లఁ గొని యయ్యుదంచితముగ॥ ౧౩౬ ॥ (చ) రథ్యమున సౌమ్యుఁ
గొంచు సమ,రంపుచమూతతిఁ గూర్చిఁ బోయెద । న్జయ ఘుగునం
చుఁ బల్కి పేలు,చన్నృపమంత్రులచేతమానితుం । డయి యలసుం
దరేశనిల,యమ్మునకుం జని సాఁగి మ్రొక్కియు । న్భయమునుదోఁప
నిట్లతఁడు,ప్రార్థనసేసెను సోమసుందరున్॥ ౧౩౭ ॥ (శా) స్వా
మీ సుందరనాథ సర్వజగదీ,శా దేవ దేవేశ నేఁ । జే మోద్దుకశర
ణంబు నాకుఁ దలఁప,న్శ్రీకంఠ నీవే కదా । సోమా నీకును నీదుభ
క్తులకుఁ జే,నున్నట్టి సొమ్మిచ్చి యీ । భూమీశాదులఁ గెల్వఁబూ
నుత భవ, త్పూర్ణానుకంపాగతిన్॥ ౧౩౮ ॥ (క) నీవును బహు
విధసేనలఁ । గావించి నరేశ్వరునికిఁ,గనుపఱిచి యరిం । గావరము
డఁచుట మొదలగు । భూవరకృత్యము లొనర్పు, భూతేశహరా॥
౧౩౯॥ (క) అని విన్నవించి పలుమఱు । దనఫాలము నేల సోఁక ,
దండములిడుచున్ । ఘనపూజావిభవమ్ములమనసారఁగ సల్పిపోయి,
మఱి దనయింటన్॥ ౧౪౦ ॥ (క) అన్నము శివభక్తులకున్। మన్న
న మెయి మెసవఁ బెట్టి,మానుగ వారల్ । తిన్న వెనుక మిగిలినయా।
యన్నము సతిపావనమ్ము,నతఁడు భుజించెన్॥ ౧౪౧ ॥ (సీ) ఆమీఁ
ద సుందర,సామంతుఁడా ద్రవ్య మెల్లఁ గైకొని యొక్క,యెడను జేరి

శివభక్తులను విప్రశేఖరులను బిల్చి యజ్ఞార్థమును వివాహార్థము మఱి యుపనయనార్థమ్ము నుదుటదీనతో స్న్మాలనార్థమ్ము వారల, కమితము గను । ధన మిచ్చి ప్రతిదినమ్మును బయోదధిఘృతక్షౌద్రశర్కరలతో, సకలమైన॥ (గీ) పిండివంటలతోఁ గూడఁ బ్రీతి మీఱ । షడ్రసోపేత మన్నంబుఁ జాలఁ బెట్టి । శంభుభక్తుల నెల్లను, సంతతంబు । దన్పు చుండు నతం డత్యుదాత్తభక్తి॥ ౧౪౨ ॥ (వ) వెండియు నటఁ గోవెలలో గోపురమునందును బరివారాలయాదులందు నెయ్య దెయ్యది శిథిలంబై యుండె నయ్య దయ్యది గ్రొత్తదిగాఁ జేసె మఱియు నూరుగాళ్లును వేగాళ్లునుం గల మండపంబులును సర్వలక్షణలక్షితం బగు నరదంబు నొనర్చె భటాగ్రేసరుండు ధర్మార్థంబుగా ఈని పైకమ్ము నానాఁటి కధికమ్ముగా నూఱును వేయును బదివేలును వ్యయం బొనర్చుచు మంత్రుల యెదుర సేనాస్వీకరణార్థంబు కపటంబు మెయిని దేశాంతరమ్మున కతండు కతిపయభటులఁ బంపుచు నాకాపట్యమ్ము నొడయని యమాత్యు లెఱుంగని యట్లొనర్చుచు హాలాస్యనాథుని యందును దద్భక్తులయందుం గల భక్తిచేతను ధనంబులచే ముదం బొందె నిట్లాఱు మాసంబు లరుగుడు నెకసీఁడు వానిం బిల్చి యిప్పటి కీవెం దఱ భటులం గూర్చితి వనవుడు సోమసుందరుని ధ్యానించుచు దృఢమనస్కుండై సుందరసామంతుం డిట్లనియె॥ (క) మగఁటిమి గల సేనను నేఁ । దగఁ గూర్చితి నీపవిపిన ధాముఁడు ప్రేమం బిగురొత్త నాదు కార్యము । లగునట్టులు సేయు నిశ్చయంబుగ భూపా॥ ౧౪౩ ॥ (మ) అని పల్కె న్విని పాండ్యరాజని యెపాల లాస్యేశ దేవుండు భ । క్తనిధానంబయి యున్నవాఁ డెఱుఁగుదుం ద్వత్కార్యముం దీర్చు లే । దనుమానం బిట నీవు కూరిచిన సైన్యంబంతయుం బూపమా । యన వలే యని పోయె వాఁ డమదుస

లాస్యేశు సేవింపఁగన్ ॥ ౧౪౪ ॥ (క) కనకాబ్జిని నాచమనముఁ జే
నరిచి ముఖమందు భూతి,పుండ్రత్రితయ । మ్మును దీర్చి యాత్మ పతి
కీశునికిం బ్రణమిల్లి మిగుల,స్తుతి చేసి యనేన్ ॥ ౧౪౫ ॥ (శా) నీపా
దాంబుజ పూజచేత మతియు,న్నీభక్తసంఘార్చచే । భూపద్రవ్య
ము వెచ్చమయ్యె సకలం, బున్ దేవ తత్ప్రీక్తసే । నాపాథో ని
ధి: గూర్పఁ నించుక సువ,ర్ణంబు లేని లేదయ్యె నీ । వేపాటం గరు
ణారసం బూలుకఁ బృ,థ్వీశు న్ననుం బ్రోచెదో ॥ ౧౪౬ ॥ (వ) అ
వి భటాగ్రేసరుండు వచియింప వెంటనె మింట నుండి ముక్కంటి వచ
నంబు సువ్యక్తనాదంబుతో నిట్లుద్భవిల్లె ॥ (సీ) ధీమంత సుందర, సా
మంత సద్భక్తిరత్నాకరా నిభర, రతను బూను । వేగి నంతనె సే
ను,వివిధభూషణభూషితులను నానాయుధ,విలసితులను । నద్భుతా
కారుల,నధికసంఖ్యాకుల సుభటుల నృపతికిఁ, జూపి ప్రీతి । గావింతు
వారలఁ,గాంచి మీమేలిక యబ్బురమ్ము ముదమ్ము,నంది పిదప ॥ (గీ)
నంబరాదులతోడ స,ర్వాధిపత్య । మిచ్చెడిని నీ కనఁగ విని, యీశ్వ
రునకు । మ్రొక్కి కొండాడె ప్రీతుఁడై, యక్కథఁ దన । యింటికిం
జని భార్య కా,దంట దెలిపె ॥ ౧౪౭ ॥ (చ) సతియు మనోభయం
బుడిగి,చక్కఁగ నిట్లనె ధీరమానసా । ధృతి వహియించి యుండుమెను,
దీయక ధర్మము ధర్మిఁ బ్రోచు ని । శ్చిత మిది సుందరేశ్వరుఁడు,
చెచ్చెఱఁ దోడ్పడు నీకు నావుడు । నృతియును సత్యమే యనుచుఁ,
బ్రస్ఫుటసమ్మద ధైర్యవంతుఁడై ॥ ౧౪౮ ॥ (ఉ) దాసజనంబులం గ
లసి,తా భుజియించి తదీశమంత్రము । ల్భాసురమైన భక్తిని జ,పం
బొనరింపుచుఁ బ్రొద్దు వోక ముం । దే సకలేశునిం గొలిచి, యిష్ట
ము వేఁడి ముదంబుతోడఁ గై । సేసి గృహంబు వెల్వడినొఁ, జెచ్చె
రఁ గొందఱు బంట్లు వెంటరాన్ ॥ ౧౪౯ ॥ (క) మనముందు మీరా

ఘోషదంబగు । ఘనలింగమ్ముఁ దలఁచు చవని, కాంతుని నిలయ। మ్మును
గూర్చిరి మెల్ల మెల్లఁగఁ । జనుచుండెను రాజవీధి, సద్భటుఁ డంతన్॥
౧౫౦॥ (వ) ఇట్లరుగుచు॥ (క) సుందరసామంతుం డిఁక । ముందే
మగునో యఁటంచు, మొనసిన చింతన్ । గుందుచును మార్గమధ్య
ము । నం దుండఁ గదంబతరుగ్రహానవిధుఁ డంత్రన్॥ ౧౫౧ ॥ (సీ)
కారుణ్యమయమూర్తి, గాన నందీశముఖాఖిలప్రమథుల, నధికబలురఁ।
గుండోదరాదికో, ద్దండభూతమ్ముల వివిధగణమ్ముల, వేడ్కఁ బిల్చి। భ
క్తకార్యార్థమై పంపిన వారెల్ల సద్భటాకారము, ల్సరగఁ దాల్చి। వ
స్త్రమాల్యాంబర, వరభూషణమ్ముల ధరియించి యొక పెద్ద, దండుగాఁ
గ॥ (గీ) వచ్చి రాయుధయుతులయి, పెద్దవెరిఁగి । ముందుగా భే
రికాదులు మ్రోఁగుచుండ । వివిధచిహ్నంబులగు కేతు, వితతు లెసఁ
గఁ । గదిసి చనుచున్న యాభూత, గణము లందు॥ ౧౫౨ ॥ (సీ)
కొందఱు దండము, ల్గొందఱు శక్తులు న్గొందఱు శరచాప, బృందములు
ను । గొందఱు ఖడ్గము, ల్గుంద్రపు డాల్లును గొందఱు పరిఘము, ల్గొం
దఱుఘన । ముద్గరంబులు మఱి, ముమ్మొనవాలులు కొందఱుకొందఱు
కుఱుచ కత్తు । లీటెలు సురియలు, గాటంపు బల్లెము ల్గొందఱుకొంగ
ఱు, కొందఱిట్లు॥ (గీ) బహువిధాయుధ, పాణులై ప్రమథు లెల్ల । నొం
డొరుల మీఱి తండోప, తండములుగ । వక్రధావనగతులచే, వరుస వీ
ధి। వచ్చి రచటికిఁ జూపఱు, లచ్చెరువడ॥ ౧౫౩ ॥ (గీ) పెక్కు గుఱ్ఱ
ముమ్ములను రౌతు, లెక్కి తమ్ముఁ । గ్రేవలను గొల్వఁగ నలంక, రించిన
ట్టి । వరతురంగమముల నెక్కి, వచ్చి రపుడు । నంది భృంగియును మొ
దలగు, నాయకులును॥ ౧౫౪ ॥ (క) వరభటుఁడు దానిఁ గనియు। బ్బ
రమును నిబ్బరము నుబ్బఁ, బొదలఁగఁ గోర్కిం । బొరసిన వాఁడై
చనియెను । నరనాథున కెఱుక చేయ, నగరునకు వడిన్॥ ౧౫౫ ॥

(క) పండిన ఖైరులచే వలె । దండులచేఁ బుడమి నిండె దట్టోత్కం
ఠా । మండలపతి చెవులకుఁ జెను । పండువుగాఁ దోఁప నశ్వదము,
బలు వేగమునన్॥ ౧౫౬ ॥ (క) వెలిఁ గొలువుకూటమునఁ జె। న్న
లరెడు భద్రాసనమున, నపుడు వసించెన్ । దళములఁ జూచు నవే
క్షం । జెలఁగుచుఁ గూచుండి రతని చెంత నమాత్యుల్॥ ౧౫౭ ॥
(వ) అత్తఱి సుందరసామంతుండు ॥ (ఉ) బంగరుమిన్కు టెక్కెము
ను,బట్టి స్వసైనికమధ్యవర్తియై । సంగతసంభ్రముండగుచుఁ,జక్కఁ
గ నిచ్చట మీరు నిల్వుఁడీ।చెంగట మీరు నిల్వుఁడని,చేఁ గలబెత్తముచే
గణాలిని । ల్వంగడు మెల్లఁగాఁ జెనకి,దారులు దీరఁగఁ జేసె నేర్పునన్॥
౧౫౮॥ (వ) అప్పు డప్పుడమిఱేఁడు సుందరసామంతానీతు లూరాగ్రగ
ణ్యుండ వీనానావిధానేకసైన్యమ్మును వేఱువేఱ నామదేశంబు లెఱుక
పడఁ జూపు మనవుడు రాజవాక్యం బాకర్ణించి సోమసుందరుని ధ్యా
నించుచు నాశ్చర్యకరంబగు వాహినీం గ్రమమ్మునఁ జూపం దొడంగి మ
హారాజా ముహుర్ముహుర్మహామహిమ కాలింగులగు వీరు కాళింగులని
బిడమదనీరదజనితనీరంధ్రపులకశిలీంధ్రులగు వీ రాంధ్రులు నిజకర్ణాకర్ణ
కయాత్రశమితశాత్రవదుర్ణాటకులగు వీరు కర్ణాటకులు మహాబలపరా
క్రమవంతులగు వీరస్మద్దేశోద్భవులు బలశౌర్యసమన్వితులగు వీరు కాం
చీదేశోద్భవులు మహాతేజోయుక్తులగు వీరు మహారాష్ట్రోద్భవులు ని
జాశ్చర్యచర్యానందితవందిమాగధులగు వీరు మాగధులు వీరు విపక్ష
జనపక్షవిగళితక్షమాలవులగు వీరు మాళవులు కృతద్విష దరుష్కులగు
వీరు తురుష్కులు వీరు వంకాళసంభవులు భయంకరులగు వీరు వ్యా
ధులు అతిదీర్ఘులు నతిస్థూలురు నతిశౌర్యబలాన్వితులగు వీరు కాశ్మీర
దేశస్థులు ధనాపేక్ష నిచ్చటికి వచ్చిన వారతులబలురగు వీరు వింధ్యగి
రి మధ్య మందు శబరులు నీయందఱు కుదపీతధనంబున దక్షిణాపథు

తి రణ ఝుట్లు క్రమంబున స్వేదసంకలితంబులైన నానావిధ సేనలఁ
జూపిన రాజును సచివులు విస్మయం బందిరి యాసుందర సామంతుం
డు నత్యంతవిస్మయం బందె॥ (సీ) హయసాదివేషుఁడై, యుద్భుతకుం
తాయుధంబు హస్తమ్మునఁ, దగ ధరించి । నందీశముఖగణ, నాయ
కావృతుఁడయి ఛత్రంబు దాల్చి యశ్వంబు నెక్కి । సోమసుందరుఁ
డొక్కఁ, డో మెలఁగుచునుండ సుందరునాతనిఁ, జూచి నృపుఁడు। సుంద
రసామంత, యిందున్న యితఁ డెవ్వఁ డనుచు నాతండు మ, హాత్మనా
డు॥ (గీ) మనవి మంత్రులతోడను, వినుముసొంపు । మెయిఁగలుగు
నట్టి సేనను, మేదినీశ । యెఱుఁగ ననవాతఁడ బ్బుర, మెనసి దీనిఁ। దె
లియవలెనంచు మనమునఁ, దలఁచి యపుడు॥ ౧౫౯ ॥ (క) రాతుల
మిన్నను గణసం । ఘాతమ్ములతోడఁ బిల్చి, కడు నొసఁగె ననఘా
తిశయాభరణంబులు । నూతనరుచిరాంబరముల, నూనప్రీతిన్॥౧౬౦॥
(చ) కయికొని వాని నెల్ల నను, కంపను భక్తులఁ బ్రోచు శంకరా।
హ్వయుఁడు గణాధినాథులకు, నాదృతి నిచ్చియుఁ దాను దాల్చియు ।
న్హయమును వింతగా మిగుల, నైదగు ధారల వేడ్కఁ ద్రిప్పుచు। న్రియ
మున పూఁక నట్టనడి, రంగముఁ జొచ్చి మొఱంగె నత్తఱిన్॥ ౧౬౧ ॥
(క) ఒక దూత వచ్చి యిట్లనె । సకలజ్ఞా వినుము మనకు, శత్రుండగు
దా । జోక సింగముచేఁ జచ్చెను । బ్రకటంబిది బొంకు గాదు, భ
వ్యవిచారా॥౧౬౨॥(వ)నాపుడు॥(గీ)విని యఘాత్ములతో జన, విభుఁడువి
స్మి । తుఁడయి సుందరసామంతుఁ, దొడవుల నుము । వులను మన్న
నఁ జేసి యా, పూరుషునికిఁ । బొంగి సర్వాధిపత్య మొ, సంగి ప
లికె॥ ౧౬౩ ॥ (మ) అని చెప్పం బిట లేదు నీదళము లై , ర్యం బొ
ప్పఁగా నీవు వే । గ నిఁకం బంపుము స్వీయదేశమున కు, తక్కింతో
న్నతిం దాని నా । విని సేనాపతి రాజునాజ్ఞ మెయి నా, వెంటఁ బంద